ఉ॥ సాలకుఁడౌ బషే మరపనాదము నోర్వకగర్భిణీసతిన్।
హేలఁ ద్యజించి యాద్యకవి యీ ననుకూలతఁ బుత్రపూర్ణ స।
శ్రీలను విప్రలబ్ధ మటి చేకొను రామవిభుండు రాజగో।
పాలకకృష్ణయాచనరపాలకు నిష్టశుభాఢ్యుఁ జేయుతన్॥

సీ॥ ఏతేనినగరి మహేంద్రపురంబును ధిక్కరించెడుశోభఁ దేజరిల్లు।
నేరాజుపరిపాలనారూఢధర్మంబు ప్రజలకు సౌఖ్యసంపాదియగును।
ఏధన్యుసుగుణ యశోధనైశ్వర్యసంపూర్ణతమదికింపుఁ బొనరఁజేయు।
నేవిభునుభయసాహిత్యసామర్థ్యంబు కృతిరత్నశాణమై కీర్తిఁ జెందు॥

గీ॥ నీడ్యుఁడా రాజగోపాలకృష్ణయాచ।
విభుఁడు వెలుగోటికులమణి వేంకటగిరి।
రాజు, సత్కృతి నుత్తరరామచరిత।
మును మహోద్ధృతిఁ బ్రకటితముగనొనర్చె॥

———:0:———

పీఠిక.

ఉభయభాషావిశారదులారా!

అత్యుత్తమకథాసన్నివేశంబును మృదుమధురగద్యపద్యాత్మకంబును గరుణారసప్రధానంబు భవభూతిమహాకవివిరచితంబు నగునీయుత్తరరామచరితము నాటకశిరోభూషణంబనుటకు మహాకవి కాళిదాసోక్తిగాఁ జెప్పబడు "నాటకేషు చ కావ్యేషు వయం వా వయమేవ వా। ఉత్తరే రామచరితే భవభూతిర్విశిష్యతే॥" అనులోకోక్తియే ప్రమాణము. దీనినాంధ్రీకరింపకమున్నె యేతత్కవికృతంబును బూర్వరామాయణకథాసూచకంబునగు మహావీరచరితంబు నాంధ్రీకరించుటం జేసి యుత్తరరామాయణకథాసూచకంబును బ్రసన్నగంభీరార్థస్వభావవర్ణనాభాసితంబునగు నీనాటకరాజంబు నాంధ్రీకరింప నుత్సాహంబున మూలానుసరణంబుగ శక్తికొలఁది వెలిఁగించి మూఁడేండ్లకు మున్నె ముగించి కొన్నికొన్నియభ్యంతరంబుల ముద్రింపఁజాలక యూరకుంటిని.

ఇట్లుండి రెండునెలలకుముందు దైవవశంబున విద్వత్ప్రభువులు సర

వప్రియులు శ్రీవెంకటగిరిసంస్థానప్రభువులు నగు శ్రీరాజా వెలుగోటి రాజ

లకృష్ణయాచేంద్ర బహదూరు కే. సి. ఐ. ఇ. వారిసత్సభకు మన్ముద్రితగ్రం

బంబుగఁ జన నాకవిత కృతార్థతంగన శ్రీరాజావారత్యాదరంబున దీనినాం

ద్యానందించి నన్ను సత్కరించి యీ కృతి సత్కృతిగా ముద్రాపణవ్యయ

సంగ్థ నిపుడు ప్రకటింపఁగలిగితిని.

ఆంధ్రీకరణమందలి కష్టంబు నెఱింగిన రసజ్ఞులగు నుభయభాషాభిజ్ఞు

దీనియందలిదోషంబుల మన్నించి గుణంబుల గ్రహింపఁ బ్రార్థితులు.

అమలాపురము.
20-7-1909

ఇట్లు
మల్లాది సూర్యనారాయణశాస్త్రి.

ఇందువచ్చు స్త్రీపురుష ప్రధాన పాత్రములు.

సూత్రధారుఁడు
నటుఁడు
శ్రీరాముఁడు
అష్టావక్రుఁడు
లక్ష్మణుఁడు
దుర్ముఖుఁడు
శంబూకుఁడు
జనకమహర్షి
చంద్రకేతువు
సుమంత్రుఁడు
కుశలవులు
విద్యాధరుఁడు
వాల్మీకి మహర్షి

స్త్రీ పాత్రములు.

సీత
ఆత్రేయి
వాసంతి
మురళ
తమస
అరుంధతి
కౌసల్య
విద్యాధరి
గంగా వసుంధరలు

శ్రీరస్తు.

ఓమ్

నమః పరబ్రహ్మణే

—:o:—

ఉత్తరరామచరిత్రనాటకము.

ప్రథమాఙ్కము.

నాంది

గీ॥ శ్రీమదాదికవీశులకే మొనర్చు।
చుంటి మేతన్నమస్కృతి నుజ్జ్వల పర।
మాత్మకలయగునాయమ్మ తాంగివాణి।
కేద శుభస్థితిఁగోరి క్రమో కె(దముభక్తి॥

(నాంద్యంతమున)

సూత్రధారుఁడు:—ఆర్యులారా! నాదువిన్నపంబాలకింపుఁడు. పదవాక్యప్రమాణజ్ఞుండును శ్రీకంఠబిరుదాంకితుండునగు భవభూతిమహాకవి సంస్కృతంబున రచించిన రామాయణనాటకంబులనాంధ్రీకరించిన హరితసగోత్రుండును, చర్లోపాఖ్యబ్రహ్మశాస్త్రిగురువరకరుణాధీతకావ్యనాటకాలంకారపాణినీయవ్యాకరణుండునగు సూర్యనారాయణశాస్త్రియను నుభయభాషాకవిగలఁడు.
అతఁడు—

గీ॥ సర్వవిధములఁ జూడంగ- సంస్కృతమున।
నాటకంబులనుత్తమ- నాటకమని।
రక్తిఁ బెనఁగించు నుత్తర- రామచరిత।
మును బ్రదర్శించెదము దైవ- మును దలంచి॥

ఇదిగో కవివశంబున నభోభాగ్యపురస్థితుండను పట్టాభిషేక కాలికుండన నయితిని. (అంతటఁ జూచి) ఓయీ! పూజ్యుండును రావణకులధూమకేతుండును మహారాజశ్రీరామచంద్రుని రాత్రిందివా విచ్ఛిన్నమంగళంబగు పట్టాభిషేకసవముకదా? ఇపుడు వారలందఱు చత్వరస్థానంబుల విశ్రమించియుండిరేమి?

నటుఁడు:—(ప్రవేశించి) ఎవరిసమారాధనంబున కీదినంబుల నధికోత్సవంబ
నాలంకాసమరసన్నిహితులగు వానరరాక్షసోత్తముల నెల్లదిక్కులనుండి
వచ్చిన మహాత్ములగు బ్రహ్మర్షులను దేవర్షులను రాజర్షుల నామహారాజు త
మయిండ్లకనిపెను.

సూ—ఆఁ ఔను. కారణమిది.

నటు—మఱియును,

గీ॥ కులగురుండు వసిష్ఠుని- కోరికఁ జేసి।
ధన్యుఁడగు రామచంద్రుని- తల్లులిపుడె।
సతి యరుంధతి ముందుగాఁ- జనుచునుండ।
నల్లునాశ్రమమేగిరి- యజ్ఞమునకు॥

సూ—పరదేశవాసినగుటచే నడుగుచుంటిని. అల్లుఁడెవ్వఁడు?

న— గీ॥ దశరథుండను రాజర్షి- తానుగన్న।
కన్య శాంతను గూఁతురు- గాఁగరోమ।
పాదరాజునకిచ్చెనా- బాలికన్ వి।
భాండకసుతుండు చేపట్టె- భార్యగాఁగ॥

—ఋష్యశృంగమహర్షి ద్వాదశవార్షికంబగు సత్రయాగము నారంభించె
ఆకారణంబుననె నిండుచూలాలగు జానకినిగూడ విడిచి పెద్దలందఱచ్చటికేగి

సూ—అట్లయిన దీనితోనేమి రమ్ము. స్వజాతిమర్యాదతో రాజద్వారంబున నే
త్రపాతము నేయుచుందము.

స — బావా! తేనికడఁ బరిశుద్ధంబగు స్తోత్రపాఠము సేయు పద్ధతిని దెల్పవా

సూ — గీ॥ పలు తెఱంగుల వ్యవహారిం- పంగవలయుఁ।
దప్పు లేకుండు టెట్లని- చెప్పనగును।
మగువలకుఁబోలె మాటల- మంచితనము।
నందు లోకంబు మర్జన- మగును జుమ్మి॥

స — మిగుల మర్జనంబని చెప్పఁదగినది, ఏమన?

గీ॥ దేవి గుణవతి యైన నై- దేహియందుఁ।
గూడ నపవాదమరసెను- గూళజనము।
రక్కసుని యింటనునికి మా- త్రంబె సడికిఁ।
గారణంబగ్ని శుద్ధి ని- క్కంబు గాదు॥

సూ — ఈ కింవదంతి మహారాజునకుఁ దెలిసెనేని గొప్ప కష్టము సంభవించును. ఎల్ల విధముల దేవతలును మునులును శ్రేయంబొసంగుదురు గాత. (తిరిగి యాకాశంబున లక్ష్యముంచి) ఓయీ! యా మహారాజిపుడెక్కడనుండెను? (పరలనాకర్ణనము వినుట నభినయించి) జనులిట్లు చెప్పుచున్నారు.

చ॥ జనకుఁడు నెమ్మి గౌరవము- సల్పఁగఁ దానరుదెంచి వేడ్క నీ।
దినముల నేగఁబుచ్చియు వి- దేహములంగ నెనిప్పుడంతరా।
మునరవిభుండు దేవిని వి- మానసనూజట సేయఁబాలనా।
సనమున నుండి డిగ్గి పతి- జానకి యింటికిఁ జేరుచుండెడిన్॥

(అని నిష్క్రమించిరి.)

ఇది ప్రస్తావన.

(పిదపఁ గొల్వుండి రాముఁడును సీతయుఁ బ్రవేశించుచున్నారు.)

రాముఁడు — దేవీ! యూరడిల్లుము.

స్వయముగాఁ బెద్దలే మనల విడువఁజాలరు. ఇఁక నేమన?

గీ॥ నిత్యకర్మాచరణమున- నియమమెప్పుడు।
నైపకుండును స్వాతంత్ర్య- సాహసంబు।
నాహితాగ్నులకున్ గృహ- స్థాశ్రమంబు।
ప్రత్యవాయంబులన్నిండి- పరగుచుండు॥

[illegible]

సీత—ఆర్యపుత్రా! ఎఱుంగుదును. కాని గురుబంధువియోగంబు సంతాపకరంబు.

రా—ఇట్లే సంసారంబు హృదయమర్మభంజకంబై యుండు. కావుననే విద్వాంసులు దీనిగహించి సర్వకామంబులఁబరిత్యజించి యరణ్యంబుల విశ్రమించుచుండిరి.

కంచుకి—(ప్రవేశించి) జయము జయము రామభద్రా! (అనిసగముచెప్పి సంశయముతో) మహారాజా!

రా—(నవ్వి) నాయన గారి సేవకులకు నన్ను "రామభద్రా" యని పిలుచుటయే తగును, మీకభ్యాసమైనట్లు పిలువవచ్చును.

కం—ఋశ్యశృఙ్గాశ్రమమునుండి యష్టావక్రమహర్షి వచ్చెను.

సీ—కాలవిలంబనమేల?

రా—శీఘ్రముగాఁ బ్రవేశ పెట్టుము.

కం—(వెళ్లెను.)

అష్టావక్రుఁడు—(ప్రవేశించి) మీకు శుభమగుఁగాత.

రా—మునివరా! నమస్కారము. ఇటుకూర్చుండుము.

సీత—మహర్షీ! వందనము. సజామాతృకంబగు గురుజనంబునకుఁ గుశలమా?

రా—పూజ్యుండును భావుకుండునగు ఋశ్యశృఙ్గమహర్షియు నార్యురాలగు శాంతయు నిర్విఘ్నముగా సోమపానమనుభవించుచుండిరా?

సీత—మమ్ము స్మరించుచుండెనా?

అష్టా—(ఉపవసించి) స్మరింపకయేమి? దేవీ! భగవంతుండగు వసిష్ఠుఁడు నిన్నుగూర్చి యిట్లు చెప్పెను.

ఉ॥ ఆరయనందినీ! నినుమ- హాత్మవసుంధరగన్నతల్లి య।
వ్వారిజగర్భతుల్యుఁడు నృ- పాలుఁడు జౌజనకుండు తండ్రి నీ।
కేరికులంబునందు రవి- యేను గురుత్వమునొందినారమా।
ధీరుల కీవుకోడలవు- దీవనలేమియొనర్తు నీకిఁకన్॥

కేవలము వీరప్రసూతివిగమ్ము.

రా—దేవీ! మనమనుగ్రహింపఁబడితిమి.

గీ॥ సద్గుణులు లౌకికులు నగు- సాధుజనుల।
నుడువు లర్థంబు వెనువెంట- నడచుచుండు।
ననఘు లాద్యులు నగుమహా- మునులు పలుక।
పలుక వెనువెంట నర్థంబు- పరుగులెత్తు॥

అష్టా— "దేవియు బాలికయునగు సీతకు గర్భవాంఛలు గలిగినచో వానిని వెంటనే తీర్పవలయు" నని దేవీత్రయమును శాంతయుఁ బూజ్యురాలగు నరుంధతియు మాటిమాటికిఁ జెప్పిరి.

రా— ఈమె చెప్పినట్లయిన నట్లే చేసెదను.

అష్టా— "అమ్మా! నిండుచూలాలవగుట నిన్నుఁ దీసికొనిరాలేదు. రాముఁడును నీసంతోషముకొఱకుంచఁబడెను. కావునఁ బుత్రపూర్ణోత్సంగవగు నిన్నుఁ జూడఁగల" మని యాఁడుబిడ్డ మగఁడగు ఋశ్యశృంగుఁడును దేవితోఁ జెప్పుమనెను.

రా— (సంతోషహాసములతో) అట్లేయగుఁగాత. తాపసోత్తమా! గురుండగు వసిష్ఠుఁడు నన్నుఁ గూర్చి యింకేమియు నుడువలేదా?

అష్టా— వినుము.

గీ॥ అల్లుఁడొనరించు క్రతువున- నాఁగితి మిట।
బాలుఁడవ నీవు క్రొత్తది- ప్రభుత గానఁ।
బ్రజలయనురక్తికై సిద్ధ- పడుము మీఁదఁ।
దనువుకంటెను గీర్తియు- త్తమధనంబు॥

రా— భగవంతుండగు మైత్రావరుణి యానతిచ్చినట్లే చేసెదను.

గీ॥ స్నేహమును గాని దయఁగాని- నిక్కమైన।
సౌఖ్యమును గాని తుదకు నీ- జనకతనయఁ।
గాని లోకంబు సేవింపఁ- గాఁ నిజంబు।
విడిచిపెట్టెను నాకింత- వెతయు లేదు॥

సీత— కావుననే యార్యపుత్రుఁడు రాఘవధురంధరుఁడు.

రా— ఎవఁడిక్కడ? మునివరా! కొంతసేపు విశ్రమింపుము.

అష్టా— (లేచి నడచి) ఇదిగో లక్ష్మణుండు వచ్చెను. (అ: వెడలెను.)

లక్ష్మ— (ప్రవేశించి) ఆర్యా! జయము జయము. చిత్రకారుఁ డగు నర్జునుఁడు మనము చెప్పినట్లు భవచ్చరిత్రమును గోడలవరుసపైఁ జిత్రించెను. దానిఁ బరీక్షింపుము.

రా— వత్సా! అదెందులకో యెఱుఁగుదువా? దుఃఖితచిత్తయగు జానకికి సంతోష పెట్టుటకు, కాని యదెంతవఱకయినది?

లక్ష్మ—పూజ్యురాలీయగ్నిహోత్రశుద్ధియగును.—
రా— పాపము శాంతము శాంతము (సాంత్వవచనములతో).

క॥ జననంబునఁ బావనయగు।
జనకునికన్నియకు వేఱె- చను నేశుద్ధుల్ ?।
చనవగ్నియుఁ దీర్థోదక।
ము నుశేలోకదానశుద్ధిఁ- బొందఁగ నెపుడున్॥

దేవీ! దేవయజన సంభవా. అనుగ్రహింపుము. ఇది నీకుజీవితావధియగు
[illegible]) ప్రణామంబు.

గీ॥ సతుకాలీనులు దుఃఖార్త- జనమునాడు
రింపవలయును మాయుషు- భంపుఁబలుకు।
నీకుఁదగమ సుపుష్పంబు- నెత్తిమీఁద।
నెక్కఁదగుఁగాని కాలితోఁ ద్రొక్కఁదగునె ?॥

సీత— కానిమ్ము. ఆర్యపుత్రా! నీచరితంబు చూచెదము.
(అందఱు లేచి నడచుచున్నారు.)
లక్ష్మ—ఇదియే చిత్రము.
సీత— (చూచి) మీఁదనున్న వీరెవరు? ఆర్యపుత్రుని స్తుతించుచున్నట్లుండె।
లక్ష్మ—భగవంతుఁడగు కృశాశ్వునివలనఁ గౌశికుండు గ్రహించి తాటకావధ
నన్నార్యునకనుగ్రహించిన సరహస్యంబు లగు జృంభకాస్త్రంబు లివియే
రా— దేవీ! దివ్యాస్త్రంబులకు నమస్కరింపుము.

గీ॥ వేదచోదితధర్మక- ర్మాదిరక్ష
ణంబు సేయనఖండత- పంబు సేసి।
బ్రహ్మముఖ్యులు స్వీయత- పఃప్రభావ।
యంబునైనమహాస్త్రచ- యంబు గనిరి॥

సీత— ఈ మహాస్త్రంబులకు వందనము.
రా— ఇవి యెల్లవిధముల నీప్రసవంబు ననుసరింపఁగలవు.
సీత— మహాప్రసాదము.
లక్ష్మ—ఇది మిథిలావృత్తాంతము.

సీత— ఆహా! వికసిత కువలయశ్యాములంబై నిగనిగలాడు మేని కాంతిచే విస్మయముం బడి నిశ్చలులైన మజ్జనకపురవాసులచేఁ జూడఁబడు సౌమ్యసుందరశోభ గలిగి యనాదరంబున శంకరశరాసనంబు విఱిచిన యార్యుఁడు జనకపాలిచేఁజె న్నొందు మోమునందము గలిగి వ్రాయఁబడెను.

లక్ష్మ— దేవీ! చూడుము.

గీ॥ వియ్యమందినవారిని- వీరిరాజ।
బంధువులను వసిష్ఠాది- వరమునుల।
హితుఁడు మీతండ్రియును బుధో- హితుఁడు గౌత।
ముండు నర్చించుచుండిరి- ముదముతోడ॥

రా— ఇది బాగుగా వ్రాయఁబడినది.

క॥ జనకులకున్ రఘుకులసం।
జనులకు సంబంధమెవని- సంతుష్టునిఁగా।
నొనరింపదెంచు దానం।
బును బట్టఁగ నీయఁగుశిక- పుత్త్రుండయ్యెన్॥

సీత— తత్కాలోచిత గోదానవ్రతులై వివాహదీక్షవడయు మీరు నలువురు సోదరులు వీరే కదా! ఆహా! ఆప్రదేశంబున నాసమయంబునందే యుంటినని తలఁచెదను.

రా— ఔనౌను.

గీ॥ పంకజానన! కమనీయ- కంకణమును।
నీకరంబు బామహోత్సవ- నిధి యనంగ।
గౌతమార్పితమై యొప్పు- గలుగఁ జేసెఁ।
దృష్టి నయ్యెడ యిది యని- తోఁచు నాకు॥

లక్ష్మ— ఈమె యార్యరాలు, ఈమె యార్యయగు మాండవి, ఇదిగోఁగోడలగు శ్రుతకీర్తి.

సీత— (నవ్వుచు) ఈమె యెవతె?

లక్ష్మ— (సలజ్జస్మితముగాఁ దనలో) ఈమె యూర్మిళ నడుగుచున్నది. కానిమ్ము. ముందు జరపెదను. (ప్రకాశముగా) దేవీ! చూడఁదగినవి మిగులఁగలవు. ఇతఁడే భగవంతుండగు భార్గవుండు,

సీత— వణఁకుపుట్టుచున్నది.

రా— మునీ! నమస్కారము.

లక్ష్మ— దేవీ! చూడుమితండు మాయన్నచే—

రా— (సాస్త్రపముగా) చూడఁదగినది మిగిలియున్నది. ముందుచూపుము.

సీత— (స్నేహబహుమానములతోఁ జూచి తనలో) ఆర్యపుత్రా! యీవినయసంపదచేఁ గడుశోభిల్లుచుంటివి.

లక్ష్మ— ఇదిగో మన మయోధ్యకు వచ్చితిమి.

రా— (కన్నీరు విడిచి) అకటా! తలఁపువచ్చుచున్నది.

*గీ॥ ప్రభువు లగు తాతపాదులు- బ్రతికియుండ।
భార్యలును నూతనంబుగ- వచ్చియుండ।
ప్రీతిఁదల్లుల చేతులఁ- బెరుఁగుచుండు।
మనకు నామంచిదినములు- మరలిపోవె॥

అప్పుడీ జానకియును—

చ॥ పడ నెడమొప్పుదంతముల- ప్రకాశల మొగ్గదోఁచుచుండి యుం।
పిసుసగనాగనాంతముఖములు- నీముగుదంబుగుచూపు గల్గిన।
స్వసు మొగమొప్ప వెన్నెలకు- విందయి సాజములైన కాంతులన్।
స్వసుకుమారదేహమునఁ- బ్రీతి నొసంగెను నాదు మేనికిన్॥

లక్ష్మ— ఇది మంథర వృత్తాంతము.

రా— (వేగముగానింకొకప్రకృతిచూపి) దేవీ! వైదేహీ!

గీ॥ ఇంకదీపాదపంబిది- శృంగిబేర।
పురమునఁ మును దొల్లి యీ- భూరుహంబు।
చాపునని మన కానిషా- దపతి యైన।
గుహునితో నెయ్యమయ్యెనో- కోమలాంగి!॥

---

* పితృపాదుయశశ్శ్రీఁ బైడి బ్రతికి యుండఁగఁబూజ్యుఁడు గన్నతండ్రి చ।
కోఁ గనము గల్గుకాంతలును గొంగిటఁ జేరఁగఁ గ్రొత్తక్రొత్తగా।
ముదముగఁ జూచి తల్లులును బ్రోవఁగ హా! మనకేగునా సుఖ।
ప్రదమగునాఁటినాళు లిఁకరా విఁకరా విఁకరావు తమ్ముఁడా!॥

లక్ష్మ— (నవ్వి) ఆర్యుఁడు మధ్యమాంబావృత్తాంతమును దాఁటఁబెట్టెను.

సీత— ఇది జటాబంధనవృత్తాంతము.

లక్ష్మ— గీ॥ రాజ్యలక్ష్మిని సుతుల క- ర్పణము సేసి।
వృద్ధు లిక్ష్వాకువంశజు- లేవ్రతంబు।
గడపి రాపుణ్య మారణ్య- కంబునైన।
వ్రతము ధరియించె నార్యుండు- బాల్యమందు॥

సీత— ఈమె ప్రసన్నపావనసలిలయు భగవతియు నగు భాగీరథి.

రా— రఘుకులదేవీ! నమస్కారము.

మ॥ జననీ! యాసగరాధ్వరాశ్వముఁ గనన్- సంక్రాంతితో నేగి పృ।
థ్విని భేదించి క్రుధాత్ముఁడౌ కపిలుశ- క్తిన్ దగ్ధులైనట్టివా।
రిని ముత్తాతల నాభగీరథుఁడు ని- ర్వీతాంగసంతాపుఁడై।
మును దాఁ జేసి తపంబు నీజలముల- న్ముక్తాత్ములన్ జేసెఁగా॥

తల్లీ! నీవు కోడలగుసీతయం దరుంధతివలెనే శుభసంధాత్రివి కమ్ము.

లక్ష్మ— ఇదియే చిత్రకూటమార్గంబున భరద్వాజముని తెలియఁజెప్పిన కాళిందీతటంబున నుండువనస్పతి యగుశ్యామనామకవటవృక్షము.

రా— (స్మృతితోఁ జూచుచుండెను.)

సీత— ఆర్యపుత్రా! ఆప్రదేశము స్మరించుచుంటివా?

రా— దేవీ! యెట్లు మఱచిపోవుదును?

మ॥ గమనాయాసముచేత మందమృదులా- కారప్రముగ్ధంబులై।
తమకంబున్ విని గల్గుకౌఁగిళులచే- తన్ దత్తసంవాహనో।
ద్యములై మ్లానమృణాళదుర్బలములై- కన్పట్టుతన్వంగముల్।
తమి నాఱొమ్మునఁ జేర్చి నీ వెచట ని- ద్రం బొందితా చోటిదే॥

లక్ష్మ— ఇది వింధ్యాటవీముఖంబున విరాధసంవాదము.

సీత— చాలుఁజాలు విసనకఱ్ఱయేగొడుగుగాఁ జేతఁబట్టిన యార్యపుత్రునిభయంకరం బగు దక్షిణారణ్యమార్గసంచారమును జూచుచుంటిని.

రా.ఉ. ఈయవి కొండయేళ్ళదరి- నేపగు తాపససంశ్రితాశ్రమా |
మేయువనంబు లింమగృహ- మేధులు దానతిథిప్రసేవలం |
జేయుచు నిష్ఠలందగిలి- నివ్వరిబియ్యము వండికొంచు భా |
ర్యాయుతులై కుటీరముల- యందు వసింతురు చూడు జానకీ! ||

సీత— పుష్పించిన కడిమిచెట్లపై నాట్యము సల్పు నెమళ్లుగల యీపర్వతంబు పేరేమి!

లక్ష్మ— నడుమ నెడము లేనితరువరంబుల విస్తరంబున నిరంతరశీతలంబు నీలంబు నగు పరిసరకాంతారంబునఁ బ్రవహించు గోదావరితరంగంబుల రొదలు సేయు కందరంబులు గలదియు, సంతతనిష్యందమాననీరదమేదురితనీలిమంబు నగు నిదియ జనస్థానమధ్యస్థితం బగు ప్రస్రవణం బను మహీధరంబు.

రా.మ॥ మనమా కొండవసించియుండ బహుస- మ్మానంబునన్ లక్ష్మణుం |
డును సేవించిన యాశుభాహముల, నం- దున్ స్వాదునీరంబుగ |
ల్గినగోదావరి దానితీరపులినా- ళిన్ వేడ్కతోఁ జేయువ |
ర్తనముల్ నీవు తలంచుచుంటివె? లతా- తన్వంగి! యోప్రేయసీ! ||

మఱియును.

*ఉ॥ చెక్కులు లాడుచుండ నెడఁ- జెందక మిక్కిలి మెల్లమెల్లగా |
మక్కువమీఱగాఁ గ్రమము- మాఱఁగ నేదెదో చెప్పికొంచునా |
కొక్కకబుజంబు గప్పి మన- మూడని కౌఁగిట నుండ రాత్రియే |
గ్రక్కునఁ బోయెఁగా తెలియ- రాక గతించినజాము లొప్పఁగన్ ||

లక్ష్మ— పంచవటియందలి శూర్పణఖాసంవాదం బిదియే?

సీత— హా! ఆర్యపుత్రా! నీదర్శన మింతవఱకే.

రా— ఓవియోగత్రస్తురాలా! ఇది చిత్తరువు.

సీత— ఏలాఁగు నైన దుర్జనంబు దుఃఖంబు గలిగించును.

రా— అకటా! నాకు జనస్థానవృత్తాంతము జరుగుచున్నట్లేయుండెను.

---

*ఉ॥ చెక్కులిచెక్కుచేర్చి వి- శేషపుఁగోరిక మెల్లమెల్లగా |
నొక్కరిమీఱి యొక్కరు ప్రి- యోక్తుల నేదెదో చెప్పికొంచును |
కొక్కకబుజంబుగప్పిమన- మూడనికౌఁగిటనుండ రాత్రియే |
చక్కఁగఁ బోయెఁగా తెలియఁ- జాలక జాఱిన జాములొప్పఁగన్ ||

లక్ష్మ— (సీతాపహరణాదికంబుఁజూపుచు)

చ॥ అవయవకార్శ్యశూన్యుఁడగు- నార్యునికష్టచరిత్రఁ జూచియొ।
ట్టువగులు వజ్రమైన శిలయు- లోయని యేడ్చునో? యుట్లుపట్టదా।
నవతటిశూన్యమైనగహ- నంబున బంగరుమాయలేడి హా।
తువుగను సంభవించునసి- దుఃఖకరంబగు మోహముప్పెసిక॥

సీత— (కన్నీరొలుకఁదనలో) ఆహా! దేవా! సూర్యవంశనందనా! నామూలమున నీవింతకష్టపడితివిగదా?

లక్ష్మ— (రామునిఁజూచి సాభిప్రాయముగా) ఆర్యా! ఏమిది?

మ॥ తెగిచెల్లాచెద రైనముత్తెములగు- త్రెంబోలి కన్నీరిదే।
తెగఁగా దార్ఢ్యలు చుక్కచుక్కలయి పృ- థ్వింబాఱు దుఃఖంబువే।
యొగఁబీల్చంగ జలియించుక్రిఁ బెదపి యూ- యూమీకుఁ రంధ్రంబులుం।
దగబంధించిన ఆర్యమ్మ్రమోగుచుముక- ట్నాంచోఁచుఁబై వారికిఁ॥

రా. మ॥ గతకాలంబునఁ గోలుపోవఁబడతిం- గన్పట్టుదుఃఖానలం।
బతితీవ్రంబయినం బ్రమిక్రియను జే- యంగోర్కిఁజల్లారెన।
హృత్తఁదా వెండియుఁ బక్వమైయెడద నా- హాకారమొప్పంగహృ।
ద్గతమర్మవ్రణభంగి మిక్కిలి వెతం- గల్గించెడుం దమ్ముడా!॥

సీత— అకటా! ఛీ! అతివియోగదుఃఖంబున నన్నార్యపుత్రశూన్యరాలనుగాఁ దలఁచుకొనుచున్నాను.

లక్ష్మ— (తనలో) కానిమ్ము. వీరినింకొకచక్కికిఁ ద్రిప్పెదను. (చిత్రమువంకఁ జూచి) ఇదిగో మన్వంతరపురాణుండును బూజ్యుండు నగు జటాయువుయొ గృతాపరాక్రమంబుల కుదాహరణము.

సీత— హా; తాతా! నీవపత్యస్నేహమునిర్వహించితివి

రా— హా! తండ్రీ! కాశ్యపశకుంతరాజా! నీవంటిపావనుండగు మహాత్మునిలాభం బెక్కడ?

లక్ష్మ— ఇదియే దనుకబంధాధిష్ఠితంబును జనస్థానపశ్చిమంబు నగుకుంజవంతం బను దండకారణ్యభాగంబు. ఇదిగో దీనిదగ్గఱ నున్నయిది మతంగాశ్రమపదంబు. ఈ శ్రమణాశ్రమము యను పేరుగలసిద్ధశబరి. ఇది పంపానామకపద్మసరోవరము.

సీత— ఇస్ఫుటనాకోపధైర్యంబులు విడిచి యార్యపుత్రుండు గొంతెత్తి యేడ్చెను.?

రా— దేవీ; యీకమలతటాకంబు గడురమణీయంబు.

మ॥ కలనాదం బొనరించుహంసతతి తో- కల్ తాఁకఁగలపించునో ।
దలతూఁ గ్లొప్పినతామరల్లలును నే- తద్భాగముల్ వేఁడిక ।
న్నులనీరొత్తియు వెండివచ్చునదునా- న్నాతోఁ నెప్పలోద్భాసితం
బులుగాఁ గన్పడె నాకుఁ కన్నులకు నం- భోజాతపత్రేక్షణా! ॥

లక్ష్మ— ఇతండార్యుఁడగు హనుమంతుండు.

సీత— ఈతఁడుజీవలోకంబు నుద్ధరించు మహోపకారి యగుమహానుభావుఁడు.

రా— మహానందము. ఏదీర్ఘబాహుపరాక్రమంబున లోకంబులు మనమును కృ
తార్థుల మైతి మాయంజనానందనుండితఁడే.

సీత— వత్సా! ఎందలిచెట్టు క్రింద సహజానుభావసౌందర్యమాత్రశేషంబుగా ధ
సరితశరీరశోభ గలిగి మూర్ఛిల్లి యేడ్చుచు నీచేఁబట్టుకొనఁబడి యార్యపుత్రు
డు వ్రాయఁబడెనో యాయీపుష్పితకదంబతాండవితమయూరం బగుకొం
డపేరేమి?

ల— చ॥ నిగనిగలాడుచుండెడువి- నీలనవాంబుద మాశ్రయింపఁజో ।
టగుశిఖరంబు గల్గికను- భాగమపుష్పసుగంధివైనయా ।
యగమిదిమాల్యవంతమిట- నార్యుఁడు——

రా— వద్దిఁకఁ జెప్పవద్దు నేఁ ।
దగ మఱివచ్చినట్టులగు- ధర్మసతీవిరహంబు లక్ష్మణా! ॥

లక్ష్మ— ఇటుపైనార్యుఁడును గపిరాక్షసులు నొనరించినవి లెక్కకుమిఁచినయు
రోత్తరంబులు నాశ్చర్యంబులు నగువనులుగలవు. దేవీ! నీవలసితివి. కావు
నిప్పటికి విశ్రమింపుము.

సీత— ఆర్యపుత్రా! యీచిత్రసందర్శనంబున నుదయించినకోరిక గలదేనువిన
వింపఁదగిన దొకటిగలదు.

రా— ఆనతిమ్ము.

సీత— మరలఁ బ్రసన్నగంభీరంబులగువనపంక్తులవిహరించెదననియుఁ బవిత్రయు శీ
లావగాహయు నగుభాగీరథి నవగాహించెద ననియుఁ దలఁచుచున్నాను.

రా — వత్సా! గోదానము శీఘ్రముగ నే చేయవలయునని గురువు లిపుడే సమాచార మంపిరి, కావున గురువులనియుదంబు రావింపుము.

సీత — మీరుకూడ రావలయును.

రా — ఓసీ! కఠినురాలా! ఇదియును జెప్పవలయునా?

సీత — అట్లయిన నాకు సంతోషము.

లక్ష్మ — ఆర్యుఁడాజ్ఞాపించినట్లు (అని వెడలెను.)

రా — ప్రేయసీ! యీకిటికీలు గలలోపలిగదిలోఁ గొంచెము సేపు పరుండుము.

సీత — మంచిది. పరిశ్రమజనిత యగునిద్ర నన్నావరించుచున్నది. అట్లే చేయుదును.

రా — అట్లయిన నిచ్చోట శయనింప నన్ను గట్టిగాఁ బట్టుకొనుము.

గీ॥ వెలుఁగుచే నగునలనట- వెడలుచెనట।
చుక్క లొప్పఁగ జాబిల్లి- స్రొక్కు దగులఁ।
గరఁగుచంద్రమణీహార- కాంతినొందు।
బుజముగళమున జీవింపఁ- బొసఁగఁ జేయు॥

(అనియామె బుజమును దన మెడపైఁ జేర్చుకొని ముదముతో)

మ॥ తరుణీ! యేమిది? దుఃఖమో? సుఖమొ? ని- ద్రాసౌఖ్యమో? మోహమో?
గరళవ్యాపనమో? మదంబొ? యెఱుఁగం- గారాదు నీదైనయీ।
పరిరంభంబున నింద్రియంబులను వే- బంధించు హృద్భ్రాంతి యాం।
తరచైతన్యము సంచలింప ముదమం- దంజేయు నాకివ్వేళ॥

సీత — మీరు నిశ్చలానుగ్రహముగలవారలు. ఇప్పుడిట్టి నాశ్చర్యమేమి?

రా — గీ॥ నీ మృదుల్గలు పికవాణి!- నెమ్మనమ్ము।
నుంచు కర్ణామృతంబులు- స్నానజీవ।
పుష్పవికసనములు సతీ! మోహకంబు।
లింద్రియంబుల కనుసం- తృప్తకములు॥

సీత — దేవా! ప్రియంవద! దయ్యాశయనింతము.

రా — చెప్పవలయునా!

చ॥ పరిణయ మాదిగాఁ జిఱుత- ప్రాయమునం జెలప్రాయమంచుమం
దిరమునఁ గాన నీకు సుఖ- నిద్రకుఁ గారణమైన దొండుబి।
త్తరి నిదురింప నెన్నఁడును దార్పని దీరఘురాముబాహువో।
ధరణికుమారి! సిద్ధమగు- తల్గడ నీకుఁబరుండు మియ్యెడన్॥

సీత— (నిద్రపనటించుచున్నది.) హా! ఆర్యపుత్రా! కష్టముకష్టము. (అనిపలవరిం
చుచున్నది.

రా— యీప్రియభాషిణిటొమ్మ మీఁదననుడేనిద్రించిన దాయేమి? (చూచిసస్నేహ
ముగా)

చ॥ ఇది గృహలక్ష్మి నేత్రముల- కియ్యది వేల్పులబువ్వ త్తిదీ।
నిది యగుతాఁకు దేహమున- నిర్మలచందనగంధలేపనం।
బిదె శిశిరంబు మౌక్తికస- రిద్ధభుజంబు గళంబునందు దీ।
నివి సకలంబు సహ్యము వి- నింద్యవియోగ మసహ్యమొకటే॥

ప్రతీహారి—(ప్రవేశించి) దేవా! వచ్చెను. వచ్చెను.

రా— ఎవఁడు?

ప్రతీ—దేవరయాసన్నపరిచారకుఁడగుదుర్ముఖుఁడు.

రా— (తనలో) అంతఃపురసంచారి యగుదుర్ముఖుఁడా? పౌరజానపదులమాటల
వినివచ్చుటకు వీనిఁబంపితిని. (ప్రకాశముగా) రానిమ్ము. (ప్రతీహారి వెడలెను

దుర్ము—(ప్రవేశించి తనలో) సీతనదుమనుండఁగా దేవరకిట్టితలఁపరానిజనాపవా
దంబునెట్లువిన్నవింపఁగలను? కాకపోయిన నిట్టిభాగ్యనకు నియోగంబిట్టిదే
కదా?

సీత— హానాథా! సౌమ్యా! యెచ్చటనుంటివి?

రా— అయ్యో? చిత్రముచూచుటచే భయజనకంబగువియోగధ్యానము దేవికి స్వ
ప్నోద్వేగము చేయుచున్నది. (ఆమెశరీరముతాఁకుచు)

మ॥ అమరున్ విశ్రమ మాత్మకెందును, సమ- స్తావస్థలన్ సౌఖ్యమోః।
ఖములం ద్వైక్యముఁ జెందునేది, ముదిచే- గర్ష్యంబు గాదెందు రా
గము దానెయ్యది పెండ్లియాదిమృతిదాఁ- కన్ ప్రేమమం దుండు భ
ద్రము ముఖ్యంబుగఁ బ్రార్థితం బగును ద- ద్దాంపత్యమం దెల్లెడన్।

దుర్ము—(సమీపించి) దేవా! జయము, జయము.

రా— తెలిసినది చెప్పుము.

దుర్ము—"రామ మహీపాలుని మూలముగా దశరథమహారాజును మఱచితిమి" యని పౌర జానపదులేలిన వారిని గొనియాడుచుండిరి.

రా— ఇది స్తోత్రపద్ధతి. ఏదిమాఱు సేయునట్టి దోషంబు సెప్పుము.

దుర్ము—(కన్నీరు విడిచి) దేవా! వినుము (అని చెవిలోఁ జెప్పును.)

రా— అకటకటా! వాగ్వజ్రము తీవ్రదుఃఖకరముగా నున్నది. (అని మూర్ఛిల్లును.)

దుర్ము— రాజా! ఊఱడిల్లుము ఊఱడిల్లుము.

రా— (ఊఱడిల్లి)

గీ॥ అకటా! కష్టమొరునింట- నైన యునికి।
నింద దోఁచెను సీతక- నేకవిధుల।
నైన నది యిప్పుడంతట- నాక్రమించె।
వెట్టి కుక్క- విషము మాడ్కి- విధివశమున॥

మందభాగ్యుండనగు నేనిపు డేమి సేయుదును? (విచారముతో నాలోచించి) అట్లు గాక మఱియొక టేమి?

గీ॥ సజ్జనుల కెట్టిదైనక- ర్జంబుచే మ।
తంబు లోకంబునారాధ- నంబయగును।
అట్లు నేలవేర్చె నాతండ్రి- యహహ! నన్ను।
నాత్మజీవనమును విడ- నాడినైన॥

భగవంతుండగు వసిష్ఠుం డునిపుడే సమాచారము పంపెను.

గీ॥ భానువంశజులగు భూమి- పాలురెట్టి।
సచ్చరిత్రంబు వన్నెకుఁ- దెచ్చినారో?।
దాననామూలమునఁ గింవ- దంతినైన।
సోనధన్యుఁడనగు నన్నుఁ- జొచ్చునింద॥

హా! దేవీ! దేవయజనసంభవా! హా స్వజన్మానుగ్రహపవిత్రీకృతధరిత్రీ! హా జనకనందినీ! హా పావకవసిష్ఠారుంధతీప్రశంసితా! హా రామమయజీవితా! హా సు

సీతా! హా తాతప్రియా! హా మహావనవాసప్రేయసీ! హా మితభాషిణీ! ఇట్టిదాన వగునీకిట్టి విపాకంబెట్లు తగును?

గీ॥ నీవలన జగములుపుణ్య- నిలయములగు ।
నగు జనోక్తు లపుణ్యంబు- లతివ! నీకు ।
నాథవంతము లగుభువ- నములు నీవ ।
లన ననాథవునీవయి కనుము వెగ్గు ॥

దుర్ముఖా! నవీన రాజగు రాముం డిట్లాజ్ఞాపించుచున్నాండని లక్ష్మణునితోఁ జెప్పుము (అని చెవిలోఁ జెప్పును.)

దుర్ము—అకటా! వహ్నిపరిశుద్ధయుఁ బవిత్రరఘుపుత్రగర్భయు నగు దేవికిపుడు దుర్జనవచనంబున నెట్లు దేవరవారిట్టి కార్యంబానతిచ్చిరి?

రా— పౌరజానపదు లెట్లు దుర్జనులగుదురు?

గీ॥ ప్రజలకిష్టంబయిక్ష్వాకు- వంశమైన ।
విధివశంబున నిందకు- బీజమయ్యె ।
నద్భుతక్రియ శుచికాల- మందునయ్యె-
ననిన నమ్మును దూరవృ- త్తాంత మెవఁడు? ॥

కావున దుర్ముఖా! వెడలుము.

దుర్ము—హా దేవీ! జానకీ! ఎంతకష్టము. (అని వెడలును.)

రా— అహో! ఘోరకర్ముఁడనగు క్రూరుఁడనైతిని.

గీ॥ ఎపుడు విడిపోక తోనున్న- యీప్రియసతిఁ
జిన్నతనముననుండిపో- షించియిప్పు ।
డొకరు నెపమున మిత్తికి- నొసఁగుచుంటి ।
నింటిచిలుకను నెఱుకున- కిచ్చినట్లు॥

కావునఁ దాఁకఁ దగని పాపాత్ముఁడనగు నేని దేవినిస్పృశించుట యెందులకు? (అని మెల్లగా సీతతలయెత్తి తన బుజముతీసికొని)

గీ॥ నవనవోద్భూతకర్కచం- డాలునన్ను।
విడిచి పెట్టుము నీవింక- వేత్రిముగుద!।
మంచిగంధపుఁజెట్టని- యెంచి మఱియ।
పాకవిషవృక్షమును జెట్టి- పట్టితీవు॥

(అనిలేచి) హా కష్టము. ఇపుడుజీవలోకం బన్యథాభూతంబయినది. రాముని మనుగడలాభం బిపుడు సమాప్తమయినది. ఇప్పు డీజగంబుశూన్యం బగుజీర్ణారణ్యమే, సంసారం బసారంబు. శరీరంబు కాష్ఠప్రాయంబు. శరణహీనుండ నగునే నేమిసేయుదును? ఏమిగతి? ఎక్కడకుఁబోవుదును? కాకపోయిన—

గీ॥ అమిత దుఃఖానుభవమున- కమరె మరల।
దశరథాత్మజునందుఁ జై- తన్య మకట!।
కుమురుపడి మర్మములు తెగఁ-గోయుప్రాణ।
ములును వజ్రపుమేకులఁ- బోలియుండె॥

హా! మాతా! అరుంధతీ! హాభగవంతులరగువసిష్ఠవిశ్వామిత్రులారా! హాపావకా! హాదేవీవసుమతీ! హాతాతా! జనకమహారాజా! హాతంద్రీ! హాతల్లులారా హాసుగ్రీవా! హామారుతీ! హావిభీషణా! హాత్రిజటా! రామహతకునిచేఁదిరస్కరింపఁబడితిరి. దొంగిలింపఁబడితిరి. వారినిపుడు పేరొక్కనుటకు నేనెవ్వఁడను.

గీ॥ తలఁచెదను దుర్గాత్ముఁడను కృ- తఘ్నుఁడనగు।
నేను వారలఁ బేరొక్కంటి- నేని యామ।
హాత్ములకు నెల్లరకుఁ బాప- మంటు ననుచుఁ।
గాన వారిని బేరొక్కనఁ- గాదు నాకు॥

దుర్మార్గుండనగునేను.

గీ॥ నన్ను ఁబొమ్మున వ్రాలి సుఖ- మ్మునిదుర।
నందుగృహలక్ష్మి భయమున- నదరునింపు।
కడుపునన్ బరువగుకాంత- విడిచిమాంస।
భోజులకు బలిగా నీయఁ- బూనుకొంటి॥

(సీతపాదంబులఁదలనిడికొని) దేవీ! నీపాదపంకజస్పర్శను రామునికరస్పర్శనదియే కడపటిది (అనిమూర్ఛిల్లును)

(తెరలో) అబ్రహ్మణ్యము బ్రహ్మణ్యము.

రా— ఏమిది? (మరలఁ దెరలో)

గీ॥ ఉగ్రతప మాచరించెడు- యోగివరులు।
పుణ్యులున్ యమునాతీర- భూమివాసు।
లాలవణరాక్షసునిబాధ- కాగలేక।
పాలకుండ వగునినుఁ జేర- వచ్చిరయ్య!॥

రా— ఇప్పటికిని రాక్షసభయమా? కుంభీనసీపుత్రుండును మధురాధిపతియు నగు లవణాసురుని మొదలు పెఱుక శత్రుఘ్నునిఁ బంపునంతవఱకే భయము. (కొంత నడచి మరలమరలి) హా దేవీ! ఇట్టి నాన వెట్లు వెళ్లఁగలవో? హా భగవతీ వసుమతీ! మాన్యరాలగు సీతనయను జూచికొనుము.

క॥ జనకులకున్ రఘుకులసం।
జనులకుఁ గులమంగళాప్తి- జని నేపుణ్యన్।
గనినావో? దేవయజ్ఞా।
వని నీవద్దానిఁ జూడ- వలయూ ధరిత్రీ!॥

సీత— సౌమ్యా! ఆర్యపుత్రా! ఎచ్చటనుంటివి? (తొందరతో లేచి) అయ్యా! స్వప్నభయంబున విప్రలబ్ధనై నన్నుఁ బ్రియశూన్యనుగాఁ జూచుకొనుచున్నాను.

(ఇట్టటుచూచి) అక్కటా! నిద్ర పోవున న్నొకగ్రక్క విడిచి యార్యపుత్రుండు వెడలెను. కానీ, యతనిఁ జూచిన పిదప నామనస్సునకు స్వాతంత్ర్యము గలదేని కోపించెదను. (ఎవఁడిక్కడ)

దు— (ప్రవేశించి) దేవీ! యెక్కుటకు రథముసిద్ధముగా నున్నదని లక్ష్మణకుమారుండు విన్నవించుచుండెను.

సీ— ఇదిగో! ఎక్కుచున్నాను. (లేచినడచి) నాకుగర్భభారము స్ఫురించుచున్నది. మెల్ల మెల్లగాఁబోవుదము.

దు— దేవీ! యిట్టిటు.

సీ— రఘుకుల దేవతలకు నమస్కారము. తపోధనులకు వందనము.

(అనియందఱు నిష్క్రమించిరి.)

ఇతి ప్రథమాఙ్కము.

శ్రీరస్తు.

ఉత్తరరామచరితనాటకము.

ద్వితీయాఙ్కము.



(తెరలో)

తపోధనకుస్స్వాగతము.

(పిదప దారి వెదకికొనుతాపసి ప్రవేశించుచున్నది.)

తాపసి—ఫలకుసుమపల్లవగర్భం బగునర్ఘ్యంబున నస్సుబూజింప వనదేవత స మీపించుచున్నది.

వనదేవత—(ప్రవేశించి యర్ఘ్యమిచ్చి)

ఉ॥ ఇచ్ఛ జనించినట్లు వన- మియ్యదిభోగ్యము మీకు నాకునేఁ।
డచ్ఛము సాధుసంగము మ- హాసుకృతంబున మంచివారి కోఁ।
బచ్చనిచెట్లనీడ సుత- పంబునకుం దగుతిండి పండ్లు నా।
యచ్ఛపునీరు దుంప లివి- యన్నియు మీకొఱకుసొమ్ము గాదిటన్॥

చ॥ ప్రియకర మైనకాయికపు- వృత్తి యణంకువ గల్గునట్టివా।
జ్ఞ్నయము నైజమంగళము- నింద్యము నైనసుబుద్ధి సత్యతా।
శ్రయ మగుమైత్రి యెల్లెడల- మాఱనిశీలము గల్గి నిత్యని।
ర్భయకపటంబు నౌసుజన- భావము దా జయ మొందు సర్వదా॥

(ఇద్దఱు నుపవసింతురు.)

వన—అమ్మా! పేరేమి?

తాప—ఆత్రేయి.

వన—ఆర్యా! ఆత్రేయీ! ఎచ్చటనుండివచ్చుచుంటివి? యీదండకారణ్యంబున సంచరింపఁగారణంబేమి?

ఆత్రే— గీ॥ ఇంచు నుద్గీథవేత్తలై- యూవ్యాలౌన।
గస్త్యముఖ్యులు పెక్కండ్రు- కలరు వారి।
వలన నిగమాంతవిద్యను- బడయ నేను।
వచ్చుచుంటిని వాల్మీకి- వద్దనుండి॥

వన— పురాణబ్రహ్మవాది యగు నా ప్రాచేతస మహర్షినే యన్యమును లెల్లరు బ్రహ్మోపదేశంబున కాశ్రయించుచుందురు. నీకీప్రవాస మేల?

ఆ— అచ్చట నధ్యయనంబునకు గొప్పవిఘ్నము గలదు. కావున దీర్ఘప్రవాసమున కిష్టపడితిని.

వన— అదెట్టిది?

ఆ— పాలు విడిచిన ప్రాయంబు గలవారును సర్వవిధముల నాశ్చర్యకరులును నగు పిల్లల నిద్దఱి నొకానొకవనదేవత గొనివచ్చి యామహర్షికి సమర్పించె. ఆబాలురం జూచిన మునులకే కాదు మృగాదులకును హృదయంబుల ననురాగంబు గలుగుచున్నది.

వన— వారి పేళ్లెట్టుండును?

ఆ— ఆదేవతయే "కుశలవు" లనువారి నామంబులను బ్రభావంబును జెప్పెను.

వన— ఆప్రభావ మెట్టిది?

ఆ— సరహస్యంబు లగుజృంభకాస్త్రంబులు వారి కాజన్మసిద్ధంబులంట.

వన— ఆఁ ఇదెంత చిత్రమమ్మా!

ఆ— ఆభగవంతుం డగు వాల్మీకియే యాబాలుర దాదివలెం బెంచి చౌలకర్మంబొనరించి వేదత్రయంబు దక్క నితరవిద్యల మూఁటిని వారికి సావధానంబుగ నేర్పి పిదప గర్భమాసంబులం గూడుపదునొకండవయేట క్షాత్రకల్పంబున నుపనయనం బొనర్చి వేదంబులం జెప్పె. అట్టివిశేషప్రతిభ గలవారితోం గూడ మాబోంటివారికి సహాధ్యయనంబు సంబంధింపదు. ఏమన?

చ॥ సుమతికిఁ జెప్పినట్లె మతి- శూన్యునకున్ వచియించు విద్య నొ।
జ్జ మతివికాసపాటవ మొ- సంగఁడు వారికిఁ దా హరింపఁబోఁ।
డు మతిఫలంబునం గలిగె- డుం గడు భేద మదెట్లనంగ బిం।
బము గ్రహియింప రత్నమగు- మాడ్కి మృదాదులు గావొకప్పుడున్॥

అధ్యయనంబున కిదియొక విఘ్నము. మఱియొకటి గలదు.

వన — అదేమి?

ఆ — వాల్మీకిమహర్షి యొకనాఁడు మాధ్యాహ్నికకృత్యంబునకై తమసానది కేగి యచ్చట జంటగాఁ దిరుగు క్రౌంచంబులలో నొకదాని నొక కిరాతుండు చంపుటఁ గని "మానిషాద! ప్రతిష్ఠాంత్వమగమశ్శాశ్వతీస్సమాః। యత్క్రౌంచమిథునాదేకమవధీః కామమోహిత" ॥ మ్మని యనుష్టుప్ఛందోబద్ధంబును బావనంబు నాకస్మికావిర్భూతంబు నగు దేవీవాక్కు నుచ్చరించెను.

వన — నిగమంబులకుఁ దరువాత ఛందస్సులకీనూతనావతారము చిత్రముగానున్నది.

ఆ — అపుడే సృష్టికర్త యగుబ్రహ్మ యుదయించిన శబ్దబ్రహ్మప్రకాశము గలవాల్మీకికిఁ బ్రత్యక్షమై "మునివరా! శబ్దబ్రహ్మవిషయంబునఁ బ్రజ్ఞానివైతివి రామచరితంబువర్ణింపుము. అప్రతిహతప్రకాశం బగునీజ్ఞాననేత్రము ప్రకాశించుచున్నది. నీ విపుడు కవీశుఁడ వయితివి" అనిపలికి యంతర్హితుండయ్యె. పిదప మహాత్ముండగు ప్రాచేతసుండు మనుష్యలోకంబున మొదటిదియు శబ్దబ్రహ్మపరిణామంబు నగు రామాయణం బనునితిహాసంబు గావించె.

వన — ఆహా! సంసారం బలంకరింపఁబడినది.

ఆ — ఆకారణంబున నక్కడఁ జదువునకు గొప్పయంతరాయము గల దని చెప్పితిని.

వన — తగియున్నది.

ఆ — భద్రా! అలసటతీఱినది. అగస్త్యాశ్రమంబునకు దారి చెప్పుము.

వన — ఇటుపంచవటిఁ బ్రవేశించి గోదావరియొడ్డుననే వెడలుము

ఆ — (కన్నీరునింపి) ఇదితపోవనమా? ఇదాపంచవటి? గోదావరీనదియిదా? ఈకొండప్రస్రవణమా? జనస్థానవనదేవత వగువాసంతివా నీవు?

వన — ఔ నిదంతయుసత్యము.

ఆ — హావత్సా! జానకీ!

గీ॥ మాటవరుసన వచ్చునా- మాన్యగోష్ఠి।
విషయ మీనీప్రియంబగు- వృక్షపంక్తి।
నాకుఁ గన్పడి యిదె నిన్ను- నామశేష।
నెమరఁ గన్పడుదానిఁగా- నెలమిఁజేయు॥

వా. సంతి—(భయపడితనలో) "నామశేష" యని నుడివెనేమి? (ప్రకాశముగా) ఆర్యా! సీతాదేవి కుపద్రవమా యేమి?

ఆ— కేవల ముపద్రవమే కాదు. అపవాదంబును గలదు. (అని చెవిలోఁజెప్పును.)

వా— అకటా! దైవనిర్ఘాత మతిదారుణము. (అనిమూర్ఛిల్లును.)

ఆ— ఊరడిల్లుము ఊరడిల్లుము.

వా— (ఊరడిల్లి) హా ప్రియసఖీ జానకీ! నీజన్మఫలంబిట్టిదా? హా రామభద్రా! అయిన సీతో నేమి? ఆత్రేయీ! చెప్పవమ్మా. లక్ష్మణుండు విడిచి యడవినుండి వెళ్లినపిదప సీత యేమయినదో వార్త తెలిసెనా?

ఆ— లేదు. లేదు.

వా— అమ్మా! అరుంధతీవసిష్ఠు లాశ్రయించిన రఘుగృహంబులలో వృద్ధురాండ్రగు రాణులు జీవించియుండ నిట్టికార్య మెట్లు జరిగెను?

ఆ— అపుడు గురుజనంబు ఋశ్యశృంగ యజ్ఞంబున నుండె ద్వాదశవార్షికం బగునాయజ్ఞ మిపుడు సమాప్తమయ్యె. ఋశ్యశృంగుండు వారి నిపుడు పూజించి సాగనంపెను. పిదప నరుంధతి కోడలు లేనియయోధ్యకు నేను రానని చెప్పెను. రామునితల్లులు సరేయనుమోదించిరి. అపుడు వాల్మీకి యాశ్రమంబున కేగి యచట నివసింత మని వారియనురోధంబున వసిష్ఠునకునునిశ్చయంబు గలిగె.

వా— అమ్మా! ఆరాజిపు డేమిచేయుచుండెను?

ఆ— అతం డశ్వమేధయాగంబునఁ బ్రవేశించెను.

వా— హా! ఛీ! పెండ్లియాడెనా?

ఆ— లేదు లేదు పాపము శాంతము.

వా— అట్లయిన యజ్ఞములో సహధర్మచారిణి యెవతె?

ఆ— బంగారపుసీతాప్రతిమ భార్యగా నుండెను.

వా— అమ్మో యెంతకష్టము?

గీ॥ వజ్రమునకంటె గట్టివి- పట్టి చూడ
నలరుకంటెను మెత్తని- వైనయట్టి।
మనుజనాథులగంభీర- మానసములు।
బాగుగాఁ దెలిసికొన నె- వ్వనితరంబు॥

ఆ— వామదేవానుమంత్రితంబై మేధ్యాశ్వము విడువఁబడినది. యథాశాస్త్రము
గా రక్షకులు నియమింపఁబడిరి. దివ్యాస్త్రసంప్రదాయము నొందిన లక్ష్మణ
తనయుండగు చంద్రకేతుఁడు వారికి నియంతగాఁ జతురంగబలాన్వితుండై
పంపఁబడెను.

వా— (సానందబాష్పముగా) కుమారలక్ష్మణునకుఁ గూడఁ గుమారుఁడా? నేఁడు
నాజన్మము సఫలమయిన దమ్మా.

ఆ— ఇంతలో నొకవిప్రుఁడు చచ్చిన కొడుకును రాజద్వారంబున నుంచి నెత్తి మొ
త్తికొనుచు "అబ్రహ్మణ్య" మని మొఱ్ఱవెట్టె.

వా— తరువాత

ఆ— పిదప రాజదోషంబు లేమిఁ బ్రజలకకాలమృత్యువు రాదని దయాళుండ
గు రాముఁడు తనయందు దోషము నిరూపించుకొనుచుండ నశరీరవాణి యి
ట్లువెడలె.

గీ॥ వినుము శంబూకుఁ డనుశూద్రుఁ- డనుపమాన।
తపము సేయుచునుండె భూ- తలమునందు।
వధ్యుఁ డగువానితల నూడ- వైచి విప్ర।
తనయు బ్రతికింపు మోరామ! ధర్మధామ!॥

అది విని జగత్పతి యగు రామభద్రుఁడు కత్తిచేతఁబట్టి విమానం బెక్కి శూద్ర
తాపసుని వెదక నెల్లదెసలకుఁ బోవ నారంభించె.

వా— ధూమపాయి యగు శంబూకుఁ డనుశూద్రుం డీజనస్థానంబున నె తలక్రిందు
గాఁ దపంబు సేయుచుండె. కావున రామచంద్రుండు మరల నీవనం బలం
కరించును గాఁబోలు.

ఆ— భద్రా! యిపుడు వచ్చుచున్నాఁడు.

వా— ఆర్యా! ఆత్రేయీ! కానిమ్ము. ఇపుడు మట్టమధ్యాహ్నమయినది. ఏమన ని

సీ॥ ఏ చెట్లగూళ్లలో- నెండ నాడినపావు
రములుగుబాళించి- రవము చేయు।
నే చెట్లగూళ్లలో- నెండ కోర్వకికోళ్ళు
కురు కురు కురుమని కూ- యుచుండు।

వాయసంబులు తమ- వాఁడిముక్కులనీడఁ
బొడిచి మెక్కుచుఁబైకిఁ- బోయివిడుచు।
పురుగులతోఁ బులే - భూరుహంబులనిండు
నయ్యోవితీరంబు- నందునుండి॥
గీ॥ యెఱుకుచేతన విడిపోవు- తొడిమెలూడి।
మరదచేఁ బాముకొననట్టి- కరులగృథక।
పోలములు దాఁకి జలజల- రాలుసొంత।
ఫ్రాల గోదావరీనదిఁ- బూజసేయు॥

(అనియిద్దఱునిష్క్రమించిరి.)

ఇది విష్కంభము.

(తరువాత విమానంబెక్కి ఖడ్గంబుపైకెత్తి సదయుండగురాముండు ప్రవేశించుచున్నాఁడు)

రా—మ॥ విను మోనక్షిణహస్తమా! - వృషలుపై- వే వేయు. మీక త్తిఁజ।
చ్చినవిప్రాత్మజుజీవనౌషధము సం- సిద్ధింపఁగా, వోరాయఁజా।
లనిగర్భంబున ఖిన్నయౌ జానవని బా- లన్ ద్రోయఁగాఁజాలురా।
ముని గాత్రంబవు గావొకో ? కనికరం- బుంబూన నీ కెల్లగున్॥

(ఎట్లోనఱకి) రామునకుఁదగిన పనిచేయఁబడినది. ఆ బ్రాహ్మణుఁడుఁజీవించునా ?

దివ్యపురుషుఁడు—(ప్రవేశించి) దేవా! జయము, జయము.

గీ॥ దండధరభీతిఁ బాపిన- దండధారి।
నీవు గరుణింప జీవించె- నావటుండు।
నాకుఁ జెంపొప్పె సాష్టాంగ- నతులు నీకు।
సజ్జనులసేతిచావైన- సౌఖ్య మిచ్చు॥

రా— ఈ రెండును ప్రియంబులు. నీ పుగ్రతపస్సునకు ఫలం బనుభవింపుము.

గీ॥ మోద మానందపుణ్యాది- భూములెందుఁ
గలుగు వైరాజనామకం- బులగునట్టి।

భువనములు నీకుఁ బైజనం- బులు శివప్ర।
దంబులగుఁగాతఁ బొమ్ము. శూ- ద్రవరమౌని! ॥

శం— మీయనుగ్రహంబున నే యీమహిమంబు ఇచ్చోఁ దపఃఫలం బేమి? అట్లన నేమి? తపస్సు మహోపకారము గావించినది.

ఉ॥ రామ! జగత్ప్రభుండవు శ- రణ్యుఁడవై వెదకంగ నొప్పునీ।
వే మును నన్ను శూద్రకుని- నెల్లెడలన్ వెదకంగఁ బోయి నా।
గామడ దాఁటి వచ్చితి వ- హో? యిట కీర్తి తపఃప్రభావమే।
కామి నయోధ్యనుండి మఱి- కా లిడు టెక్కడ దండకాటవిన్? ॥

రా— ఇది దండకారణ్యమా? (అంతటఁ జూచి)

చ॥ ఒకయెడ స్నిగ్ధనీలములు- నొక్కెడఁ బెద్దయెడారి యొక్కచో।
వికటపుభూమి గోతు లొక- వీధి నగస్త్యునియాశ్రమంబు నే। [వం।
ల్లొకయెడఁ గొండలున్ దెసలు- ఝూరనమ్రోగెడువాగులొప్పు
దకవనభాగముల్ గనుఁ గొ- నంబడు నా కనుభూతపూర్వముల్ ॥

శం— దేవా! ఇది దండకారణ్యమే. పుణ్యక్షేత్రం బగుజనస్థానంబున మాబోఁటి జానపదులకు నిర్భయసంచారము గలుగునట్లు తొల్లి దేవర యిచ్చట నివసించినతఱిఁ బదునాల్గువేలపదునల్వురరక్కసులను ఖరదూషణత్రికంఠులను మడియించిరి.

రా— కేవలము దండకారణ్యము గాక జనస్థానము గూడనా?

శం— చిత్తము. చిత్తము. చూడుఁడు సర్వభూతంబులకు గగుర్పాటొదవించుమదించినబెబ్బులులతోఁ గూడినకొండగుహలు గలుగు జనస్థానపర్యంతదీర్ఘారణ్యంబులు దక్షిణదిక్కు ననుసరించి యున్నవి.

సీ॥ ఒకప్రక్కనొని లేక- యూరకయుండెడు
నొకవంక నగుఁగారు- మెకములదొని।
యొకదెస నిర్ఝరో- దకములు ప్రవహించు
నొక్కచో నిద్రించుచుండు పెద్ద।
పడగలు గలత్రాఁచు- పాములనిట్టూర్పు।
గాలిచే రాఁజిలు- కారుచిచ్చు।

లోకమోడ దప్పిక- కోపనితొండలు।
గుహాలలో నిద్రించు- కొండచిలువ॥

గీ॥ తేనిమ్మైనుండి జాటిపా- టినచెనాటల।
నురుగు ద్రాగుచునుండెఁగ- నుంగొను మివె।
దక్షిణాశ కరుగుజన- స్థానభూము।
లఖిలభూతములకును భ- యావహములు॥

రా— గీ॥ తొల్లి ఖరరాక్షసస్పృహంబు- తో వెలుఁగు।
నీజనస్థానమును నిప్పు- డేను గంటి।
నెమరుగాఁ జూచినట్లుగా- నింము జరగు।
పూర్వవృత్తాంతములఁ దల- పోయుచుంటి॥

(అంతటఁజూచి) ఎల్లవిధముల వైదేహి రామానురక్తయై యుండుండె. ఇవిదుర్గమకాంతారములుగదా? ఇంతకంటె భయజనకం బేమి గలదు? (కన్నీటితో)

గీ॥ తేనెతావుల నిండునీ- కానలందు।
నిలువ నోపుదు నీతోడ నే నటంచు।
నిందు నాతో వసించె నా- యిందువదన।
యాపతివ్రత కగునెయ్య- మట్టిది గద?॥

గీ॥ పనియును మేలు సేయక- యేహితజన।
మాత్మసుఖముల నెవ్వరి- యమితమశిఖ।
ములను బోఁగొట్టుచుండునో- మోద మలర।
వారు వారికి వెల లేని- వస్తువుగద?॥

శం— ఈతలఁప రానివిచారములతో నేమి? మదకలమయూరకంఠకాంతుల నిండినవియు నడుమ నెడము లేక కలిసిననీడచెట్లచే నలంకరింపఁబడినవియుఁ దత్తఅపాటు లేక తిరుగుపలుమెకములు గలవియుఁ బ్రశాంతగంభీరంబులు నగునీమహారణ్యంబులం జూడుము.

చ॥ కలనినదంబు లొప్పవిహ- గంబులు ద్రొక్కఁగ శైత్యసంబులో।
మ్మలపయినుండి రాలిన సు- మంబులవాసన గల్గి ముగ్గి జ।

ఙ్జలయన రాలుజాంబవఫ- లంబులు మున్నెడు చప్పు డొప్పిని।
ర్గలముగఁ జల్లగా నదుల- మందముగాఁ బ్రవహించు నిచ్చటన్ ॥

గీ॥ కొండగుహలందలియెలుంగు- గొడ్డు లుమియు।
చప్పుడు ప్రతిధ్వనుల హెచ్చి- సమధిక మగు।
మఱియుఁ దినుటకు గజములు- విఱుచుసల్లి।
క్రీద్రుమంబులగంధంబు- కెరలు నిండుఁ॥

రా— (ఇంచుక సేపూరకుండి) భద్రా! దేవయానంబు ఁగునీమార్గంబులు శివప్రదం బు లగుఁగాన నప్పుణ్యలోకంబుల కెగిరి పొమ్ము.

శం— పురాణబ్రహ్మవాది యగునగస్త్యునకు నమస్కరించి శాశ్వతపదంబునకుఁ బోయెదను. (అనివెడలెను.)

రా— గీ॥ ఎంము సంసారవిషయంబు- లందు రసము।
దెలియువారము నారణ్య- కులముస్వీయ।
ధర్మరతులము నగుచు వి- స్తారకాల।
ముంటి పావన మిప్పుడు- గంటి నహహా! ॥

గీ॥ ఈ మదపుఁటేనుఁగులఁ గూడు- భూము లవియె।
యారవం బొనరించుమ- యూరములను।
బిడయుకొండ లవే మంజు- వంజులరుత।
వేతసనునీపయుతము న- దీతటమదే॥

సీ॥ ఏకొండఁ బుట్టెఁ బు- ణ్యాకరంబైనగో
దావరీనది దాని- పావనాంబు।
వునఁ గ్రమ్మినట్టి న- ల్లనిచెట్లసిరి
గల్గి కలకలగూయుప- క్షులనుగూడి।
వనము వెలుంగు నా- ఘునపం క్తివలెఁ
దోఁచఁబడునట్టి యీకొండ- ప్రస్రవణము।
ఈ కొండశిఖర మం- దేవసించెను
గృధ్రపతిదిని క్రింద నే- పర్ణశాల॥

గీ॥ లందు మేము వసించితి- మాసమీప।
మందె చిరవాసవిశ్వాస- సాక్షులౌ వి।
భాగములఁ బఞ్చవటి యొప్పఁ- బ్రాణసఖికి।
సఖి విపినదేవి యుండు వా- సంతి యందు॥

(మనోవైకల్యముసూచించి) ఏమి రామున కిపుడీయావేగము?

మ॥ వడిగా నొక్కఁటఁ జాలకాలమునకుం- బైఁ బ్రాఁకుత్స్వేళంబుకై।
వడి నేతోందరచేతనోఁ కదలుమ- ర్బాణాగ్రఖండంబుకై।
వడిఁ జుట్టున్ సెల లెత్తి పెద్ద లగుహ్యాద్భాగంబుపైపుండుకై।
వడి మున్నొందినశోకమే మరల న- న్బాధించునూత్నంబుగా॥

అయినను బూర్వకాలమిత్రంబు లగుభూభాగంబులఁ జూచెదను (అనిచూచి) ఆహా! భూతసన్నివేశం బవ్యవస్థముగా నున్నది.

ఉ॥ ఎచ్చటఁ దొల్లి యేళ్లవడి- యిప్పుడటంబులినంబు లొప్పును।
న్నెచ్చటఁ జెట్లులే వచట- హెచ్చెడి నెచ్చట హెచ్చియుండుఁ జె।
ట్లచ్చట తగ్గెఁ బెక్కుసమ- యంబునఁ జూచుట వేఱుకానగా।
నచ్చితి దీనిఁ గాని, యిదె- నమ్మిక నద్దివియంచు నాగిరుల్॥

అయ్యో! విడుచుచుండినను నన్నుఁ బంచవటీస్నేహము బలాత్కారంబుగ లాగుచున్నట్లుండె. (సకరుణముగా)

ఉ॥ దేనికథాప్రసంగములు- దీర్ఘములై పెరుగంగఁ జెప్పకొం।
చానలినాక్షితో బజగృ- హంబటులాదివసంబు లేమఁ బోఁ।
బూనితి దాని నిష్ఠ సతిఁ- బోవిడి యొక్కరుఁడైనపాపి యీ।
దీనుఁడు రాముఁ డెట్లరయుఁ- దేకువఁ జూడక పోవు నెట్లొకో?॥

శం—(మరలఁ బ్రవేశించి) దేవా! జయము జయము. నావలన మీరుసమీపమునకు వచ్చిన సంగతి వినినపూజ్యుఁడగు నగస్త్యుఁడు మిమ్ముఁ గూర్చి యిట్లు చెప్పె. "రామభద్రా! విమానావతరణ కాలంబునకుం దగునీరాజనాదికంబులఁ గూర్చుకొని సానురాగ యగులోపాముద్రయు సర్వమహర్షులును నీరాక కెదురుచూచుచుండిరి. కావున నీవు వచ్చి మమ్మానందపెట్టుము. పిదప సత్వరంబుగ విమానంబున నిజనగరంబున కరిగి యశ్వమేధంబున సిద్ధుఁడవు కమ్ము."

రా.— ఆమహానుభావుఁ డాజ్ఞాపించినట్లు చేయుదును.

శం.— దేవా! యిట్టిటు.

రా.— (పుష్పకమునడిపించుచు) భగవతీ పంచవటీ! పెద్దలయానతిచే నగు రాముని
యతిక్రమంబును ముహూర్తమాత్రము సైరింపుము,

శం.— దేవా! చూడు చూడు.

మ॥ పొదరిండ్లన్ ధ్వని సేయుఘూకములచ- ప్పుళ్లొప్పి లేఁగీచకా।
ళిదొనిన్ మూకము లైనకాకములయో- లిం గల్గుక్రౌంచావతం।
బిది యీకొండఁ జరించునెమ్ములరవం- బేపార భీతిల్లి మే।
నసరన్ బాములు దాఁగెడుం జిరతర- న్యగ్రోధమూలంబులన్ ॥

మ॥ వరగోదావరిగద్గదస్వనములో- ప్పం బాఱఁగా మ్రోఁగుకం।
దరముల్ మేఘములాను నీలశిఖరో- ద్భాగంబులుం గల్గు నీ।
గిరు లవ్వే యగు దాక్షిణంబు లు భయ- క్రీడాభిఘాతాతిసం।
చరదూర్మిధ్వను లొప్పఁ బొంగునవి వి- స్తారోదకంబుల్ సరి।
ద్వరసంగంబులు పావనంబు లవెయే- తద్దృష్టముల్ భూవరా! ॥

(అనియందఱునిష్క్రమించిరి.)

ఇతి ద్వితీయాఙ్కము.



శ్రీ ర స్తు.

ఉత్తరరామచరిత నాటకము.

తృతీయాంకము.

(అటుతరువాత నదీద్వయము ప్రవేశించుచున్నది.)

ఒకతె — సఖీ! మురళా! తొందరపడుచున్నట్లుంటివేమి?

ముర — భగవతీ తమసా! భగవంతుండగు నగస్త్యునిభార్య యగులోపాముద్ర నదీవర యగు గోదావరికిట్లొకమాటఁ జెప్పనన్నుఁ బంపినది. ఎఱిఁగియేయుందువు. భార్యనువిడిచినది మొదలుగా.

గీ॥ మిగుల లోఁతౌటభేదింపఁ- దగక యెడఁద।
దాఁగుమితిలేని వెతగల్గి- కాఁగఁ గాఁగఁ।
పుటము వేయంగ నగు వేఁడిఁ- బోలునట్టి।
రాముకరుణరసంబు పై- రాకఁ జూపె॥

గద్గదయుక్తంబునిష్టజనకష్టపరిత్యాగసంజనితంబునగుదీర్ఘశోకంబున రాముఁ డిప్పుడు మిగులఁగృశించెను. అతనిఁజూచుటచే నామనంబు గదలుచున్న పూఁబోఁడి మలాఁగున నుండె. ఇప్పుడు మరల వచ్చుచున్న రామభద్రునిచేఁ దప్పక పంచవటీ వనంబునఁ గాంతతోఁగూడి నివసించిన నమ్మికకు సాక్షులగుప్రదేశములు చూడఁబడును. అందులో నైజధీరుండయిన నీతని కీయవసరయందుఁ బాతుకొనిన శోకంబుచే క్షోభించు హృదయంబు నావేగంబువలన మాటిమాటికి మహాప్రమాదకరంబులగుశోకస్థానంబులు శంకనీయంబులు. కావున భగవతీ! గోదావరీ! నీవచ్చట సావధానంబుగ నుండుము.

గీ॥ పద్మకింజల్క-గంధంబు- వడసి కొనుచుఁ।
తుంపరలఁ జల్లవడుతరం- గంపుగాలి।
రుస నలంచు రాముజీ- వనము మోహ।
మోహము... స్వేచ్ఛగాఁ దన్వి- బొందఁజేయు॥

తమ—స్నేహానుకూల్యము బాగుగనున్నది. రామునకు సంజీవనోపాయముమాత్రము మూలమునుండియే సన్నిహితమయినది.

ముర—ఎట్లు?

తమ—అదంతయు వినుము. అప్పుడు వాల్మీకితపోవనసమీపంబున విడిచి లక్ష్మణుండు వెడలినపిదప సీత సంప్రాప్తప్రసవవేదన నోర్వఁజాలక తానతిదుఃఖసంవేగంబున గంగాప్రవాహంబున దిగి వెంటనే యచ్చట శిశుద్వయంబుఁ గనెను. యోగ్యరాండ్రగు గంగావసుంధరలనుగ్రహించి పిల్లలతో నామెను రసాతలంబునకుఁ జేర్చిరి. పాలువిడిచినపిదప గంగాదేవి యాబాలుర వాల్మీకిమహర్షికి స్వయముగా సమర్పించె.

ముర—(సవిస్మయముగా)

ఆ॥ అహహా! యిట్టివారి- యతిమర్ద్దశావిప।
ర్యయముగూడ మిగుల-నద్భుతంబ।
ఇట్టియుత్తమజన- మెందు ముందుగ నుప।
కారచింతఁ దగిలి- కావఁ దొడఁగె॥

తమ—పిదప శంబూకవృత్తాంతంబుచే రామభద్రుండు జనస్థానంబున కేతెంచినట్లు సరయూముఖంబున విని భాగీరథి స్నేహవశంబున లోపాముద్రయాలోచించి నట్లే యాలోచించి సీతాసమేతయై యేదోయొక గృహాచారవ్యాజంబున గోదావరీతీరంబున కేతెంచె.

ముర—భాగీరథి చక్కఁగా నాలోచించినది. ఆయా జగదభ్యుదయ విషయంబులగు కర్జంబుల మునిఁగి రాజనీతిఁ జరించు రామభద్రునిచిత్తం బిదివఱకుఁ బెక్కువిధముల నియంత్రితంబై యుండునది. ఇప్పుడు వ్యాపారాంతరశూన్యంబై శోకంబు రెండవదిగా నేతెంచు నతనికిఁ బంచవటీప్రవేశము మహాదుఃఖమూలంబగు. కాని, సీతాదేవికి రామభద్రుం డెట్లాశ్వాసనీయుండగును?

తమ—భాగీరథియే జానకితో నిట్లు చెప్పె. అమ్మా! దేవయజనసంభవా! సీతా! యిప్పుడేకదా యాయుష్మంతులగు కుశలవులకుఁ బండ్రెండవయేఁడు నిండఁగా నగుమంగళగ్రంథి వచ్చుచున్నది. కావునఁ బురాణశ్వశురుండును మనుజాతంబగు రాజర్షివంశంబునకు జనకుండును నిరస్తసమస్తదోషుండు నగు సూర్యదేవుని నీచేతితోఁ గోసినపూవులఁ బూజింపుము. భూతలంబుననుండిన నిన్ను మాప్రభావంబున వనదేవతలైనను జూడఁజాలరు. ఇఁక మర్త్యులఁజె

న్నాడిదేమి? (అని) "ఓతమసా! బాలిక యగుజానకినీయం దధికానురాగ
ము గలదిగదా? కాన నీవు దీనితోనుండు" మని నాకుంగూడ నాజ్ఞాపించె.
కాన నేనామె యాజ్ఞాప్రకారము చేయుచున్నాను.

ముర—నేనుగూడ నేతద్వృత్తాంతంబును లోపాముద్రకుఁ దెల్పెదను. రామభద్రుఁ
డును వచ్చినాఁడనియే తలంచుచుంటిని.

తమ—ఇదిగో, గోదావరీహ్రదమునుండి బయలువెడలి—

గీ॥ తెల్లవడి చిక్కిపోవుచె- క్కిళ్లు చెదరి।
క్రమ్ముకొప్పునుగల మోము- గలుగు సీత।
కరుణరసమూర్తియో మేను- గలవియోగ।
బాధయో, యన నడవికి- వచ్చుచుండె॥

మురి—ఇదిగో జానకిం జూడుము.

చ॥ చిదిమినపల్లవంబువలెఁ- జెన్నయి తెల్లనిచిక్కినట్టియా।
ముదితశరీరమున్ హృదయ- పుష్పవిశోషక మాచుఁ దాభయ।
ప్రద మగుదీర్ఘశోక మదె- వాడఁగఁ జేయుచునుండెఁగేతకీ।
సదమలగర్భపత్రమును- శారద మాతప మట్లు చూడఁగన్॥

(అనినిష్క్రమించిరి.)

ఇది విష్కంభము.

(తెరలో) ప్రమాదము. ప్రమాదము.

(తరువాత సకరుణౌత్సుక్యముగా వినుచున్న పుష్పాపచయవ్యగ్రహస్తయగు
సీతప్రవేశించుచున్నది.

సీత— ఆశ్చర్యము. తెలిసినది? ప్రియసఖియగు వాసంతి మాటాడుచున్నది.

(తిరిగి తెరలో)

ఉ॥ ముంచుఁజరించు నేగజముఁ- బూర్వము వత్సలయైన సీత తా।
నంచగుఁజెట్లపల్లవము- లాత్మకరంబులఁబెట్టి పెంచెనో—

సీత— దానికేమి? (తిరిగి తెరలో)

ఉ॥ సుందరిఁగూడి క్రీడకును- జొచ్చి జలంబున వేగ దర్పముం
జెందిన యన్యమత్తకరి చే నదిపోర నెదురొక్కనంబడెఁ॥

(తో(గొన్నియడుగులునడచి) ఆర్యపుత్రా! నాపెంచిన పుత్రికునిం
ము. కాపాడుము. అకట్టా, పంచవటీదర్శనంబున నల్ప పుణ్య
చిరపరిచితంబు లగునాయక్షరంబులే వచ్చుచున్నవి. హా! ఆర్య
(అని మూర్ఛిల్లుచున్నది).
చి) బాలా! ఊరడిల్లుము. ఊరడిల్లుము.
) విమానరాజా! యిచ్చటనుండుము.
ల్లాసముగా) ఆశ్చర్యము ఆశ్చర్యము. నిండునీటనుప్ప మొయిలు
వలె గంభీరంబై యెచటనుండియో వచ్చువర్ణోచ్చారణనినదంబు నా
కె వేగ మందభాగినినగు నాకానందంబు గలిగించుచున్నది.
గపుతో(గన్నీటితో) కుమారీ!

ంచునుండియొ వచ్చిన- యీ తెలియని।
మట్టినినదంబునందు నీ- విట్టిదాన।
యూ నతిచకితోత్సుక- వైతివెట్టు?।
లఅుము మేఘుంబునందు మ- యూరివోడి॥

ఏమంటివి? తెలియని నినదమా? స్వరసందర్భముగూడ నెఱుగ
? నిశ్చయముగా నార్యపుత్రుండే వచించెను.
నరించు శూద్రునిఁజంప నైక్ష్వాకరాజు జనస్థానంబున కేతెంచె నని
గదా?
ంబున నారాజపరిమితధర్మముగలవాఁడుగదా?

ందు మెకములుఁ జెట్లు నా- కిష్టబంధు।
సేవసించితిఁ జిరకాల- మెందుఁ గాంతఁ।
ూడి యవియివ్వె నెలమేళ్ళు: గుహాలు పెక్కు।
రగు గోదావరీతీర- గిరితటములు॥

ప్రభాతంబునందలి చంద్రమండలంబుఁబోలి తెల్లవడి చిక్కినయాకా
లిగి నిజసౌమ్యగంభీరానుభావమాత్రంబున గుఱుతుపట్టఁదగిన యా
ండే దైవవశంబున వచ్చెను. తల్లీ! తమసా! నన్నుఁబట్టుకొనుము.
మసను కౌఁగిలించుకొని మూర్ఛిల్లుచున్నది.)
ని) అమ్మా! ఊరడిల్లుము. ఊరడిల్లుము.

(తెరలో) గీ॥ డాఁగి లోపలనిప్పుడు - వేగఁ బైకి।
నుబికి మండెడి దుఃఖాగ్ని - నొదవు పొగల।
గుంపువలె ముందుగా మోహ - గుణము నన్నుఁ
గప్పు నీపంచవటిఁజూచు - కారణమున॥

హా! దండకారణ్యప్రియసఖీ!

తమ — పెద్దవార లప్పుడీసంగతినే శంకించిరి.

(తెరలో) హా! ప్రాణప్రియా! జానకీ! (అని మూర్ఛిల్లుచున్నాఁడు.

సీత — హా! కష్టము, భాగ్యహీనురాలనగు నన్నుఁబేరొని ముకుళించిన నల్లఁగలు వలఁబోలు కన్నులుగలిగి యుచ్ఛ్వాసనిశ్వాసంబులులేక వ్యత్యాసంబుగా భూతలంబునఁబడియుండె. భగవతీ! కాపాడుము. కాపాడుము. ఆర్యపుత్రుని బ్రతికింపుము. (అని కాళ్లమీఁదఁబడుచున్నది.)

తమ — క॥ జీవింపఁజేయునీవే, భూవలయప్రభుని రాఘ - వునిఁ గల్యాణీ!।
భావించుదేని సతతం, బావిభుఁడాకరమునీది - యగుఁజల్లనిదై॥

సీత — ఏదికానున్నదో యదికానిమ్ము. ఈపూజ్యురాలాజ్ఞాపించినట్లే చేయుదును. (అని తొందరతో వెడలెను.)

(పిదపఁ గన్నీరు విడుచుచున్న సీతచే స్పృశింపఁబడి నేలనూరిగి సాహ్లాదంబుగ నిట్టూర్పులిడుచున్న రాముఁడు ప్రవేశించుచున్నాఁడు,)

సీత — (కొంచెము సంతసించి) ముజ్జగంబునకుఁ బ్రాణంబు మరల వచ్చినదని తలంచెదను.

రా — ఆహా! ఏమిది?

సీ॥ మంచిగందపుఁ జెట్ల - మంచారులేఁజిగు
రాకులతడియేమొ - తాఁకెఁగాక
పిండిన నిండుజా - బిల్లిలేఁగరములఁ
బుట్టురసంబేమొ - తట్టెఁగాక।
యుడికినప్రాణంబుఁ - గడుఁదృప్తిసేయుసం
జీవనౌషధరస - సేకము మదిఁ।
దగిలెనో తలఁప నీ - తాఁకుము న్నెఱిఁగిన
యదియొనిజంబుగ - బ్రదుకఁజేయు॥

గీ॥ నదియు నాస్లోదకరమునై- యధిక తాప।
జనితమోహంబు నావల- జరపి యిపుడ।
పరిమితానందమున జడ- భావ మంగ।
ములకు నెల్లను వెండియు- బొనరఁజేయు॥

సీత — (సభయకరుణముగా నావలకుజరగి) ఇప్పుడింతమాత్రమే నాకధికతరమ్మగును

రా — (మూర్ఛుండి) ప్రేమగలదేవిచే నేను బట్టుకొన్నఁబడలేదు.

సీత — హా! కష్టము. ఆర్యపుత్రుండు నన్నెట్లున్వేషింపఁగలఁడు?

రా — కానిమ్ము చూచెదను.

సీత — తమసా! మనమావలకుఁబోవుదము. ఈమహారాజునన్నుఁజూచి యనుమతి లేని సన్నిధానంబునకై కోపించును.

తమ — బిడ్డా! భాగీరథీప్రసాదమువలన నీవు వనదేవతలకుఁగూడఁ జూడరానిదాన వైతివి.

సీత — ఆఁ! ఔనిదిగలదు.

రా — ప్రేయసీ! జానకీ!

సీత — (సభయగద్గదముగా) ఆర్యపుత్రా! ఈవృత్తాంతంబున కిదితగదుగదా? కాకపోయినను, జన్మాంతరంబులందైన మరలదొరకరానిదర్శనంబు గలవాఁడును మందభాగ్యనగునన్నుఁ బ్రేమించి యిట్లు పలుకువాఁడు నగునార్యపుత్రునిపై వజ్రంబుపోలిక్రూర గాఠిన్యమువహించియెట్లునిర్దయురాలనగుదును? నాహృదయమాయన యెఱుంగును ఆయనహృదయము నేనెఱుంగుదును.

రా — (అంతటఁజూచి) హా! యిచ్చటనెవ్వరియులేదు.

సీత — భగవతీ! నిష్కారణంబుగ నన్నువిడుచునితని నిర్విఘ్నంబునఁజూచుటచే నా హృదయావస్థ యెట్లుండును?

తమ — అమ్మా! నేనెఱుంగుదును.

మ॥ తనయా! నీమన మానలేమినిఁ దట- స్థం బప్రియప్రాప్తిచే
తను ఘూర్ణంబు మహావియోగమున సం- ధానంబునన్ స్తంభితం।
బును సౌజన్యమునన్ బ్రసన్నమును రా- ముం బొందుదుఃఖంబునన్।
ఘనదుఃఖంబుఁ దమిన్ ద్రవించినదిగా- గన్పట్టు నిప్పట్టునన్॥

రా— గీ॥ తరుణి! నెయ్యపురసమునఁ దడిసిచల్లి
వడిన నీతాఁకు మేనిఁ జెం- దెడు ననుగ్ర।
హంబువలె నిప్పటికిని న- న్న మితసుఖము।
నొందఁ జేయును నీ వెంచు- నుంటివో కద?॥

సీత— ఏ పలుకుల నమ్మిక చే నాజన్మలాభంబు నిష్కారణపరిత్యాగంబునఁ గొట్టుగలది యైనను గొనియాడఁదగినదియయ్యె నాయీయార్యపుత్రుని సల్లాపంబులు మిగుల లోఁతైన మనంబునఁ జూపించు నెయ్యంబునఁ బుట్టునవియు నింపులొలుకునవియు సుధామయంబులు నగును.

రా— కాకపోయిన, ప్రియురాలెచ్చటనుండివచ్చును? నిశ్చయముగా ననారతంబు తలఁపుగొను నభ్యాసంబున జనించు నిది రామునిభ్రాంతియే.

(తెరలో) అనుగ్రహింపు మనుగ్రహింపుము.

ఉ॥ ముంచుఁ జరించు నేగజము—(అని పూర్వార్ధము చదువఁబడినది).

రా— (సకరుణముగా) దానికేమి?

(మరలఁ దెరలో)

ఉ॥ సుందరిఁ గూడి క్రీడకును—(అని యుత్తరార్ధము చదువఁబడెను).

సీత— ఇప్పు డెవఁ డెదిరించెను?

రా— ఆ! ఎవఁడువీఁడు దురాత్ముఁడు? నా ప్రియురాలి పత్నియుతుండగు పుత్రకునిఁ దిరస్కరించుచుండెను (అని లేచుచున్నాఁడు)

వా— (తొందరతోఁ బ్రవేశించి) ఎట్లు పూజ్యుఁడగు రఘునందనుఁడా?

సీత— (చూచి) హా! ఏమి నా ప్రియసఖి యగు వాసంతియా?

వా— దేవా! జయము, జయము

రా— ఎట్లు? దేవీసఖియగు వాసంతియా?

వా— దేవా! త్వరపడుము, త్వరపడుము. ఇటు జటాయుశిఖరంబునకు దక్షిణంబుననుండు సీతాతీర్థంబువైపున గోదావరి నవతరించి జానకీపుత్త్రకుండగు గజరాజును సంభావింపుము.

సీత— హా తాతా! జటాయూ! నీవు లేమి నీజనస్థానంబు శూన్యంబుగదా?

రా— అకటా! యీకథాప్రసంగంబులు హృదయమర్మములఁ బాడుచునవిగదా?

వా— దేవా! యిట్టిటు.

సీత— తమసా! నిజముగ వన దేవతగూడ నన్నుఁ జూడలేదుగదా?

తమ— బాలా! పూజ్యురాలగు మందాకిని యైశ్వర్య మెల్లదేవతలకంటె నధికత
మంబు. సందేహపడెద వేమి?

సీత— అట్లయిన ననుసరింతము. (నడచుచుండిరి)

రా— భగవతీ! గోదావరీ! నీకునమస్కారము.

వా— దేవా! గెల్పువడయు పత్నీద్వితీయుఁడగు దేవీపుత్రకునిఁ జూచి యానం
దింపుము.

రా— ఆయుష్మంతునకు జయమగుఁగాత.

సీత— ఇది యింతటిదగుట యబ్బురము.

రా— హా! దేవీ! విధివశమున వృద్ధినొందుచుంటివి.

మ॥ లలనా! వెల్వడుచుండు తామరలతూం- డ్లరిబోలు దంతాంకురం।
బుల భాసిల్లెడు పిల్లయేనుఁగెది తా- ముక్తాలాగె నీవీనులం।
దలి కెంజాయలవంగపుందలిరుటా- తంగంబులన్ గెల్చుచున్ ।
దలిరుం బ్రాయపు మంగళంబునకుఁ బా- త్రంబయ్యె నాయేన్గిదే॥

సీత— ఈదీర్ఘాయుపు తనపత్నింగూడి వియోగంబులేక చిరకాలంబు వర్ధిల్లుఁగాత.

రా— సఖీ! వాసంతీ! ఈకరిశాబకంబు తనప్రియురాలితో నాటలాడు నేర్పును
బాగుగా నెఱుఁగును.

ఉ॥ తామరతూండ్లులాఁగితిని- తక్కినముక్కలఁ జేయుచుండెనా।
తామరతావిగల్గు సుఖ- దంబగునీరపుఁ బుక్కిలింతలన్ ।
బ్రేమఁ గరంబునన్ సలిల- బిందులఁజల్లు ధరించు నింక వం।
కేమియు లేనితూఁడును వ- హించుచలత్కమలాతపత్త్రిమున్ ॥

సీత— తమసా! దీనివృత్తాంత మిట్లుండెను. కుశలవు లిప్పుడెట్లుండిరో యెఱుఁగనై
తిని.

త— ఇదెట్లుండెనో వారునట్లేయుందురు.

సీత— నేనిట్టి నిర్భాగ్యురాలను. నాకొక్క పతివిరహమే కాదు. పుత్త్రవిరహముగూడ
సంభవించినది.

తమ— కాఁదగిన దిట్లున్నది.

సీత— మల్లెమొగ్గలంబోలు పలుకుదురును గొప్పకన్నులును దెలిసియుందెలియని ముద్దుంబలుకులును జిఱునగవును గలుగు నాపుత్రుల ముద్దుమోముందమ్ముల నార్యపుత్రుండు ముద్దుపెట్టుకొనకపోయిన తరువాత నాకాన్పుతో నేమిప్రయోజనము?

తమ— దేవతానుగ్రహంబున నగుంగాత.

సీత— భగవతీ! పిల్లలంగలంచుకొనుటచేం బాలాలుకుపాలిండ్లుగలదానను; బిల్లలతండ్రి దగ్గఱనుండుటచే ముహూర్తకాలము సంసారముగలదాననైతిని.

తమ— ఇచ్చోటం జెప్పెడిదేమి? సంతానంబన, స్నేహమునకధికంబగునవధిగదా? మఱియుం దల్లిదండ్రులకొండొరులకు గాఢానురాగంబు గలిగించునదియు నగును.

గీ. దంపతులమానసంపుం బ- ద్ధార్ఢమునకు
నశిథిలంబగుపొందు నై- య్యంబునీయం
గలుగు నానంద మనియెడు- గ్రంథియే య
పత్యమని చెప్పంబడుచుండుం- బరమసాధ్వి!.

వా— దేవా! ఇటుచూడు మాకడిమిచెట్టుమీఁద.

గీ. అచిరనిర్గతరమ్యబ- ర్హాంబు గల్గు
దేని నీభార్య పెంచెను- దినదినంబు
మణిమకుటతుల్యశిఖము నా- మగువ మిత్ర
మగు నెమిలి కేకవైచుచు- నాడుచుండె.

సీత— (సానందస్నేహహర్షముగా) ఔ నదియేయిది.

రా— ఓ బాలమయూరమా! ఆనందింపుము. మేమిప్పుడు వృద్ధినొందుచుంటిమి.

మ. కనుఱెప్పల్ బిగియించి గ్రుడ్లుదిరుగం- గాం గన్బొమల్ నాట్యముం
గనంగా నీభ్రమణంబులన్ గనుచు వే- డ్కన్ జప్పటల్ గొట్టు చా
వనజాతాయతనేత్ర నాట్యమును నే- ర్పన్ బాటతో నాడు ని
న్ననివాత్సల్యమునన్ గుమారకునిగాం- గన్ జూచుచుంటిన్ మదిన్.

ఆహా! తిర్యగ్జంతువులుగూడ స్నేహమునసుసరించుచున్నవి.

గీ. కొన్ని పూవులు మొగ్గలు - గూడునట్టి
యీకడిమిచెట్టు కాంతచే - నేపుఁ జెందె—

సీత—(కన్నీటితో) ఆర్యపుత్రుం డదు బాగుగా నానవాలుపట్టె.

గా—గీ. కావుననె యాత్మజనమట్లు - గా ముదమున
దేవి పెంచిన యీ నెమ్మి - దీనిఁ జెందె.

వా—దేవా! యిది నీవు పూర్వ మున్నచోటు కానని చొచ్చి కొంతసేపు కూర్చుండుము.

రా—(కూర్చుండును)

వా—గీ. బాలకదళీవనాంతర - వర్తి యిదియె
పడఁతి చెలిగాఁగ నుండుని - పడకబాయి
బాలమృగముల కాబాల - బాలతృణముఁ
బెట్టి నిండుఁడి యవి గాన - విడువకుండె.

రా—దీనిఁ జూడఁజాలను (అనియేడ్చుచు మఱొకప్రక్కఁ దిరిగి కూర్చుండెను)

సీత—వాసంతీ! నాకు నార్యపుత్రునకు దీనిఁ జూపినీ వేమిప్రయోజనము గావించితివి? అయ్యో! అతండే యార్యుఁడు. అదియే పంచవటి. ఆమెయే నా చెలికత్తె యగు వాసంతి. అవియే యెల్లవిశ్వాసములకు సాక్షు లగు గోదావరీతీరకాననములు. అవే కుమారసదృశంబు లగు మృగపక్షిపాదపంబులు. అదృష్టహీనురాల నగు నాకిదంతయుఁ గన్పట్టుచున్నను లేనియట్లేయున్నది. జీవలోకం బిట్టు వ్యత్యాస మొందినది.

వా—సీతా! రామభద్రునియవస్థను నీవు చూడకుంటివి గదా?

చ. కనుపడినన్ సతంబు మన - కన్నుల పండు వొనర్చు మున్ను నూ
తనమృదుపల్లవాంగములఁ - దా నెవఁడప్పుడు క్రొత్తవాఁడు గా
ఘనపరితాపపాండుతను - కాంతికృశాంగత వాఁడె యంచుఁ గొం
కున కగు నాతఁ డట్లయినఁ - గూర్చును జూపున కింపు నెట్టులో?

సీత—సఖీ! చూచుచుంటిని.

తమ—పుత్రీ! ప్రియుని మనసు దీరఁ జూడుము.

సీత—హా దైవమా! ఇతఁడు నన్ను విడిచియుండు ననియు, నే నితని విడిచి యుందు ననియు నెవ్వఁ డెఱుంగును? కావున జన్మాంతరమందైన దుర్లభదర్శనుం

డు సానురాగుండు నగునా ప్రియునిఁ గన్నీ రొలికి తిరిగివచ్చునంతలోఁ
చెప్పను. (అనిచూచుచుండెను)

తమ—(సస్నేహప్రసముగాఁ గౌఁగిలించి) అమ్మా!

మ. కనుఱెప్పల్ విడఁగా వెడల్పు పొడవున్ - గల్గంగ వంతన్ ముదం
బున జన్మించుచుఁ బ్రాలుబాష్పజలముం - బూరించుచున్ నిర్మలం
బనురాగం బొలికించుచుం దెలుపు నిం - పైతీపియైపాలకా
ల్వను దాఁబోలుచు నీమదృష్టి విభునిం - బాటించు సుస్నాతునిన్.

చ. తరువులు పండ్లఁ బూవుల ము - దంబున నర్చనలిచ్చుఁగాత సుం
దరముగఁ దేనె లొల్కు విరి - దమ్ములతావిని గూడి మందమా
రుతువలి వీచుఁగాతఁ గల - కంఠశకుంతులు సేయుఁగాత గా
నరవము వెండి యీవనిఁ ద - నంతన రాముఁడు సేరెఁగావునన్.

రా— సఖీ వాసంతీ! రమ్ము. ఇచటఁగూర్చుండుము.

వా— (కూర్చుండి కన్నీటితో) కుమారలక్ష్మణుఁడు కుశలముగా నుండెనా?

రా— (విననియట్లభినయించి)

గీ. బాలతృణమును నీరు నీ - వారములను
జేతితో నిడి యేలేడిఁ - జెట్టునున్ వి
హంగములఁ బెంచె సీత చూ - డంగ వానిఁ
గరఁగి కాఁలువికారంబు - గలిగె మదికి.

వా— మహారాజా! లక్ష్మణునికుశల మడుగుచుంటిని.

రా— (తనలో) "మహారాజా" యని ప్రేమరహితంబుగఁ బిలుచుచున్నది. స్వామి
ద్రోహియెడఁ గన్నీటిచేఁ దొట్రువడు నక్షరంబులు గలుగఁ గుశల మడుగుచున్న
ది. కావున నీమెకు సీతవృత్తాంతము దెలిసిన దని తలంచెదను. (ప్రకాశ
ముగా) ఆఁ లక్ష్మణునకుఁ గుశలము.

వా— (ఏడ్చుచు) దేవా! ఏమి క్రూరుఁడ వైతివి?

సీత— సఖీ వాసంతీ! ఏమినీవట్లంటివి? ఆర్యపుత్రుం డందఱికిఁ బూజనీయుండు.
అందునీకుమఱియును.

రాగం —

ఉ. నాకనుదోయి వెన్నెలవు- నా బ్రతుకుంగడ వీవ నీవకా
నాకు ద్వితీయచిత్తమవు నాయెడ లంటుసుధారసంబు నీ
వేకద యట్టిమంఁ బెకు్ర లగు- నిష్టపుఁబలు్ర ల బుజ్జగించి యా
యేకను ముద్దరాలిన్ ___

(అనిమూర్ఛిల్లుచు)

తమ — వాక్యనివృత్తియు మోహమును దగును.

వా. ఉ. ఇఁక- నెందుల కాపయిఁ జాలుఁ జెప్పఁగన్.

(అని నేలసొరగెను.

రా— సఖీ! ఊఱడిల్లుము, ఊఱడిల్లుము.

వా— (ఊఱడిల్లి) దేవా! యిట్టిదుష్కార్యం బొనరించితివేమి?

సీత— వాసంతీ! ఊరకుండుము.

రా— లోకము సహింపకున్నది.

వా— ఎందుచే?

రా— ఏదో? ఆలోకమే యెఱుఁగును.

తమ—చిరకాలమునకు లోకనింద.

వా— గీ. ఓ కఠిన! యశమే కద- నీకు నిష్ట
మింతకంటెను నపయశం- బేమి కలదు?
ఆసతికి నేమి యయ్యెనో- యడవియందుఁ
దెలుపు మక్కట! యేమని- తలఁచి తీవు.

సీత— వాసంతీ! నీవే కఠినురాలవు, క్రూరురాలవు నీవేద్చుచు నేద్చువానినిఁ బ్రే
లించుచుంటివి.

తమ—స్నేహంబు విచారంబు నిట్లుమాట్లాడించుచున్నవి.

రా— వాసంతీ! యిచ్చట నాలోచింపఁదగిన దేమున్నది?

గీ. అదరుగర్భభరంబున- నలసతయు భ
యపడునోకయేఁటి లేడికి- నట్లు చూపు
గలుగుజానకిచంద్రికా- కమలనాళ
సమపుమైదీఁగ రక్కసుల్- నములి రక్క!.

సీత— ఆర్యపుత్రా! జీవించియుంటిని.

రా— హా ప్రేయసీ! జానకీ! యెచ్చటనుంటివి?

సీత— అయ్యయ్యో! ఎఱుఁగనివానివలె నార్యపుత్రుండు గొంతెత్తి యేడ్చుచుండెను.

తమ— ఇదిప్పుడు గాఁదగినదియే. అధికదుఃఖవంతులకు దుఃఖహరణంబు సేయఁదగినదియేకదా?

గీ. నిండి నీ రొడ్డు నొరయుచు- నుండఁ దూము
గలుగుట సరస్సునకుఁ బ్రతీ- కార మగును
వగపు పెచ్చిల్లి కలఁగింప- మిగులఁ బెద్ద
యేడుపే ధారణం బగు- హృదయమునకు.

ఎవనికి లోకంబెల్ల విధంబులఁ గష్టదాయకమయ్యెనో యట్టి రామభద్రునకు మఱియును,

ఉ. పూనిక గల్లుచిత్తమున- భూతల మేలఁగ నొప్పఁ బాడియై
జానకిచింత జీవమును- జక్కడుచున్ బువు నెండపోలికన్
దా నెడఁబాయుటన్ విలప- నంపువినోదము పొందరా, దగున్
దాననె యింతకూటట, ప- దంపడి రోదన మిప్డులాభమే.

రా— కష్టము. కష్టము.

చ. కడువగ తాఁ బగల్చు నెదఁ- గాని పగల్పదు రెండుగాఁ గృశం
బొడలు వహించు మోహము న- ప్పావిడనాడదు జీవనంబుఁ గా
ల్చెడు నొడలాంతరానలము- చేయదు బూడిదపాలుగాఁగఁ జీ
ల్చెడు విధి మర్మదేశములఁ- జీఱఁడు జీవితమేమి పాపమో?

ఓ మహాత్ములరగు పౌరజానపదులారా!

ఉ. సీత గృహంబునందు నివ- సించుట గిట్టకపోయె మీకు నా
హేతున గడ్డిపోఁచవలె- నే వని వీడితి వెన్కవంతలే
దే తలఁచిమీను భావముల- వెల్లద్రవింపఁగఁ జేయు నన్ను మీ
రీతలఁజెల్లగా మసలుఁ- డీ విలపింతును మే మరక్షతన్.

తమ— (తనలో) కోపప్రకటనం బతిగభీరముగా నున్నది.

వా— దేవా! గతించిన దానియెడ ధైర్యమవలంబింపుము.
రా— సఖీ! ధైర్యమని యేమిచెప్పెదవు.

గీ. భూతనుజ విడిచినయట్టి- భూతలమున
కిదియ పండ్రెండవది యగు- నేఁడు జరగుఁ
బేరుగూడను బోయిన- తీరున నగు
నైన రాముఁడు జీవంబు- తోన తిరుగు.

సీత— ఆర్యపుత్రుని పలుకులచే మూర్ఛవచ్చుచున్నట్లున్నది.
తమ— బిడ్డా! గీ. ప్రియములును స్నేహాసిక్తముల్ - విరహశోక
భయదములు నగునివి కావు- పలుకులర్మయ
విమలమకరందధారలు- విషముఁగూడి
కురియుచున్నవి నీమీఁదఁ- గోమలాంగి!.

రా— గీ. అడ్డముగ గ్రుచ్చు తప్తశ- ల్యంబుపగిదిఁ
దన్నువు నాటిన సవిషదం- తంబుకరణిఁ
దీవ్రమగుశోకశంకువు- తెగనఱికిన
నెడదసందుల నది సహ్యా- మెట్లు కాదు?.

సీత— నిర్భాగ్యురాల నగునే నిట్లు మఱిమఱియు నార్యపుత్రునకు దుఃఖంబు గ
ల్గించుచుంటిని.
రా— అంతఃకరణంబును మిగుల సణఁచిపెట్టుచున్నను బరిచితవస్తుదర్శనంబున
నాకిప్పుడీ చిత్తసంభ్రమంబు గలుగుచున్నది. ఎట్లన?

చ. తెగఁబడి హృన్మమీఱి చను- దెంచెడు శోకరసంబు వేగమాఁ
పఁగనెది యెద్ది యత్నమగుఁ- బట్టున దానిని దాని నాఁపరా
నిగతిరయంబుగల్గుజల- నిర్ఝరమాసకతామయంపు సే
తుగతిని జీల్చి చీల్చి పయిఁ- దోఁచెడుఁ జిత్తవికార మేదియో.

సీత— ఆఁపరాని దారుణారంభంబు గలుగు నార్యపుత్రుని దుఃఖవేగంబునఁడుర
స్కృతంబగు నిజదుఃఖంబుగల్గి నాహృదయము బద్దలగుచున్నది.

వా—(తనలో) కష్టము. కష్టము. ప్రభువు మిగుల దుఃఖా
మఱియొకచోటు చూపెదను. (ప్రకాశముగా) చిర
నస్థాన భాగంబుల నిప్పుడు చూచి మన్నింపుము.

రా— అట్లే (ఇద్దఱు లేచి నడుచుచున్నారు.)

సీత—ప్రియసఖిచేయు వినోదనోపాయము దుఃఖప్రకా

వా—(సకరుణముగా) దేవా!

ఉ. ఈపొదరింటియందె వసి- యించితివా సఖిరాక
వాపియు గౌతమీ పులిన- మందలి యంచల
పోపికఁజూచి యంత నెటు- లో యిటవచ్చుచు
షోప్రఫునిమాడిక్ భీతినొంద- గుణ నళినీముకుల్

సీత— వాసంతీ! నీవుకఠినురాలవుగదా? హృదయమర్మశల
వృత్తాంతంబుల నార్యపుత్రునకు నాస్మరణనే కలు

రా— చండీ! జానకీ! ఇట్టటుకనఁబడుచుంటివిగాని కరుణి

మ. సుదతీ! నామనంబు బద్ధలగు వి- చ్ఛిన్నగీళ్ళు
నిదిగా నెంచెదఁ గాలుచుంటి నెదలో- నే మంట
ద్ద్రిదినై యంధతమంబునన్ మునుఁగ జా- లెం
యము నేనేమిఁకమందభాగ్యుఁడను మూ- యున్

(అని మూర్ఛి

సీత— అకటకటా! ఆర్యపుత్రుండు మరల మూర్ఛిల్లె.

వా— దేవా! ఊఱడిల్లుము. ఊఱడిల్లుము.

సీత—ఆర్యపుత్రా! నన్నుఁగూర్చి యెల్లరకు మేలొనఁగూ
మునకు జీవనసంశయకారియగు క్రూరదశాపరిపా
గుచున్నది. అయ్యో! చచ్చిపోతిని. (అని మూర్ఛిల్లు

తమ—వత్సా! ఊఱడిల్లుము. ఊఱడిల్లుము. మరల నీపాణి
సంజీవనోపాయము.

వా— ఆహా! ఇప్పటికిని నిట్టూర్పు వుచ్చఁడు, హా! సీతా!
నాథుని బ్రతికింపుము.

సీత— (త్రొట్రుపాటుతో సమీపించి హృదయంబున లలాటంబున స్పృశించుచు
న్నది.

వా— దైవవశమున రామభద్రుండు జీవించెను.

రా— గీ. అంగములనెల్ల నమృతంబు- నలఁదినట్లు
లుండి యీతాఁకు జీవంబు- నొసఁగి మరల
నద్భుతానందమున నన్య- మైన మోహ
దశను గలుగంగఁజేయు నా- తనువునకును.

(ఆనందముతోఁగన్నులుమూసికొని) సఖీ! వాసంతీ! దైవవశమున వర్ధిల్లు
చుంటివి.

వా— ఎట్లు?

రా— ఇంక నితరమేమి? జానకి దొరకినది.

వా— రామభద్రా! ఆమెయెక్కడ?

రా— (స్పర్శసుఖమభినయించి) చూడు మిదిగో యెదుటనే యున్నది.

వా— రామభద్రా! ప్రియసఖీ విపత్తిదుఃఖంబునఁ గాలుచున్న నన్ను మరల మర్మ
ములఁగోయు నతిప్రలాపంబుల నెందులకు దహింపఁ జేసెదవు?

సీత— డాఁటిపోఁదలఁచితిని; కాని, చిరకాలదారుణంబగు సంతాపంబును దేలిక
గాఁజేయు చిరప్రణయాహ్లాదకర శీతలంబగు నార్యపుత్రుని స్పర్శముచే నా
హస్తము వజ్రలేపంబున బిగింపఁబడి నట్లున్నది.

రా— సఖీ! ప్రలాపమెట్లు?

చ॥ పరిణయకాలమం దమృత- పాదుని చల్లనిపాదపఙ్క్తిచేఁ ।
బరిచితమైన కంకణవి- భాసితమేది గృహీతమయ్యె? ॥

సీత— అదియే యిప్పుడుదొరకెను.

రా॰సుం। దరమగు వేలుచేయితన- తౌల్యముగా లవలీలతాంతభా ।
స్వర మగు నాకరాంబుజముఁ- బట్టితి నిప్పుడిదే యదృష్టవశా ॥
(అనిగ్రహించుచున్నాఁడు).

సీత— పతిస్పర్శమోహిత నగు నాకుఁబ్రమాదంబు వాటిల్లె.

రా— సఖీ! ప్రియురాలిస్పర్శముచే నగు సాధ్వసంబున నానంద నిమీలితుఁడ
నై మఱచితిని. ఆ చేయి నీవుగూడఁ బట్టుకొనుము.

వా— కష్టము. నిజముగా నున్మాదమే.

సీత— (తొందరతోఁ జేయియూడఁదీసికొని వెళ్ళుచున్నది.)

రా— హాహా! ప్రమాదము.

గీ॥ కదలు చెమరుచు బలిసిన- కరికరంబు ।
కదలుకరికరమున నుండి- వదలినట్లు ।
దానికరపల్లవంబు స- త్వరితముగను ।
జడత గలనాకరమునుండి- జాఱి పోయె॥

సీత— అక్కటా! యిప్పటికిని మిగులఁ గలఁగుచున్న నాహృదయంబును స్థిరపఱుపఁజాలకుంటిని.

తమ— (సస్నేహకౌతుకస్మితముగాఁజూచి)

గీ॥ పతి తనుస్పర్శసుఖమున- జాల చెమట ।
గగురుపాటును గంపంబు- గలదియగుచు ।
గాలిఁ గదలుచు నీటిచు- క్కలను దడిసి ।
మొగ్గ దొడిగెడుకడిమినిఁ- బోలుచుండె॥

సీత— (తనలో) హృదయంబు పరవశంబగుటఁ దమసచే సిగ్గుపెట్టఁబడితిని. ఈమె యేమనితలఁచుచున్నదో.

రా— (అంతటఁజూచి) హా! ఎట్లు? సీతలేదే. నిర్దయా! వైదేహీ!

సీత— నిర్దయురాలనే. ఇట్లు నిన్నుఁజూచుచు జీవించుచుంటిని.

రా— దేవీ! యెచ్చటనుంటివి? అనుగ్రహింపుము. ఇట్టి దశలో నున్న నన్ను విడిచి వెళ్ళుట తగదు.

సీత— ఆర్యపుత్రా! నీమాట వ్యతిరేకముగా నున్నది.

వా— దేవా! విచారపడకుము. లోకోత్తరంబగు నిజధైర్యంబున నతిదుఃఖితంబగు చిత్తంబును శాంతిపఱుపుము. నాప్రియసఖి యెట్లిక్కడకు వచ్చును?

రా— నిజముగా లేదు. ఉండినయెడల వాసంతియైనఁ జూడదా? ఇది స్వప్నమా? నేను నిద్రించలేదే. రామునకు నిద్ర యెక్కడిది? అన్నివిధముల బలవంతంబు ననేకవారకల్పితంబు నగు భ్రమయే నన్నత్యంత మనుసరించుచున్నది.

సీత— కఠినురాలనగు నే నార్యపుత్రుని మోస పెట్టితిని.

వా— దేవా! చూడుము, చూడుము.

చ॥ కనుమిదె యాజటాయువు తె- గంబడఁగొట్టిన నిర్జరారిదా।
నినుపరథంబు భూతముఖ- మీఖరసంతతి యస్థిశేష మ।
య్యె నిపిమే ఖడ్గకృత్తవిహ- గేశపతత్త్రము లాఖిలుండు సీ।
తను గొని మింటికేగనిటు- తా మెఱుఁగొప్ప ఘనంబుకైవడిన్ ॥

సీత—(భయముతో) ఆర్యపుత్రా! పూజ్యుఁడగు జటాయువు చంపఁబడుచుండె.
నేను నపహరింపఁబడుచుంటిని. కాపాడుము, కాపాడుము.

రా—(వేగముతోలేచి) ఓరిపాపీ! తాతప్రాణసీతాపహారీ! ఉండుముండుము.

వా— దేవా! రాక్షసకుల ప్రళయకాలధూమకేతూ! నీకిప్పటికిని గోపవిషయమా?

సీత—ఆహా! భ్రాంతిగదా?

రా— ఇదెదో విపర్యాసము వచ్చినది.

చ॥ తనర నుపాయసంపద స- తంబువినోద మొసంగువీరమ।
ర్దనముల లోక మద్భుతప- దంబుగఁ జేయుచుఁ దొంటినాప్రియాం।
గనవిరహంబు తోఁచె రిపు- ఘాతముదాఁకను మిన్నకే సహిం।
ప నయినయీవియోగమె య- పారము క్రూరము నొచునేఁచెడిన్॥

సీత—పూర్వవిరహంబున గౌరవింపఁబడితిని. అపార మని యిపుడు చెప్పుటచే ని
రాశురాల నయితిని.

రా—అకటకటా!

మ॥ హరిరాజప్రణయంబు వానరులవీ- ర్యం బంజనాపుత్రస।
త్వరయానం బెట జాంబవంతుమతియున్- వ్యర్థంబులో మార్గమొం।
దరయం జాలడొ? విశ్వకర్మజ నలుం- డా లక్ష్మణాస్త్రాధిగో।
చరముంగాని తలంబునం దెచట నో- సాధ్వీమణీ! యుంటివే ॥

సీత—పూర్వవిరహమును బహుమానించుచుండె.

రా— వాసంతీ! రామదర్శనమిప్పుడు మిత్రజనంబునకు దుఃఖకరమేయగును.
ఎంతసేపు నిన్నేడిపింతును. నాప్రయాణంబు నంగీకరింపుము.

సీత—(సవిచారముగాఁ దమసను గౌఁగిలించి) హా భగవతీ! యార్యపుత్రుండు
వెడలుచుండె.

తమ—బిడ్డా! ఊఁడిల్లుము, ఊఁడిల్లుము. మనమును జిరంజీవులగు కుశలవులకు ద్వాదశ వత్సరపూర్తి కల్యాణంబుఁ గావింప భాగీరథీ పాదాంతికంబున కుఁబోవుదము,

సీత—అమ్మా! అనుగ్రహింపుము. క్షణకాలమైన దుర్లభదర్శనుం డగునార్యునిఁ జూచెదను.

రా—నాకిప్పుడశ్వమేధసహధర్మచారిణిగలదు.

సీత—(సాక్షేపముగా) ఆర్యపుత్త్రకా! యెవతె?

వా—అకటా! పెండ్లియయిన దా?

రా—లేదు. లేదు. బంగారపు సీతాప్రతిమ.

సీత—(కన్నీటితో) దేవా! నీవిప్పుడార్యపుత్రుండవైతివి. ఆహా! నాపరిత్యాగశల్యంబు నిప్పుడార్యపుత్రుం డూడఁబెఱికెను.

రా—కన్నీరుగ్రమ్మ నా నేత్రంబుల కచ్చటనే యానందంబు గలిగించెదను.

సీత—ఎవతె నార్యపుత్రుండు బహుమానించునో యెవతె యార్యపుత్రుని సంతోషపెట్టునో యట్టి యామె ధన్యురాలు. జీవలోకంబున కాశ బంధనంబగునుగదా?

తమ—(సస్మితస్నేహాస్రముగాఁ గౌఁగిలించి) వత్సా! యిట్లు నిన్ను నీవు పొగడుకొనుచుంటివి.

సీత—(సిగ్గుతో) భగవతి పరిహాసము చేయుచున్నది.

వా—మాకీసమాగమంబు మహాప్రసాదంబు. కార్యహాని కాకుండఁగ శమనప్రయత్నంబు గావింపుము.

రా—అట్లగుఁగాక.

సీత—వాసంతి నాకిప్పుడు ప్రతికూలురాలయినది.

తమ—బాలా! రమ్ము పోవుదము.

సీత—మంచిది.

తమ—నీవెట్లువచ్చెదవు?

గీ॥ ఆసచేఁ బోడవయి ప్రియు- నందు నాటి ।
కొనిన నీచూడ్కి-కూడిక- మనసుమర్మ ।
ములను గోయుటఁబోలిన- మోటయత్న ।
ములను మర్ల్చించుచుంటివి- మోహనాంగి! ॥

సీత— ఉత్తమజన దర్శనీయంబు లగు నార్యపుత్ర చరణకమలంబులకు నమస్కార
ము. (అని మూర్ఛిల్లె.)

తమ—అమ్మా! ఊఱడిల్లుము, ఊఱడిల్లుము.

సీత—(ఊఱడిల్లి) మేఘాంతరంబునఁ బూర్ణచంద్రదర్శన మెంతసేపు?

తమ—ఆహా! సంఘటనము?

గీ॥ కరుణరసమొకఁడె వేఱు- కారణములఁ ।
జెందును వివర్తములవేఱు- చెంది చెంది ।
నీరమొకఁటియే బిందునికర భంగ ।
బుద్బుదావర్తవికృతులఁ- బొందినట్లు ॥

దా— విమానరాజా! యిట్టిటు.


(అందఱు లేచుచున్నారు.)

తమసా వాసంతులు—(సీతారాములఁగూర్చి క్రమముగా)

గీ॥ వసుధ గంగయు వేదప్ర- వక్తముఖ్య ।
గోత్రకర్త యరుంధతిఁ- గూడు నావ ।
సిద్ధమునియును మముఁబోటి- చెలులఁగూడి ।
నీకు భద్రంబునొసఁగుత- నిత్యముగను ॥

(అని యందఱు నిష్క్రమించిరి.)

ఇతి తృతీయాంకము.



శ్రీరస్తు.

ఉత్తరరామచరితనాటకము.

చతుర్థాఙ్కము.

(అటుతరువాత నిద్దఱుతాపసులు ప్రవేశించుచున్నారు.)

ఒకఁడు—సౌధాతకీ! ఇప్పుడేతెంచిన యతిథిజనంబుగల ప్రాచేతసాశ్రమంబు నధికారంభ రమణీయత్వంబుఁ జూడుము.

మ॥ కను నేఁ డీనినలేడి త్రాగివిడువం- గా వేఁడియుఁ దీపి రొ
ప్పిన యానివ్వరికూటిగంజిని మహా- ప్తిన్ ద్రాగుచుండెన్ దపో
వనసారంగము రేఁగుపండ్లు సగమె- ప్పన్ వండుశాకంబు వా
సనవచ్చెన్ ఘృతసిక్తభక్తవిసర- త్సౌరభ్యముం గూడుచున్॥

సౌధా—దాండాయనా! అనధ్యయన కారణు లగునీమసలిగడ్డముల వారు పలువిధంబుల సుఖముగా వచ్చిరి.

దాం—(నవ్వి) పెద్దలఁజూచి సంతసించుటకు నీకపూర్వకారణము దొరకినది.

సౌ—(నవ్వుచు) ఇప్పుడే యెవఁడో యతిథి స్త్రీజనంబుఁగూడఁ దీసికొని యేతెంచినాఁడితని పేరేమి?

దాం—పరిహాసము చాలింపుము. ఋశ్యశృఙ్గాశ్రమంబునుండి యరుంధతినిఁ బురస్కరించుకొని మహారాజ దశరథ ధర్మపత్నులఁ దీసికొనివచ్చిన యాతండు భగవంతుండగు వసిష్ఠుఁడు. నీవిట్లు ప్రేలెదవేమి?

సౌ—ఊ! వసిష్ఠుఁడా?

దాం—ఔను.

సౌ—నేను బెద్దపులియేదో వచ్చిన దనుకొంటిని.

దాం—ఏమంటివి?

సౌ—పాపము. ఇతఁడు రాఁగానే పుల్లావుపెయ్యను మడమడ మనిపించిరి.

దాం—"సమాంసంబు మధుపర్కంబ" ను ధర్మశాస్త్రంబును దలంచుచు గృహమేధులు శ్రోత్రియుండగు నభ్యాగతునకు వత్సతరినిఁగాని మహోక్షంబును

గాని వండిపెట్టైదరు. ఆధర్మమును ధన్యమునుగా సూత్రకారులు చెప్పు చున్నారు.

స్వా— దొరకితివిరా.

దాం—ఎట్లు?

స్వా— వసిష్ఠ మిత్రులువచ్చుటకు ముందుగా నిప్పుడేవచ్చిన రాజర్షియగు జనకునకు వాల్మీకి దధిమధువులచేతనే మధుపర్కంబు నిర్వర్తించె. వత్సతరిని ముట్టు కొనలేదు.

దాం—మాంసమును విడిచినవారి కిట్టి కల్పంబును గొందఱు చెప్పుచున్నారు. పూజ్యుండగు జనకమహర్షి మాంసపరిత్యాగి.

స్వా— ఎందుచే?

దాం—సీతాదేవికి సంభవించిన యట్టి దైవదుర్విపాకమును విని వానప్రస్థుండై చంద్రద్వీప తపోవనంబునఁ దపంబొనరించు నితనికిట్లే కొన్ని సంవత్సరము లువెళ్ళినవి.

స్వా— అప్పుటనుండి యెందులకు వచ్చినాఁడు?

దాం—ప్రియస్నేహితుఁడగు వాల్మీకినిఁ జూచుటకు.

స్వా— ఇప్పుడు వియ్యపురాం డ్రితనిఁజూచిరేమో తెలియలేదు.

దాం—స్వయముగావచ్చి యాదరంబున నితని సందర్శింపుమని కౌసల్యాదేవికిఁజె ప్పుటకు వసిష్ఠమహర్షి యిప్పుడే యరుంధతినిఁ బంపెను.

స్వా— ఈ ముసలిహారందఱు పరస్పరము గలిసికొనినట్లుగా మనముగూడ బ్రహ్మ చారులంగూడి యనధ్యయనమహోత్సవంబు నాటలతో వెళ్ళఁబుచ్చెదను. ఇప్పుడు జనకుఁడెక్కడనుండె?

దాం—వాల్మీకి వసిష్ఠులసేవించి వచ్చి యాశ్రమము వెలుపలి చెట్టుమొదటఁగూర్చుం డెను.

క॥ చిరముగ మది దరికొను కూఁ
తురు విరహముచేత నైన- దుఃఖంబున నాం
తర వృద్ధవహ్ని జీర్ణిత
ధరణీజముపోల్కి- నితఁడు- తపియింపఁబడుఁ ॥

(అని నిష్క్రమించిరి.)

ఇది విష్కంభము.

(పిదప జనకుఁడు ప్రవేశించుచున్నాఁడు.)

జ—మ॥ దురితంబెయ్యది బిడ్డకయ్యెను మహా- దుఃఖాకరంబై మనం
బు రణంబట్టులు వేఁచు దాన జననం- బుంబొందె వేగ ని
తరధారావహమై చిరంబుగ నవీ- నంబట్టులో కినర- నా।
కరణంబుల్ పదునైన అంపముగతిన్- ఖండించుచున్ బోము-

ఈ దురాసదంబగు దుఃఖంబునను ముసలితనము చేతను జేయరాని కృ
చాంద్రాయణాది వ్రతంబులాచరించి శరీర ధాతువుల నెండించుకొనిన నా ప
దేహ మవలంబన శూన్యంబయ్యు నిప్పటికిని నశింపక యున్నది. ఎవ్వ రాత్మఘ
కు లగుదురో వారికంథతామిస్రంబు లగున సూర్యనామలోకంబులు విధింపఁబడి
న్నవి. మునీశ్వరులిట్లే తలంచుచున్నారు.

క॥ నరులెవరు బలాత్కారపు।
మరణముపాలై తమంత- మడియుదురో తమో ।
భరితము లసూర్యనామక ।
నరకభువనములకు వారు- నడచెద రనుచున్ ॥

పెక్కేండ్లు గడచినను మాటిమాటికి నెడదెగని విచారంబున విశదప్రకా
బుగలిగి క్రొత్తదివలె నాదుఃఖసంవేగము శాంతింపకున్నది. ఓతల్లీ! దేవయజన
భవా! సీతా! నీజననఫలం బిట్టిది. సిగ్గుచే యథేచ్ఛముగా నేడ్చుటకును వలనొ
న్నది. హా! పుత్రీ!

చ॥ అనియతమౌచు దుఃఖమును- హాసము వచ్చుచునుండఁ గొన్ని క్రొ
న్ననలనుబోలు పాలరద- నంబులురంజిలఁ దొట్రుపాటుచే।
త నెఱుఁగరాని మంజుల ప- దంబుల వాక్కొను నీదు సారసం।
బు నెనయు చిన్ననాఁటి మొగ- మున్ మది నెంచెదఁ గూఁతుకూఁతు-

భగవతీ! వసుమతీ! నిజముగా నీవు కఠినురాలవు.

మ॥ కనినా వెవ్వతె వాణి విద్యవలె వే- డ్కన్ ? దేని మాహాత్మ్యమున్।
గనినారో? మును లీవరుంధతియు గం- గాపావకుల్ భాస్కరుఁ
డును దా రాఘవవంశముఖ్యుఁడు గురుం- డున్, శుద్ధయౌనట్టి నీ
తనయన్ జెందిన దుఃఖమెట్లు కఠినా- త్మా! చూచి సైరించితే ॥

(తెరలో) తల్లులారా! ఇట్టిటు.

జన—ఓహో! కంచుకిదర్శితమార్గయగు నీమె యరుంధతి. ఈ మహాదేవియో

(ఆలోచించి చూచి)

అక్కటా! యెట్లు? ఈమె మహారాజ దశరథధర్మపత్నియు నాప్రియసఖియు నగు కౌసల్య—ఈమె యీమెయని యెవఁడానవాలుపట్టఁగలఁడు?

ఉ॥ ఈమె వసించెడుఁగా దశర- థేంద్రగృహంబున లక్ష్మిసాటిగాఁ
గా మను లక్ష్మియే నిజము- గా నుపమానపదంబదేల? హా
యేమియొకాని దైవవిధి- నిప్పుడు దుఃఖవికారమైన యే
దో మఱియొక్క భూతముగ- నుండెను సృష్టివిపాకమెట్టిదో॥

గీ॥ మున్ను చూడంగ నీదేవి- మూర్తిమంతో
దగుమహోత్సవ మట్లు నా- కగుచునుండు
నామె దర్శన మిప్పుడ- త్యంతముగ న
సహ్యమగుఁ బుండుపై నుప్పు- చల్లినట్లు॥

(పిదప నరుంధతి, కౌసల్య, కంచుకి, ప్రవేశించుచున్నారు.)

అరుం—స్వయముగా వెడలి జనకుని బలుకరింపఁదగునని మీ కులగురువాజ్ఞాపించి యందులకై నన్ను నీకడ కంపెను. కావున మాటిమాటికీ సంశయమేల?

కం— మనస్సు ధైర్యపఱచికొని వసిష్ఠునియానతి నొనరింపుమని విన్నవించుచున్నాను.

కౌస—ఇట్టిసమయంబున మిథిలేశుఁడు చూడఁదగినవాఁడని నొక్కపరి మహాదుఃఖములవతరించుచున్నవి. కావున జాఱిపోయిన మూలబంధముగల హృదయము నిలుపుకొనుటకుఁ జాలకుంటిని.

అరుం—ఇందు సందియమేమి?

గీ॥ జనులకుఁ బాంధవవియోగ- జనితములగు
దుఃఖములు సతతంబుగఁ- దోరఁగుచున్న
నధికమిత్రుఁడు కన్పడి నప్పుడవ్వి
హెచ్చి వేనాఁగులఁ బ్రవ- హించుచుండు॥

కౌస—అడవిపాలలయిన నాయనుంగుఁగోడలితండ్రియు రాజర్షియు నగు జనకునకు నా మొగమెట్లు చూపుదును?

అరు—క॥ ఘన యాజ్ఞవల్క్యముని యొ
వ్వని కుపదేశించె బ్రహ్మ- పారాయణ మా
జనకకులోద్వహుఁ డగు నీ
జనకుఁడె మీపొగడఁదగిన- సంబంధియగున్॥

కౌస—ఆమహారాజునకుఁ బ్రాణమిత్రుండును గోడలికిఁదండ్రియు నగు నా సీరధ్వజుండితండె.

అక్కటా! యా నిర్విచారదినంబులు తలఁపునకు వచ్చుచున్నవి. హా! దేవా! యిదంతయు శూన్యంబ.

జన—భగవతీ! యరుంధతీ! సీరధ్వజుండు నమస్కరించుచున్నాఁడు.

మ॥ అతఁడాయొజ్జలయొజ్జ పావనమహా- వ్యాసక్తుఁడైయున్న నీ
పతి యేదేవతచేతఁ బావనుఁడ నా- భావించెనో? క్రింద నా
ని తలల్ మ్రొక్కెడ ముజ్జగంబులకుఁ బు- న్నెంబిచ్చుదానిన్ జగ
న్నుతపాదాంబుజ దేవి నా భగవతిన్- బ్రాభాతసంధ్యోపమన్॥

అరుం—అక్షరం బగుజ్యోతిస్సు వెలుఁగుఁగాత. రజఃపరుండగు దేవుండు నిన్నుఁ బవిత్రునిఁ జేయును గాత.

జన—భగవతీ! యీ మహారాజుగారి తల్లి కారోగ్యమా?

కం— అతినిష్ఠురముగా నిందింపఁబడితిమి. రాజర్షీ! యీకోపంబున నే చిరకాలము క్రిందట రామభద్రుని దర్శనంబు విడిచి మిగులవగచుచున్న దేవిని దుఃఖపెట్ట నర్హుండవు కావు. పౌరులెల్లెడఁ గింవదంతిగలిగియుండుట రామభద్రునకు గొప్పదైవదుర్యోగము సంభవించినది. నీచమతు లగ్నిశుద్ధిని విశ్వసింపమి నతండు దారుణకర్మ మొనరించెను.

జన—(సరోషముగా) మావంశమందుఁ బుట్టినవారి పరిశోధనంబున నగ్నిశుద్ధియెట్టిది? అయ్యో! రామభద్ర పరిభూతులమయ్యనిట్లు పలుకు జనంబున మరల నిందింపఁబడితిమి,

అరుం—(నిశ్శ్వసించి) ఔను నిజమే, "అగ్నియగ్ని" యనునక్షరంబులు జానకింగూర్చి మిక్కిలి తేలికవి. "సీత" యనుటయే చాలును. హా వత్సా!

చ. నిసుఁగవో శిష్యవో యెదియొ- నీ వగు నట్లది యుండు నాకు నీ।
యసమవిశుద్ధి నీయెడల- నచ్చపుభక్తినిదుర్వధూత్వమో।
పసితనమో యగున్ జగతి- వంద్యవుగా గుణులందు సద్గుణా।
ళిసదనమౌను బూజకటు- లింగవయస్సులు గావు జానకీ! ॥

కౌస—దుఃఖములు మొదలు పెలుకుచున్నట్లున్నవి. (అనిమూర్ఛిల్లుచున్నది.)

జన—అకటా! యేమిది?

అరుం—రాజర్షీ! యింతకంటె నేమున్నది.

ఉ. ఆ నృపుఁడా సువాసరము- లా సుఖ మాపసిబిడ్డలంతయున్।
ధ్యానము మీఱవచ్చినది- యాప్తసఖుండవు నీవు కన్పడన్।
దాన విమూఢ యయ్యె సఖి- దైవవిపాకమున న్నిజంబుగా।
సూనముకంటె మెత్తనిది- సూ ననఁబోఁడులచిత్తమెత్తఱేన్ ॥

జన—పెద్దకాలంబునకుఁ గనఁబడిన నాప్రియస్నేహితుని ప్రియధర్మపత్నిని శత్రువువలెఁ జూచు నే నన్నివిధముల ఘాతుకుఁడ నైతిని.

మ. అతఁడే నాప్రియమిత్రుఁడుత్తముఁడు వి- ఖ్యాంకుండు చిత్తంబు జీ।
వితసాఫల్యము నొంద మీయెడలు భా- వింపంగ జీవంబు నీ।
యితరంబేది ప్రియంబ దేయతఁడు భూ- మీంద్రుండు రారాజు శ్రీ।
హితుఁ డాపఙ్క్తిరథుండు పుణ్యనిధి నా- కింకేమి గాఁ డెన్నఁగన్ ॥

కష్టము. కష్టము. ఈమెయే యాకౌసల్య.

చ. ఇరువురు వేఱుగాఁ బతియు- నీసతియుం దముగుప్తభాషణా।
దరకలహంబు నొండొరుల- తప్పునుఁ జెప్పుచునుండ్రు నాకు నా।
యిరువురకిన్ర- యేని ముద- మేని పదంపడి నాయధీన మా।
స్మరణము చాలుఁజాలు మది- మండుచునుండెను దానిఁదల్పఁగన్ ॥

అరుం—కటకటా! చాలసేపునుండి యాగిన నిట్టూర్పు గలుగు నీమె హృదయంబు కొట్టుకొనుచున్నది.

జన—హా! స్నేహితురాలా! (కమండలూదకమునఁ దడుపుచున్నాఁడు.)

కం— గీ. ముందుగా విధి చెలికానిఁ- బోలి ముఖ్య।
మైన సుఖమిచ్చు నానుకూ- ల్యంబుఁ జూపి।
యంత నసహాయమున దారు- ణాత్ముఁడగుచు।
మరలి కలిగించు దుఃఖంబు- మానసమున ॥

కౌస— (నిట్టూర్పుపుచ్చి) హా వత్సా! జానకీ! యెచ్చట నుంటివి? నవవివాహశోభఁ జెంది వికిదమ్మిఁబోలి యందంబగు నీమోముఁ దలఁచుచుంటిని. శరచ్చంద్ర చంద్రికాసుందరాంగీ! రమ్ము, మరల నాతోడ నలంకరింపుము. "ఈజనక సుత రఘుకులమహత్తరులకుఁ గోడలు, మనకో కూఁతురే" యని యా మహారాజు సర్వదా చెప్పుచుండును.

కం— ఔను. దేవిచెప్పినట్లే.

గీ. ఐదుగురిఁగన్నవాఁడైన- నావిభునకు।
నతిశయంబుగ నగు రాముఁడనుఁగుఁగొడుకు।
అట్లె నలువురుకోడండ్ర- యందుసీత।
వలెను గూరిమికోడ లె- వ్వతెయుఁ గాదు ॥

జన— హా ప్రియసఖా! మహారాజదశరథా! ఇట్లన్నివిధముల మనస్సునాటిన నిన్నెట్లు మఱచెదను?

ఉ. కన్నియ తల్లిదండ్రు లతి- గౌరవమల్లు ననుంగుఁజుట్టలం।
దెన్నుచునుండ్రు చుట్టెటిక- మెచ్చ నహో యది సీవొనర్చునా।
మన్ననఁ దల్లక్రిందగు స- మాగమబీజము నట్టిపూజ్యుని।
న్నెన్నిహరించెఁ గాల మిసి- యీబ్రతుకేటికిఁ బాపభూమిలో ॥

కౌస— మైథిలీ! యేమిచేయుదును? దృఢవజ్రలేపంబున బిగిసినట్లు నా పాడుజీవనము నిర్భాగ్యురాలనగు నన్ను విడువకున్నది.

అరుం— రాణీ! యూఱడిల్లుము. నడుమనడుమ బాష్పవిశ్రాంతిచేయఁదగినదియే. ఇదిగాక "కాఁదగినదట్లయ్యెను. ఇఁకఁ గల్యాణోదర్కము గాఁగల" దని ఋశ్యశృఙ్గాశ్రమమున మీ కులగురుఁడేమిచెప్పెనో. దానిఁ దలంపకుంటివా యేమి?

కౌస— అతిక్రాంతమనోరథురాల నగునాకిదెట్లు?

అరుం—రాజపత్నీ! అట్లేని యీవాక్య మసత్యమని తలఁచుచుంటివా? అట్లాలోచింపఁదగదు.

గీ. సంశయము గూడ నాత్మవి- జ్ఞానులైన।
బ్రాహ్మణులవాక్యములయందు- భద్రలక్ష్మి।
వారిపలుకుల నివసించు- వారు పలుకఁ।
గడఁగ రర్థంబులేని వా- క్యంబు లెపుడు॥

(తెరలోఁగలకలము) అందఱు వినుచున్నారు.)

జన—శిష్టానధ్యయనంబగుట ననర్గళంబుగ నాడుచుండు బ్రహ్మచారులకలకలంబిది.

కౌస—బాల్యము సులభసౌఖ్యమగును. (చూచి) ఆహా! ఈ బాలురనడుమనుండి యొకచిన్నవాఁడు రామచంద్రుని చిన్ననాఁటిశోభను గూడు సుకుమారావయవంబుల మనకన్నులకుఁ జల్లగాఁ గన్పట్టుచుండె నెవఁడితండు?

అరుం—(తనలో) భాగీరథి చెప్పిన రహస్యకర్ణామృతంబిదియ. కాని యీయుష్మంతులగు కుశలవులలో నితఁడెవఁడో యెఱుఁగను. (ప్రకాశముగా)

చ. కువలయనీలమూర్తి తమిఁ- గొల్పెడు నాజునపాలవాఁడితం।
డెవఁడో యలంకరించుచు ము- నీశకుమారుల నాత్మకాంతిఁ జి।
న్నవయసు వెండి సొంపు రఘు- నందనుపోలికిఁ జూపుదాఁకి క।
న్గవ కమృతాంజనం బిడును- నాకు సుఖంబుగ సత్వరంబుగన్॥

కం—నిశ్చయముగా నీబాలుఁడు క్షత్రియబ్రహ్మచారియని తలఁచెదను.

జన—సత్యము సత్యము.

మ. తుదలంగూడిన కంకపత్రములతోఁ- దూణంబులిర్వంకలం।
దొడవుల్ భస్మపవిత్రపుండ్ర మగుఱొ- మ్మొందన్ మృగత్వక్కుపై।
శదనారీరశనానిబద్ధ మగుఁ గా- షాయాంబరం బొక్కచే।
తఁ దగున్ గార్ముక మక్షమాల పెఱచే- తన్ బిప్పలీదండమున్॥

భగవతీ! యరుంధతీ! వీఁడెవరివాఁడని కనుఁగొంటివి.

అరుం—మేమిప్పుడే వచ్చితిమి.

జన—ఆర్యగృష్టీ! మిక్కిలివేడుకగానున్నది. నీవు వెళ్ళివాల్మీకిమహర్షి నడిగిరమ్మా.

ఎవరో పెద్దమనిష్యుఁ జూడఁ దలంచుచున్నారని యబ్బాలునితోఁ గూడఁ జెప్పుము.

కం—చిత్రము చిత్రము. (అని వెడలెను.)

కౌస—మీరేమియాలోచించితిరి? ఇట్లు చెప్పిన వచ్చునా? రాఁడా?

జన—ఇట్టి లోకోత్తరనిర్మాణంబునకు సత్త్వవర్తము వేఱగునా?

కౌస—కంచుకివచనంబు సవినయంబుగ విని తనతోడిబాలురవిడిచి యా కుమారుం డిటు మొగముద్రిప్పి వచ్చుచుండెను.

జన—(చాలసేపుచూచి) ఇదేమోయద్భుతము.

చ. అనయము నేర్పరుల్ గనున- దజ్ఞు లెఱుంగఁగరాని దింకఁదా।
వినయముచేతఁ జల్లనిది- పిన్నతనంబున నున్నదైన దీ।
తనినుహిమప్రకర్ష మతి- దారుణమోహనిబద్ధమైననా।
మనమును నూదిరాయి వడి- మైనినుముంబలెలాగుచుండెడిన్ ॥

లవుఁడు—(ప్రవేశించి) వయఃక్రమంబు నెఱుంగక పూజ్యులగు వీరికెట్లు నమస్కరింతును? (ఆలోచించి) ఇది విపరీతముగాని పద్ధతియని పెద్దలుచెప్పుదురు. (సవినయముగాడాసి) మీ యందఱకిదె లవుని నమస్కారపరంపర.

అరుం—జన—ఆయుష్మంతుఁడవు గమ్ము.

కౌస—నాయనా! చిరంజీవివి కమ్ము

అరుం—వత్సా! రమ్ము (అని లవునిఁదొడమీఁదఁబెట్టుకొని) దైవవశమున నాయంకమే కాదు మనోరథంబును నిండినది

కౌస—తండ్రీ! యిటుకూడరమ్ము (అని యుత్సంగముపై గ్రహించి) ఆహా! కొంచెము వికసించిన నల్లకలువగాంతిఁబోలి ప్రకాశించు దేహంబునసే కాదు, వస్త్రకేసరములు దినుటఁ గషాయవర్ణం బగుకంఠంబు గలుగు రాయంచ కూఁతఁ బోలి కంచువలె మ్రోగు దీర్ఘస్వరంబునను రామభద్రు ననుసరించుచున్నాఁడు. కమలపత్రమృదులం బగుశరీరస్పర్శంబు నట్టిదే. నాయనా! నీ మొగముఁజూచెదను (గడ్డమెత్తిచూచి సాభిప్రాయముగాఁ గన్నీటితో) రాజర్షీ! చూడవా మేమి? పరిశీలింప నీతని మొగము కోడలి మొగముతోఁగూడ సంవాదము చేయుచున్నది.

జన—అమ్మా! చూచుచుంటిని.

కౌస — అకటా! వెల్లిరియె త్తినట్లు నాహృదయము పలువిధములఁ బరితపించు
చున్నది.

జన.మ. అనుగుంగూతురు చాయ రాముని తా- నచ్చొత్తినట్లుండె నీ।
తనియం దామృతవాణి యామొడలు సౌం- దర్యంబుఁదోఁబుట్టు నా
వినయం బా యనుభావ మయ్యెవియ దే- వీ! హా సతీరత్నమా!
తనయా! చంచలమౌచు నామనము సం- ధావించు వేదారులన్ ॥

కౌస — అబ్బాయీ! నీకుఁదల్లియున్నదా? ఎప్పుడైన మీయమ్మనుదలఁచుచుందువా?

లవు — లేదు. లేదు.

కౌస — అట్లయిన నీవెవరివాఁడవు?

లవు — సుప్రసిద్ధుఁడగు ప్రాచేతసుని వాఁడను.

కౌస — తండ్రీ! చెప్పవలసిన దానినిఁ జెప్పుము.

లవు — నే నింతయే యెఱుఁగుదును.

(తెరలో) ఓసైనికులారా! బాలుండగు చంద్రకేతుఁడాజ్ఞాపించుచున్నాఁడు.
ఎవ్వరు నాశ్రమసమీపప్రదేశముల నాక్రమింపవలదు.

అరుం — జన — మేధ్యాశ్వప్రసంగమున వచ్చిన చంద్రకేతువు చూడఁదగినవాఁడ
గుట నేఁడు సుదినము.

కౌస — చిన్నిలక్ష్మణునిపుత్రుఁ డాజ్ఞాపించుచున్నాఁడను నక్షరంబు లమృతబిం
దు సుందరములై వినఁబడుచున్నవి.

లవు — ఆర్యా! చంద్రకేతు వెవఁడు?

జన — దాశరథు లగు రామలక్ష్మణుల నెఱుఁగుదువా?

లవు — రామాయణకథాపురుషులు వీరేకదా?

జన — ఔను.

లవు — అట్లయిన నెందుల కెఱుఁగను.

జన — ఈ చంద్రకేతు వాలక్ష్మణుని కొడుకు.

లవు — ఊర్మిళాపుత్రుఁడా? అట్లయిన మైథిలుఁ డగు రాజర్షికి దౌహిత్రుఁడు.

అరుం — బాలుండు కథాప్రావీణ్యమును బ్రకటించెను.

జన — (ఆలోచించి) నీవీకథ నెఱిఁగితి వట్లయినఁ జెప్పుము. చూచెదము. ఆదశరథ
పుత్రుల కేయేభార్యలయం దెందఱేయే పేర్లు గలవారుదయించిరి.

లవు — ఈకథావిభాగము మాకుఁగాని యితరులకుఁగాని శ్రుతపూర్వము గాదు.

జన — కవివరుఁడు చెప్పలేదా?

లవ — చెప్పెనుగాని వివరింపలేదు. ఆమహర్షి దానిలో నేకదేశమును సరసాభినేయ ప్రబంధముగా రచించి తనచేతితో వ్రాసిన యాపుస్తకమును దౌర్యత్రిక సూత్రధారుఁ డగుభరతునకుఁ బంపెను.

జన — ఎందులకు?

లవ — అతఁ డచ్చరలచేఁ బ్రయోగింపఁజేయఁగలఁడని.

జన — మాకిదంతయు నభిప్రాయగర్భితముగా నున్నది.

లవ — ఈవిషయమున మాగురువున్న కధికాసక్తిగలదు ఏమనఁ గొందఱు శిష్యులచేతి కాపుస్తకము నిచ్చి పంపుచు వారితోఁగూడ ధనుష్పాణియగు మా భ్రాతను దప్పులు దిద్దుటకై పంపెను.

కౌస — నీకు భ్రాత గలఁడా?

లవ — ఆర్యుఁడగు కుశుఁడు గలఁడు.

కౌస — నీకంటెఁ బెద్దవాఁడని తోఁచుచున్నది.

లవ — ఔను. ప్రసవానుక్రమంబున నతఁడు పెద్ద.

జన — మీరు కవలపిల్లలాయేమి?

లవ — అవును.

జన — బాలా! కథాప్రపంచ మెంతవఱ కెఱిఁగితివో చెప్పుము.

లవ — "అసత్యంబగు పౌరాపవాదంబునఁ దవ్వరపడిన రాజుచే విడువఁబడినయొకర్తుకయు నాసన్నప్రసవవేదనయు నగు సీతాదేవిని గహనంబున విడిచి లక్ష్మణుండు వెళ్ళెను" అని నంతవఱకు.

కౌస — హా సీతా! సుందరముఖీ! నీకుసుమసమశరీరమున కీదైవవంచన మెట్లు సంభవించినది?

జన — హా కుమారీ!

చ. పరిభవ ముగ్రకాననని- వాసము నట్టి ప్రసూతివేదనన్ ।
బొరసిననీవు దుష్టమృగ- ముల్ ఖలులున్ జరియింపఁజుట్టు న ।
ల్దెగువులలో భయంపడి మ- దిన్ బలుసారులు నన్ను "నాయనా!
శరణ" నుచుం దలంచితివి- సందియ మెంచులకుం దనూభవా! ॥

లవ — ఆర్యురాలా! మీరెవరు?

అరుం — ఈమె కౌసల్య, ఇతఁడు జనకుఁడు.

లవు — (సబహుమాన ఖేద కౌతుకముగాఁ జూచుచున్నాఁడు.)

జన — ఆహా! దురాత్ములగు పౌరుల నిర్దయత్వ మేమి! [illegible]
మేమి?

శా. ఈవజ్రాయుధ ఘోరదుఃఖపతనం- బీక్షించు నాకి[illegible]
పై వర్ధిల్లఁగ వింట శాపముననో- ప్రాప్తించెఁ [illegible] ॥

కౌస — (భయముతో) భగవతీ! కాపాడుము. [illegible]
జేయుము.

లవు — గీ. అతిపరాభూతులైనను- మహాత్ములకును
దెలియఁగా నిదె కోపప్ర- దీపకరణము ॥

అరుం — రాజతాపస! నీబిడ్డ- రాముఁ డనుచు
బాలనీయులు దీనులౌ- ప్రజ లగుదురు ॥

జన. శా. స్త్రీ వృద్ధ ద్విజ బాల పంగు బధిరాం- [illegible]
ద్భావుండుర్ రఘునందనుండు మదుప- [illegible] ॥

కావునఁ గినుక విడిచెదను.

వటువులు — (తొందరతోఁ బ్రవేశించి) కుమారా! [illegible] యనియొక భూతవిశేషము జనపదంబుల విన[illegible]
ప్రత్యక్షముగాఁ జూచితిమి.

లవు — అశ్వ౽శ్వ యని పశుసమామ్నాయ భాగంబున యుద్ధకాండ[illegible]
పఁబడుచున్నది. అది యెట్టిదో చెప్పఁడు.

వటు — కుమారా! వినుము.

చ. వెడఁదగుతోఁకవెన్క-నగు- వేసుజు దానిని[illegible] నట్టిటుల్ ।
మెడ పొడుగాను దానికిఁ జు- మీ నలుడెక్క-లెక్కల్గుఁ బద్దికల్ ।
మడులను మేయు వేసెడును- మామిడికాయలయంతలద్దిఁ జె ।
ప్పెడి దిఁకనేమి? దూరముగ- వెళ్ళును బోదముఁ రమ్ము దిన్ముఁకల్ ॥

(అని యజినంబు చేతులు చాపంబును బట్టికొని లాఁగుచున్నారు.)

లవు—(సకౌతుకోపరోధవిస్మయముగా) ఆర్యులారా! చూడుఁడు. వీరు నన్నుఁ దీసికొని పోవుచున్నారు. (అని వేగముగా వెళ్ళుచున్నాఁడు.)

అరుం—జన—వీని కషిత సంతోషముగా నున్నది.

కౌస—ఆరణ్యక శిశురూపాలాపంబుల మీరు సంతోషించితిరి. నేను వీనినిఁ జూచుచు వంచింపఁబడితినని తలఁచెదను. కాఁబట్టి కొంచెమటు వెళ్ళి దర్శించి తరుగెత్తు నా బాలునిఁ జూచెదను.

అరుం—ఆ చపలుం డతివేగంబున దూరముగా వెళ్ళెను. ఎట్లు కనఁబడును?

కంచుకి—(ప్రవేశించి) "సమయము వచ్చినప్పుడిది మీకుఁ దెలియు" నని వాల్మీకి మహర్షి చెప్పెను.

జన—ఇదెదో మిగుల గంభీరమయినది. భగవతీ! యరుంధతీ! ప్రాచేతసునిఁ జూచెదము. (వృద్ధవర్గము నిష్క్రమించెను.)

వటువులు—(ప్రవేశించి) బాలా! యీయాశ్చర్యము చూడుము.

లవు—చూచితిని. గ్రహించితిని. ఇది నిశ్చయముగా నాశ్వమేధికాశ్వము.

వటు—ఎట్లు తెలిసికొంటివి?

లవు—మూఢులారా! ఆభాగమును మీరుగూడఁ జదివితిరి. చూడకుంటిరా యేమి? ఒకొక్క నూఱుపరిమితంబుగాఁ గవచవంతులు నిషంగవంతులు దండవంతులును రక్షకులుగా నుండిరి. అట్టిదే మఱియొకటి గనఁబట్టునని మీకు సందియము వొడమెనేని యడుగుఁడు.

వటు—సేనారక్షితం బగునీయశ్వ మెందుల కిట్లు తిరుగుచున్నది.

లవు—(సస్పృహముగాఁదనలో) అశ్వమేధంబనునది విశ్వవిజయు లగు రాజులకు బలిష్ఠంబును సకలరాజపరిభావియు నగు నుత్కర్షనికషంబు.

(తెరలో) గీ. ఏడులోకంబులందుఁ దా- నేకవీరుఁ।
డైనరావణకులహంత- కగును జయప।
తాక యిదికాక భూమికం- తకును వీర।
ఘోషణం బగు నీయజ్ఞ- ఘోటకంబు॥

లవు—(గర్వముతో) ఆహా! యీయక్షరంబులు క్రోధోద్దీపకంబులుగా నున్నవి.

వటు—ఎందుల కామాటలు? ఈకుమారుండు ప్రాజ్ఞుండు.

లవు—ఎందుకీ కేకలు. భూతలం బరాజకమా యేమి?

(తెరలో) ఓరీ చపలా! మహారాజున కెవరు రాజు లెక్కోడ?
లక్ష్మ—మూర్ఖులు. ఛీ. ఛీ. పోనిమ్ము.

గీ. ఉండిరే నుండుదురు గాక- యుర్విలోన।
భీతినాకేమిగల్గు నీ- విషయమందు।
నిట్టిపలుకులతో నేమి?- యిప్పుడు మీ ప।
తాక హరియింతుఁ జూడుఁడు- తప్పకుండ॥

వటు—కుమారా! యీహయంబును మంటిగడ్డలు ఉప్పి కొట్టి మళ్ళించి ములు మోడుగుల నడుమ సంచరింపనిండు

పురుషుఁడు—(కోపముతోఁ బ్రవేశించి.)

ఓరీ చపలమతీ! యేమంటివి? యీసైనికబృందము తీక్ష్ణతరంబు. దృప్తంబగు పిల్లవాని పలుకునైన సహింపదు. రాజజాతుఁడగు చంద్రకేతుఁడు దుర్దాంతుఁడు. అతఁడు నపూర్వారణ్యంబులఁ జూడఁదలఁచి వెళ్ళి యిప్పటికిని రాకుండె. కానఁ దద్వరితముగా నీతరుగహనంబునుండి మరలిపొండు.

వటు—కుమారా! యీగుఱ్ఱముతో నేమి? మ్రోఁగుచుండు విండ్లుగల యీభటులు భయపెట్టుచున్నారు. మన యాశ్రమస్థానము దూరమందున్నది. కావున రమ్ము. లేడిగంతులతోఁ బాఱిపోవుదము.

లక్ష్మ—(నవ్వి) ఆశస్త్రము లేమిమ్రోఁగును. (అని విల్లెక్కువెట్టుచు)

చ. గొనమునునాల్కఁగూర్చఁబడు- కోలలునాఁ గొనలొప్పి నిస్వన।
ఘనఘనఘర్ఘరధ్వనుల- నైవడిమ్రోఁగుచుఁ జంపఁబూని న।
ప్వనయమునాస్యయంత్రమున- వే వెలివాఱెడు నావులింతఁదా।
ననుకరణించి చాప మిపు- డాతతగర్భముగాఁగ నయ్యెడుఁ॥

అని యథోచితంబుగఁ బరిక్రమించి యందఱు నిష్క్రమించిరి.)

ఇతి చతుర్థాంకము.

శ్రీరస్తు.

ఉత్తరరామచరితనాటకము.

పంచమాఙ్కము.

(తెరలో)

సైనికులారా! మన బలంబున కవలంబనంబు గలిగినది.

చ. త్వరిత సుమంత్రచోదిత జ- వప్రచలత్తురగంబులొప్పనా।
యరదము నెక్కి మీసమ- రాద్భుతమున్ విని యెచ్చుతగ్గునా।
ధరణి నిరంతరంబు చలి- తంబగు కాంచనపుం బతాక యా।
యరదమునన్ జెలంగ వడి- నాతఁడె వచ్చెడుఁ జంద్రకేతుఁడున్ ॥

(పిదపఁ జెప్పినట్లు ప్రవేశించి.)

చంద్రకేతుఁడు—ఆర్యా! సుమన్త్రా! చూడు, చూడు.

ఉ. కొంచెపుఁగిన్క నెజ్జవడు- కూరిమి మోము సెలంగువాడు నా।
చంచల పంచచూడుఁడు న- సామ్యుఁడు వీరకుమారుఁ డీతఁడే।
కొంచక మ్రోఁగునారి యిరు- కోణము లొప్పినవింట ముఱులన్।
న్మంచును యుద్ధభూమి బల- మధ్యమునన్ వెదచల్లు నెల్లెడన్ ॥

ఆశ్చర్య మాశ్చర్యము.

గీ. దళితకరిగండ టంకార- కలనఘోర।
శరశతుఁడు నవ రఘువంశ- పరిభవాంకు।
రుఁడు మునిజనబాలుఁ డొ- క్కరుఁ డనంత।
కోపుఁ డీతఁడు ముదమును- గూర్చు నాకు ॥

సుమ—కుమారా!

పు: ౦౮ మహాపాఠము

అమరాసురాతిగ మ- హామహిమున్ శిశువీని రాఘవో।
పమరూపుఁ జూచి సుత- పఃఫలకౌశికయజ్ఞశత్రులన్।

సమరంబునందు వడిఁ- జంపఁగఁ గార్ముకమూను శూరుఁ డా।
ము మనంబునందుఁ దల- పోయుచునుంటిని మాటిమాటికిన్ ॥

చం— ఒక్కనికై యనేకుల కారంభము గలిగినదని నామనస్సు సిగ్గుపడుచున్నది.

పృథ్వి. మదాంధు లతిభీకరాయుధస- మాజచంచత్కరుల్ ।
మదాతిశయదుర్దినద్విరద- మండలంబుల్ క్షణ ।
ద్విదళ్యనకఘుంటికా యుతర- థంబులున్ దోంటి య ।
స్మదీయ బలమొక్క బాలుని ని- జంబుగన్ జుట్టెడున్ ॥

సుమ— వత్సా! వీరందఱుగూడినను వీనికిఁ జాలరు. వేఱుగానుండినఁ జెప్పెడిదేమి?

చం— ఆర్యా! త్వరపడుము, త్వరపడుము. అస్మదాశ్రితబలంబుల నితఁడు చంప మొదలుపెట్టెను.

మ. గిరికుంజంబులలో భయంబున మహా- ఘీంకారముల్ సల్పు కుం ।
జరయూథంబుల కర్ణముల్ పొడుచు నా- జ్యానాదమున్ దుందుభీ ।
సరయధ్వానముఁ గూర్చుచున్ భువి శిర- స్సంఘంబులన్ మృత్యుభీ ।
కరవక్త్రాద్యనశేషపూరితను గాఁ- గల్పించు నివ్వీరుఁడో ॥

సుమ— (తనలో) ఇట్టి వానితోఁగూడ నీచంద్రకేతువునకు ద్వంద్వయుద్ధము నెట్లంగీకరింతుము? (ఆలోచించి) కాక, మన మిక్ష్వాకుకులవృద్ధులముగదా? సంగరము సంభవించినయెడ గతియేమి?

చం— (సవిస్మయలజ్జాసంభ్రమముగా) సైన్యములెల్లెడఁ బాఱిపోయినవి గదా? ఛీ. ఛీ.

సు— (రథవేగము నిరూపించి) కుమారా! యీవీరుఁడు నీకు సంభాషింపసమీపించెను,

చం— (స్మృతిని అభినయించి) ఆర్యా! వీని నేపేరునఁ బిలుతును?

సు— లవుఁడని.

చం— మణిరంగవృత్తము—

ఓమహాభుజ!- యోలవ! బాలా! ।
యేమి నీకిఁక- హీనులతోడన్ ।
రామ తేనిదె- రా శమియించున్ ।
ధామవి[illegible]- ధామమునందున్ ॥

సు—ప్రథాకలితవృత్తము—

మరలెను నీపిలుపుల్ వినంగఁగు- మారుఁడీతఁడు సైన్యసం।
హారణమునుండియొ చూడుబాలక!- యంబుదధ్వని విన్నకే।
సరివరశాబక మా మదాంధగ- జప్రమర్దనమందుఁ దా।
మరలినయట్టులు చూడఁగా నుప- మాన మాతని కీవుగా॥

లవు—రాజపుత్రా! మేలు, మేలు, నిజముగా నైక్ష్వాకుఁడవే. ఇదిగో నేను మరలి వచ్చితిని.

(తెరలో గొప్పకలకలము.)

లవు—పరాజితులయ్యును మరలవచ్చి పృష్ఠానుసారులై యా చమూపతులు సావ హేలనముగా సమీపించుచున్నారు. ఇసీ మూఢులు.

మ. గిరిఘాతక్షుభిత ప్రచండబడబా- గ్నింబోలు నాకోపభీ।
కరపూర్ణాగ్నికి హేలచే గొడవలం- గావించుచుల్ వెన్క సం।
గర సంరంభముచేయు నీభటతతుల్ - కల్పాంతకాలానిలా।
తిరయాస్ఫాలితసింధునిర్ఝరవిభా- తిన్ భోజ్యమై యొప్పెడున్॥

(అని వేగముగాఁ బరిక్రమించుచున్నాఁడు.)

చం—కుమారా!

చ. గొనములగొప్ప నచ్చెరువు- గూర్చుట నిష్టుఁడవైతినాకుఁగా।
న నిజము నీవు మిత్రుఁడవు- నాయది యెయ్యది యద్ది నీదె కా।
వున నిజసేన నెంమలకుఁ- బోరొనరించుచు నుంటి వీవు ద।
ర్పనికష చంద్రకేతుఁడిదె- వచ్చెను నీకెఁక రమ్మ బాలకా!॥

లవు—(సహర్ష సంభ్రమముగా మరలి) ఆహా మహానుభావుండగు నీసూర్యకుల కుమారుని ప్రసన్నకర్కశమగు వీరవచనప్రయోగమేమి? కాన వీరితో నేమి? వీనినే సంభావించెదను.

(తెరలోఁ గలకలము.)

లవు—(క్రోధనిర్వేదములతో) అక్కటా! వీరసంవాద విఘ్నకారులగు నీపాపాత్ములు నాపనికి భంగముచేయుచుండిరి. (అని యెదురుగా వెళ్ళుచున్నాఁడు.)

చం—ఆర్యా! చూడుము, చూడుము.

చ. తమి గలదర్ప మొప్పఁగ ని- తం డదె నాయెడ బద్ధలక్ష్యుఁడై।
సమరబలంబు వెన్దగిలి- సాగ శరాసన మెక్కువెట్టు ని।
క్కొమరుఁడు రెండుగా నెగురఁ- గొట్టెడు గాలిఁజలించు నింద్రచా।
పము ధరియించు నంబుదము- భాగ్యముఁదాల్పఁ దలంచిచూడఁగన్॥

సు—బాలకా! వీరు వీనినిఁ జూచుటకైనఁజాలరు. మనమే కేవలమచ్చెరువునఁ బై మఱచితిమి.

చం—రాజులారా!

ఉ. ఏనుఁగు లశ్వముల్ రథము- లెక్కుచు లెక్కకు మీఱితాల్చుచున్।
మేనుల వారవాణముల- మీఱినప్రాయము లొప్పఁ గీర్తికిన్।
బూనుచు మీరు చర్మవస- నుండు పదాతియునైనబాలునం।
దౌనని గుంపుగూడితి ర- హో? సడియయ్యెడు మీకు మాకిఁకన్।

లవు—అవును. నాయందు దయదలఁచు చున్నాఁడు కాఁబోలును. (ఆలోచించి(కానిమ్ము. కాలహరణ ప్రతిషేధంబునకై సైన్యంబుల జృంభకాస్త్రంబున స్తంభించెదను. (అని ధ్యానము నటించుచున్నాఁడు)

సు—ఆకస్మికముగా నుల్లోలంబులగు సైన్యనిర్ఘోషంబులు శాంతించుచున్నవేమి?

లవు—మేమిప్పుడు ప్రగల్భమును జూచెదము.

సు—వత్సా! కుమారుండు జృంభకాస్త్ర మామంత్రించెనని తలఁచెదను.

చం—సందేహమేమి.

చ. క్రమముగఁ జీఁకటుల్ మెఱపు- గల్గినయట్లదిమూసికొన్న నే।
త్రములను గప్పుచున్ భయక- రంబుగ విప్పుచు వేఁచుచుండెఁ జి।
త్రమున లిఖించినట్లు మన- దండు చలింపక యుండెఁ జూడ స।
త్యముగ ననంతవీర్యమగు- నయ్యది వెల్గెడు జృంభకాస్త్రమే॥

మ. పరితప్తస్ఫురదారకూటకపిశ- జ్వాలాప్రకాశంబు భీ।
కరపాతాళగుహౌఘనీకృతతమః- కాండాతినైల్యంబునుం।
బరఁగన్ జృంభకముల్ నభంబు మెఱపుల్- పాథోదముల్ గల్గుభీ।
కరకల్పానిలభిన్నవింధ్యగిరిశృం- గంబుల్ బలెన్ గప్పెడున్॥

సు—ఇతనికీ జృంభకాస్త్రంబు లెట్లువచ్చెనో?

చం—వాల్మీకిమహర్షివలన వచ్చిన వని తలఁచెద.

సు—ఆముని యస్త్రముల నెఱుంగఁడు. అందులో జృంభకాస్త్రంబుల బొత్తిగా నెఱుఁగడు.

గీ. తొల్లి యీయస్త్రములు ముని- ధూర్జటి యగు।
నాకృశాశ్వుఁడు గనె నివి- యతనికరుణఁ।
గౌశికునిఁ జెందె నవి వాని- కరుణఁబిదప।
రామభద్రునిఁ జెందెనో- రాజతనయ!॥

చం—అధికవిజ్ఞానవంతు లగునితరమంత్రవేత్తలు గూడ స్వయముగాఁ గనుగొందురు.

సు—వత్సా! సావధానుఁడవు కమ్ము. నీప్రతివీరుఁడు వచ్చెను.

కుమారులు—(పరస్పరము తమలో) ఆహా ప్రియదర్శనుఁడే (సస్నేహానురాగముగాఁ జూచి)

చ. తనకును దానె కూడినయు- దారగుణాళివిశేషమో? పురా।
తనమును బూర్వజన్మసము- దంచితసంచితబద్ధమైత్రివా।
సనయొ? నిజంబు దైవగతి- జ్ఞప్తికి నెక్కనిబాంధవంబొ? నా।
కితఁడు కనంబడంగ రచి- యించు మనంబును నిశ్చలంబుగన్॥

సు—దేనిని దారామైత్రియనియు చక్షూరాగంబనియు లోకులువ్యవహరింతురో యట్టినిష్కపటంబగు ప్రీతికొండొకని కొకానొకనియందుఁ గలుగుట యనునది ప్రాణిసామాన్యధర్మంబు. అనాలోచనీయకారణంబగునట్టి ప్రేమమును ప్రమాణంబుగాఁ జెప్పుచున్నారు.

గీ. హేతువిరహిత మగుపక్ష- పాత మెదియొ।
దాని కొకప్రతిక్రియ- తలఁప లేదు।
అవ్యయప్రేమమయతంతు- వదియ భూత।
ములను నంతరంగంబులఁ- బొడిచికుట్టు॥

కుమారులు—(పరస్పరము మరలఁదమలో)

గీ. ఎట్టు లీనవవ్యమురాజ- పట్టకాంతు।
లిడెడుమేన శరంబులు- విడువఁ దగును?।
పిది దొరకంగఁ గౌఁగిలి- యిచ్చగించి।
గగురు పొడుచుచునుండెనా- కాయ మిపుడు॥

ఇంతియకాక—

ఉ. శైమవు గాక యేమి గతి- గల్గు మహోత్తర తేజునందుఁ? గాఁ।
డీదృశుఁ డెట్టిదానిగుఱి- యెందుల కట్టిదిశస్త్రి? మెత్తినం।
గైమవు పోరరానినను- గాంచుచు నీతఁడె యేమి పలుకు నో?।
జోదుల ఘోర మానసమయ- సూక్ష్మము మైత్రిని బాడుచేయఁగా॥

సు— (లవునిఁ జూచి కన్నీటితోఁ దనలో) హృదయమా! పెడబాఁకఁ బాటిపోయెద వేమి?

క. ఎది నీమనోరథంబున।
కుఁ దగినబీజంబు దానిఁ- గొని హరియించెఁ।
మొదలన దైవం బకటా!।
మొదలు తెగినతీఁగ నెట్లు- మొగ్గలు పుట్టుఁ?॥

చం— ఆర్యా సుమంత్రా! రథమునుండి దిగుచుంటిని.

సు— ఏమి కారణము?

చం— ఈవీరపుత్రుండు గౌరవింపఁబడునుకటి ఇది కాక సుమంత్రా! రాజహస్తంబు పరిపాలింపఁబడును. రథికులు పాదచారి నెదుర్కొన రనిశాస్త్రవేత్తలు చెప్పుచున్నారు.

సు— (తనలో) కష్టదశ నొందితిని.

గీ. ఇట్టి కార్యంబు నొనరించు టెట్లు వేగ।
వల దనుచుఁ జెప్పఁదగును నా- వంటివాఁడు?।
అధిక సాహసరస మగు- నట్టి కార్య।
మెట్లు లంగీకరించునో యెఱుఁగఁజాల॥

చం— మాతండ్రులుగూడ మాతాతగారిప్రియమిత్రుండ వగుని నన్యర్థసంశయంబుల నడుగుచుందురు. ఇచ్చో నాలోచించెద వేమి?

సు— కుమారా! ధర్మానుసారంబుగఁ బ్రవర్తించుచుంటివి?

క. ఇదియె సనాతనధర్మం।
బిదియే సాంగ్రామికంబు- నెక్కుడున్యాయం।
బిదియే రఘురాజోత్తమ।
పదఘట్టితవీరచరిత- పద్ధతి వినుమా॥

చం— ఆర్యునివచనము నిరుపమానముగా నున్నది.

క. ఇతిహాసపురాణంబుల।
స్మృతివచనంబులను న్యాయ- శిక్షల మఱియున్।
నుతరాఘవవీరకుల।
స్థితియు నెఱింగితిరి మీరె- తెల్లముగాఁగన్॥

సు— (సస్నేహప్రసముగాఁగౌఁగిలించి)

ఉ. వీరకుమార! యింద్రజిని- వే పరిమార్చినమొన్నపుట్టు నా।
క్షీరగళుండు నీపితకుఁ- జెప్పఁగ నీయవి యెన్నినాళ్ళు? మే।
లౌర! తదంగజుండు నిపు- డంతటినైపుణి వీరధర్మమం।
దారయుచుండెడిన్ దశర- థాన్వయ మెకెట్టఁ బ్రతిష్ఠకున్ విధిన్॥

చం— గీ. అన్వయజ్యేష్ఠుఁ- డనపత్యుఁ డగుచున్నుండఁ।
గాఁ బ్రతిష్ఠ యిఁకేమి గాఁ- గలదు మనకు।
లంబున కటంచు మిగుల దుః- ఖంబునంద।
పించుచురు మిగులుముప్పారు- పితలు సతము॥

సు— అక్కటా! చంద్రకేతువచనంబులు హృదయమర్మచ్ఛేద దారుణంబులు గదా?

లవు— ఆహా! రసక్రమంబు కలిసిపోవుచున్నది.

గీ. చంద్రుఁ డుదయింపఁ గుముదిని- సంతసించి।
నట్లు నాదృష్టి వీనిఁజూం- డయ్యెఁగాని।

కలహమునం గోరు నారికా- యలుసు మ్రోగు।
నారిగలవిల్లు దయ గల్గు- నాభుజంబు॥

చం—(రథావతరణము నిరూపించి) ఆర్యా! సావిత్రుం డగు చంద్రకేతుండు నమస్కరించుచున్నాఁడు.

సు—అహితున కే పరాభవంబు గలుగ భగవంతుం డనుగ్రహించుఁగాత.

మ. నినుఁ బ్రేమించును గాత సంగరమున- స్వేవేల్పు గోత్రేశుఁ, డిం।
దును నిన్గూర్చి ముదంబు నీపితలతీ-ర్థుండు న్వసిష్ఠుండు, చెం।
ద నగుఁగా గారుడ మాగ్నిమారుతము నైం- ద్రావైష్ణవం బోజ, మి।
చ్చను నీ గెల్పును రామలక్ష్మణధను- ర్జ్యాఘోషమంత్రం బిడుఁగా॥

లవు—కుమారా! రథమందుండియే మిగులఁ బ్రకాశించుచుంటివి. ఈయత్యాదరంబు చాలుఁజాలు.

చం—అట్లయిన నీవుకూడ మఱియొకయరదం బలంకరింపుము.

లవు—ఆర్యా! రాజపుత్రుని మరల రథమెక్కింపుము.

సు—కుమారా! నీవుకూడఁ జంద్రకేతునిమాట యంగీకరింపుము.

లవు—తమయుపకరణంబుల నాలోచనం బేమి? ఇఁక నేమన వనవాసులు రథగతి నెఱుఁగరు.

సు—వత్సా! చంద్రకేతూ! యీతనివర్పసౌజన్యంబులయాచారమునుజూచితివా? ఐక్ష్వాకరా జగు రామభద్రుండు చూచెనేని స్నేహంబున నితం డాతనిహృదయంబుఁ గరఁగించునే?

లవు—చంద్రకేతూ! ఆ రాజర్షి యగు రామచంద్రుఁడు సుజనుఁ డనివింటిమి (సలజ్జముగా)

చ. పావనవిరోధి శాసకుని- యంచును మే మిటువంటివారమే।
నెవఁడు మహాగుణంబుల మ- హీవరు నాతని గారవింపఁ? గై।
న వివిధ రాజకోటికి ఘ- నంపుఁదిరస్కృతిఁ జేయు చాముదీ।
యవచన మశ్వరక్షకుల- కందఱికిం గలిగించెఁ గోపముఁగా॥

చం—తాతప్రతాపోత్కర్షంబునఁ గూడ నీ కసహనంబా యేమి?

లవు—అసహనంబు కానీ కాకపోనీ. నేనిదొకట్టిఁటియడిగెదను. రాఘవరాజుని పొంతనిఁగావినచున్నారము. అతఁడు గర్వింపఁడు. ఆతని ప్రజలు గ? వరు. అట్టియెడ నీరక్షకభటులు రాక్షసవాక్కుఁ పలికెదవేమి?

గీ. వెఱ్ఱి యెత్తినవారిగ- ర్వించువారి।
పలుకు రక్కసిపలుకని- పల్కినారు।
మునులు సర్వవైరంబుల- మూల మదియె।
సకలలోకతిరస్కృతి- సాధన మదె॥

అనిదానిని నిందించి మఱియొకదాని నిట్లు నుతింతురు.

గీ. కోరికల నిచ్చుఁ గీర్తిని- గూర్చుఁ బాఱఁ।
దోలెడు నలక్ష్మి శత్రులఁ- ద్రుంచు భద్ర।
మొలకుఁ దల్లియు శుచియును- భోగదాయి।
యనుచు సూనృతవచనంబు- ననిరి మునులు॥

సు—వాల్మీకిశిష్యుం డగునీబాలుఁడు జనితాసహనసంస్కారంబునఁ బరుగు చుఁ బలుకుచున్నాఁడు.

లవు—చంద్రకేతూ! "తాతప్రతాపోత్కర్షంబునఁ గూడ నీకసహనంబా?" యనియేమంటివి? క్షత్రియధర్మంబు వ్యవస్థితవిషయమా యేమి?

సు—కుమారా! ఆభగవంతుం డగునైక్ష్వాకు నెఱుఁగవు కావున నతిప్రసంగము చాలింపుము.

గీ. సైనికులమర్దనంబున- సత్యముగఁ బ్ర।
తాపమును జెందితివి నీవు- తగును గాని।
పరశురాముని మర్దించు- ప్రభువునందు।
నిష్ఠురోక్తులు పలుకంగ- నీవు తగవు॥

లవు—ఆర్యా! పరశురామమర్దనుఁ డనియీయాయుచ్చైర్వాదం బేమి?

గీ. భూసురులకును వాక్కున- భూపతులకు।
బాహుబలంబును వీర్యంబు- ప్రకటము కదె?।

శస్త్రీధరుఁ డైనవిప్రుండు- జామదగ్న్యుఁ।
డతని గెలువంగ తానికి- నుతి యదేమి? ॥

చం—(అతికష్టముగా) ఆర్యా సుమంత్రా! పైపైకిఁబోవుచుండెను.

చ. ఎవఁడు మహాత్ము భార్గవుని- నెంచఁడో పీరునిఁగా? నెవండు లో।
కవిదితముల్ జగంబులను- గావఁగఁదా మభయంపుదక్షిణా।
ద్రవిణ మొసంగుపుణ్యనిధి- తాతచరిత్రముల్గన్ గ్రహింపఁడో? ।
నవపురుషావతారుఁ డగు- నాథుఁడితం డెవఁడో తలంపఁగన్ ॥

లవు—రఘుపతిచరిత్రంబు మహిమంబు నెవ్వఁడెఱుంగఁడు? చెప్పఁదగిన దేమయినఁ
గలదా?— లేదా? వినుము,

ఉ. హా! యిలఁ దాటకం బొడిచి- యున్ ఘను లెవ్వ రవార్యకీర్తులై?
రాయవిచారణీయచరి- తాఢ్యులఁ బెద్దల నుండనీ ఖరా।
పాయము సేయ మూఁడడుగు- లల్లన వెన్క కు రాక వాలిపై।
సాయక మేయు నేర్పును బ్ర- శస్తిగ లోక మెఱింగి యుండెడిన్ ॥

చం—హా! తాతాపవాదీ! భిన్నమర్యాద! మిగుల గర్వించుచుంటివే?

లవు—ఆ నాయెడనే కోపంబునఁ గనుబొమలు విఱుచుచుంటివా?

సు—వీరిరువురకుఁ గోపంబు హెచ్చుచున్నది.

మ. కినుకం బుట్టుశరీరకంపమునఁ బై- కింగ్రిందికిన్ జుట్టు లా।
డును జెంగల్వ నొకింత పోలుకను లుం- డున్ బూర్ణశోణాభ నా।
ననముల్ భ్రూకుటిభీకరంబు లగుచున్- వైల్యంబు గన్పించుపో।
మునికాంతిన్ భ్రమరంబులం బడయునం- భోజంబుకాంతిం గనున్ ॥

(అని యందఱు నిష్క్రమించిరి.)

ఇది పఞ్చమాజ్కము.

శ్రీరస్తు.

ఉత్తరరామచరితనాటకము.

షష్ఠాంకము.



(తరువాత విమానమెక్కి విద్యాధరమిథునము ప్రవేశించును.)

విద్యాధరుఁడు— ఆహా! నిష్కారణవైరప్రచండులును రాజలక్ష్మీవిరాజమానులు నగు నీసూర్యకులకుమారుల సంభ్రాంతదేవాసురంబు లగుపరాక్రమవిలసనంబు లెంతయాశ్చర్యముగా నున్నవి.

గీ. ఘుమ్మనుచు మ్రోఁగునాచిఱు- గంట లొప్పి ।
మ్రోఁగు పెద్దగొనంబున- రోదయొనర్చు ।
విల్లు వంచుచు శరముల- పిండు గురియు ।
నామహావీరులరణము- త్యద్భుత మగు ॥

విచిత్రపదము— నీరదగర్జము పోలికన్ ।
క్రూరనినాదము గల్గున్ ।
భోరనుఁ జిత్రశుభంబుల్ ।
గోరుచు ముంముఖిమ్రోఁతల్ ॥

కావున మణిమయంబు లగుసురతరుముకుళంబులమరందంబునఁ జెన్నొందినదియు వికసించినకనకకమలంబులఁ గూడి మనోహరంబైనదియు నగుపుష్పవర్షంబు మహావీరు లగునీబాలురపైఁ గురియుఁగాత.

విద్యాధరి— నటనంబునఁ జలించుమెఱపుకాంతులఁ గపిలవర్ణం బగునాకాశము మఱియొకరీతిగాఁ గన్పట్టుచున్నదేమి?

వి.డు— అదేదో?

గీ. వేగ గిరగిరఁ దిరిగెడు- విశ్వకర్మ ।
శాణచక్రంబువిసరుచేఁ- జాలభ్రాంతిఁ ।

బొందు సూర్యుని తేజంబొ? - భూతనాథు।
ఫాలనేత్రంబు నుజ్జ్వల- పటుపుటంబొ? ॥

ఆ! తెలిసినది. మనోవికారంబు నొంది [illegible]
యగ్నిఁబోలుశరసంపాతంబు గల్గునాగ్నేయాస్త్రము.

గీ. మ్రాఁడి చురచుర లాడుచా- మరములు [illegible]
ములును గల్గువిమానముల్ త్రొల్లఁగిపోయె।
నవపలాశకుసుమసమా- నలము చూడు।
కాల్చుచున్నది చీనాంశు- కముల వేగ ॥

ఆశ్చర్యమాశ్చర్యము. భగవంతుండగుపావకుండు [illegible] ప్రచండంబుగ మండి పడుమిణుఁగురులఁ గ్రక్కుచు జ్వాలాజాలయుక్తుండై [illegible] నొనర్చుచుఁ గబళింపఁ బూని వెడలుచుండె. ఆహా! నాల్గెడ నీయనలుండు గ్రమ్ము చుండెఁ గదా? కావున నాప్రియురాలిని బట్టతోఁ గప్పి దూరముగా [illegible] ను. (అట్లు చేయుచున్నాఁడు,)

వి. రి—దైవవశంబున మౌక్తికశైలంబుపోలిక మృదుశీతలమాంసలం [illegible] స్పర్శంబున నుదయించునానందంబున నివర్తితవేదనంబై నా [illegible] సగ ముదయించి యణఁగి పోయినది.

వి. డు—ఓసీ నేనేమిచేసితిని? కాకపోయిన—

గీ. ఏమియును మేలు సేయక- యేహితజన।
మాత్మసుఖముల నెవ్వరి- యమితమఃఖ।
ములను బోఁగొట్టు చుండునో- మోద మలర।
వారు వారికి వెల లేని- వస్తువు గదా? ॥

వి. రి—అనారతంబు సంచలించుమెఱపుదీఁగలఁ బ్రకాశించుచు మత్తమా[illegible] తంబులం బోలి నీలంబు లగుజలధరంబుల నాకాశంబు క్రమ్ముకొనిన [illegible]

వి. డు—ఇది యపుడు ప్రయోగించిన వారుణాస్త్రంబుప్రభావంబుగదా? అనవరత ప్రముక్తవారిధారాసంపాతంబుల నాగ్నేయాస్త్రంబు శాంతించినది.

వి. రి—నాకిష్టము.

వి. డు—అక్కటా! సర్వంబును దోషంబున కగుచున్నది. ఏమనఁ గ[illegible] క్షుభిత గంభీర గుళగుళాయమాన మేఘ మేదురి తాంధకార [illegible]

నేకవార విశ్వకబళన వికట కరాళ మృత్యువక్త్ర కందర వివర్తమానంబు లైవడి లయకాల యోగనిద్రా నిరుద్ధ సకలద్వార నారాయణోదరస్థితంబు మాడ్కి భూతజాతంబు విపత్తి నొందుచున్నది. చంద్రకేతూ! మేలు మేలు. వాయవ్యాస్త్రము ప్రయోగించితివి. తగును. ఏమన?

గీ. పరమవిజ్ఞానమును బోలు- పవనము పర।
మాత్మయందు వివర్తంబు- లట్లు నిఖిల।
జలధరంబుల నెచ్చటనో- విలయ మొందఁ।
జేసె నీ యస్త్రమహిమము- చెప్పఁ దరమె॥

వి.రి—నాథా! దవ్వుల నుండియే తొందరతోఁ జేయి పైకెత్తి యుత్తరీయంబు చెఱఁగు విసరుచు మధురగంభీరనినదవచనంబుల యుద్ధవ్యాపారంబు నిషేధించుచు నీ కుమారులనడుమ విమానంబు దిగ్గు చున్నవాఁ డితం డెవండు?

వి.దు—ఇతండు శంబూకవధ నుండి మరలి వచ్చిన రఘురాముఁడు.

గీ. పరమపురుషుని శాంతపుఁ- బలుకు వినుచు।
గౌరవంబున విడిచె సం- గరము లవుఁడు।
శాంతుఁడై చంద్రకేతుఁ డం- జలి ఘటించె।
రామునకు సుతలబ్ధి భ- ద్రంబు గల్గు॥

కాన నీ విటు రమ్ము. (అని నిష్క్రమించిరి.)

ఇది విష్కంభము.

(పిదప రాముఁడును, లవుఁడును, నతుండగు చంద్రకేతుఁడును బ్రవేశించుచున్నారు.)

రాము—(పుష్పకము దిగి)

గీ. సౌరకులచంద్ర! చంద్రకే- తూ! రయమున।
రమ్ము నన్నాఁగిలింపు దృ- ఢమ్ముగాఁగ।
హిమశకలశీతలభవదం- గముల నాదు।
చిత్తదాహంబు శాంతినిఁ- జెందుఁగాత॥

(లేవనెత్తి సస్నేహముగాఁ గౌఁగిలించి.) దివ్యాస్త్రములచే వారించుచు నీ కారోగ్యమా?

చం—అత్యాశ్చర్యమిత్రలాభంబున మఱియును. తాతా! నాకొక విన్నపంబు గలదు. అనర్గళసాహసుండగు నీవీరుని మీరు నన్నుఁబోలి స్నేహదృష్టిం జూడుఁడు.

శా—(లవునిఁజూచి) దైవవశమున బాలునకు మంగళకారుఁడగు స్నేహితుఁడు దొరకెను.

గీ. కోమరుఁడీతఁడు బ్రహ్మాండ- గుప్తి కొఱఁదలు।
దాల్చినస్త్రాగమము రాజ- ధర్మము గాన।
ములసమూహంబు శక్తుల- శ్రోగు మఱి జ।
నించి యుండినపుడమిపు- న్నెంపుఁదిన్నె॥

లవు—(తనలో) పుణ్యప్రభావదర్శనుఁడగు నీమహాపురుషుఁడు —

సీ. ధ్యానముల కేకమును మహా- త్తరము నైన।
జన్మభూమియు భక్తి కా- శ్వాసవిషయ।
ముత్తనుం బగుధర్మంబు- నుజ్జ్వలంపు।
విగ్రహము దాల్చినట్టియ- నుగ్రహంబు॥

ఆశ్చర్యమాశ్చర్యము.

మ॥ అడఁగెన్ వైరము, సౌఖ్యమున్ ముదము నీ- యంజాలు శాంతంబు దాఁ।
దొడరెన్, వంచుచునుండె నన్వినయ, మూ- దుర్దర్ప మేతెంచె నే।
కడకో, యీతఁడు గన్పడన్ మఱచితిన్- గాయంబు వే, కాకయొ।
ప్పుడుఁ దీర్ఘార్తికిఁ బోలె సజ్జనులకున్- విజ్ఞేయమాహాత్మ్యముల్॥

రా—(తనలో) ఇదేమి? ఇతండు నా కొకమూలముగా దుఃఖవిశ్రాంతిని గలుగఁజేయుచు నేకారణంబున నూయంత రాత్మను స్నేహయుక్తముగాఁ జేయుచుండె. కాకున్నను స్నేహము నిమిత్తాపేక్షితం బనుట విప్రతిషిద్ధంబు.

గీ॥ ఆంతరపుహేతు వేదియో- యంతరంగ।
ములను గల్పును బాహ్యహే- తులను బ్రీతు।

లనుసరింపవు సూర్యోద- యమునఁ దమ్మి।
వికసించు శశి రా శశిశిల ద్ర- వించుఁగాదె॥

లవు—చంద్రకేతూ! వీరెవ్వరు?

చం—ప్రియవయస్యా! వీరు తాతపాదులు.

లవు—"ప్రియవయస్యా" యని నీవు పిలిచితివి గాన నాకుఁ గూడ నిదియే ధర్మము. కాని, నీకుఁ బూజ్యులును రామాయణకథాపూరుషులు నగుతండ్రులు నలుగురు గదా కలరు? వారిలో వీ రెవ్వరో చెప్పుము.

చం—పెదనాయన గారని గ్రహింపుము.

లవు—(సోల్లాసముగా) భగవంతుం డగురఘునందనుఁడా? పుణ్యవశమున నీమహాత్ముని దర్శనం బగుట నేఁడు సుప్రభాతము. (సవినయకౌతుకముగాఁ జూచి) తాతా! ప్రాచేతసాంతేవాసి యగులవుఁడు నమస్కరించుచున్నాఁడు.

రా—ఆయుష్మంతా! రా రమ్ము. (అని కౌఁగిలించి) వత్సా! యధికవినయంబు చాలును. గట్టిగా నన్నుఁ గౌఁగిలింపుము.

గీ॥ కమలకుట్మలగర్భప- త్రములఁ బోలి।
మాంసలము మసృణము సుకు- మారమగుచుఁ।
జందనముఁ జందురునిఁ బోలు- చలువ గలుగు।
నీదుకౌఁగిలి సుఖమును- నెరపు నాకు॥

లవు—(తనలో) వీరికి నాయెడ నిట్టియకారణస్నేహము గలిగినది. అజ్ఞానుండనగు నేనే వీరి కపకారంబొనరింప వృథాయుధపరిగ్రహం బొనరించితిని. (ప్రకాశముగా) తండ్రిగారిప్పుడు లవునిబాలిశత్వమును సహింతురుగాక.

రా—వత్సా! నీవు చేసిన యపరాధ మేమి?

లవు—అశ్వానుచరులవలన మీప్రతాపమును విని పరాక్రమించితిని.

రా—ఇది రాజుల కలంకారమే.

గీ॥ ఒరులతేజంబుఁ దేజస్వి- యోర్వఁ డతని।
కది స్వభావం బకృత్రిమ- మగును నిజము।
సిచ్చులును రవి దపియింప- నిర్వృతిఁ జెంది।
నల్లు తేజంబు ప్రకటించదే- యగ్నిరాశి॥

చం — ఈమహావీరుని తేజస్సేకాదు కోపంబును బ్రకాశించును. తాతా! చూడుము. ఈప్రియమిత్రుండు ప్రయోగించిన జృంభకాస్త్రంబున నాక్రమింపఁబడి సర్వసైన్యములు నిశ్చేష్టంబు లయినవి.

రా — బాలా! యస్త్రంబుసంహరింపుము. చంద్రకేతూ! నీవు నింక నిర్వ్యాపారవిలక్షణంబు లగుబలంబుల నూరడింపుము.

లవు — (ధ్యానమునటించుచుండె)

చం — చిత్రము చిత్రము. (అని నిర్వర్ణించెను.)

లవు — తాతా! అస్త్రముశాంతించినది.

రా — వత్సా! జృంభకాస్త్రంబులు సరహస్యప్రయోగసంహారంబులు.

గీ॥ వేదచోదితధర్మక- ర్మాదిరక్ష।
ణంబు సేయ నఖండత- పంబు సేసి।
బ్రహ్మముఖ్యులు స్వీయత- పఃప్రభావ।
యంబు నైనమహాస్త్రచ- యంబుఁ గనిరి॥

వారు కృశాశ్వున కొసంగిరి. పిదప నస్త్రమంత్రమయ మగునుపనిషత్తును కృశాశ్వుండు తన యొద్ద వేయేండ్లు చదువుకొనినకౌశికున కిచ్చెను. ఆపూజ్యుండు నా కుపదేశించె. దానిపూర్వానుక్రమం బిది. కుమారునిసాంప్రదాయ మెట్టిదో యడుగుచున్నాను.

లవు — మా కస్త్రంబులు స్వతఃప్రకాశంబులు.

రా — (ఆలోచించి) ఏమిట్లు సంభవింపదా? ఇదేదోయుత్కృష్టపుణ్యకారణం బగునొకమహిమ కావచ్చును. (ప్రకాశముగా) బహువచనం బెట్లు?

లవు — మేముకవలపిల్లలము.

రా — అట్లయిన రెండవవాఁడెక్కడ?

(తెరలో) ఓదాండాయనా! దాండాయనా!

ఉ॥ ఏమి వదించి తేమి వది- యించితి మిత్రము! మిత్ర! ఘోరసం॥
గ్రామము చిన్నితమ్మునకు రాజభటాళికి వచ్చెఁ గాదె యహా।

రా॥ మడియింతుఁ జూడు మధి- రాజపదంబును మజ్జగంబులన్।
భూమిని నిప్పుడే శమముఁ- బొందెదు రాజులశస్త్రవహ్నులున్॥

రా— క్రొత్తమబ్బులయందును కడిమిచెట్లమొగ్గ పొడిగించునట్లు లింద్రనీలమణికాం తిగలుగుకంఠధ్వని నాకుఁ బులకాంకుర మొనరించుచున్నది. ఎవఁడితండు?

లవు—ఇతండు భరతాశ్రమము నుండి మరలివచ్చిన కుశుం డనుపేరు గలనాయగ్ర జుండు.

రా— (ఆనందముతో) అగ్రజుని జాలా! ఆయుష్మంతుఁ డగునాతని నిటుపిలుపుము.

లవు—చిత్తము చిత్తము. (అని నడచుచున్నాఁడు)

కుశుఁడు—(ప్రవేశించి క్రోధధైర్యములతో విల్లు మోఁగించి)

చ॥ అనఘుఁడు సూర్యసూతి మను- వాదిగ నిర్భయదక్షిణ మహాం।
ప్రమన కిడు చాత్మవీర్యశిఖి- దుష్టులమాడ్చెడుసూర్యవంశ్యులై।
నన్నృపులతో రణంబువడి- నన్ జ్వలితాస్త్రమురీతి నారతిం।
గొనుగొనమొప్పునాధనువు- కోరుట్లు దీరఁగ ధన్యమాఁగదా॥

(అని వికటముగా నడచుచున్నాఁడు)

రా— ఏమీ రాజకుమారుని పౌరుషాతిరేకము?

ఉ॥ వాఁడిమిచూపు మజ్జగము- బల్మిని గడ్డిగఁ జూచు, ధైర్యమున్।
బోడిమిగర్వ మొప్పగతి- భూమి నణంచెడురీతినుండెఁ దా।
నీడునఁ జిన్నయైనను మ- హీధ్రముపోల్కి గురుత్వ మొందు ని।
వ్వీఁ డిటు వచ్చుచుండెఁ గన- వీరరసంబొ కొ? లేక దర్పమో?

లవు—(సమీపించి) ఆర్యా! జయము జయము.

కుశు—తమ్ముఁడా! యుద్ధము యుద్ధ మనువార్త యేమిది?

లవు—ఏదోకొంచెము గాని నీవు గర్వము విడిచి వినయంబునఁ బ్రవర్తింపుము.

కుశు—ఎందులకు?

లవు— రామాయణకథానాయకుండును బ్రహ్మాండరక్షకుండు నగురాముఁడిచ్చట నుండెను.

కుశు—ఆమహాత్ముఁడు దర్శనీయుఁడే. కాని మన మేవిధమున నాతని సమీపింప
వలయునో యని యాలోచించుచున్నాను.

లవు—గురువును బొందినట్లె.

కుశు—ఎందుచే.

లవు—సుజనుండు నతిగభీరుండు నూర్మిళాతనయుఁడు నగుచంద్రకేతుఁడు నె
యంబునఁ "ప్రియవయస్య" యని పిలుచుచుండె. ఆసంబంధంబున
ధర్మముగా నీరాజర్షి తాతపాదుఁడే యగును.

కుశు—ఇప్పుడీరాజన్యునియెడ వినయము తప్పఁగాదు. (అని యిద్దఱు నడచుచున్నారు.

లవు—అన్నా! ఈయాకారానుభావగాంభీర్యంబుల నూహింపఁ దగు నానావిధలో
కోత్తరసుచరితాతిశయంబు గల్గుమహాపురుషునిఁ జూడుము.

కుశు—(చూచి)

గీ॥ రూప మెన్నఁ బ్రసాదస్వ- రూప మగును।
బావనం బగుఁ గన నను- భావ మహహ।
ఘనుఁడు రామాయణగ్రంథ- కవియు సరస।
శైలి వాగ్దేవిఁ బెంచుట- చకఱనగును॥

తాతా! ప్రాచేతసాంతేవాసి యగుకుశుఁడు నమస్కరించుచున్నాఁడు.

రా—రారమ్ము. బాలా!

గీ॥ అమృతపూరితజీమూత- మట్లు నిగడి।
గ మెఱయు నొడలు గల్గుని- న్గాఁగిలించి।
యంతరింద్రియబహిరింద్రి- యముల కమిత।
సౌఖ్య మబ్బింపఁ గోరు నీ- జనుఁడు ప్రేమ॥

(అని కౌఁగిలించి)

చ॥ విరివిగ నంగమంగము స్ర- వించెడు స్నేహమునన్ జనించుదే।
హరుచిరసార మట్లు బహి- రాగతచేతనధాతు వట్టులై।
చిరతరమోదసంక్షుభిత- చిత్తజసేకవిషిక్తుఁడై యితం।
డురుపరిరంభణంబున న- హో హిమవర్షము నాకుఁ జేసెడిన్॥

లవు—తాతా! లలాటంతపుఁ డగుసుష్ణాంశుఁడు తపించుచుండెఁ గావున నీసాలవృక్షంబులనీడఁ గొంచెము సేపు విశ్రమింపుము.

రా— వత్సా! నీయిష్టము వచ్చినట్లే.

(అందఱుపరిక్రమించి యుచితముగాఁ గూరుచుండిరి)

రా— (తనలో)

గీ॥ బాపురే! పూర్ణవినయసం- బంధమునను।
నిలుచుటయుఁ గూరుచుండుట- పలుకుటయును।
జూచుటయు మున్ను సామ్రాజ్య- సూచకంబు।
లైనభావంబు లీబాలు- రందుఁగలవు॥

గీ॥ స్వసితకిరణంబు లకలంక- చంద్రుఁబోలి।
మధుకణంబులు వికచప- ద్మంబుఁ బోలి।
పిడిచి యుండనిలావణ్య- విలసనము లొ।
సంగు రమణీయరుచిఁ బ్రతి- క్షణము మేన॥

భూయిష్ఠం బగురఘుకులకౌమారంబును వీరియందుఁ జూచుచుంటిని,

గీ॥ పుంగవముమూపురముఁ బోలు- భుజశిఖరము।
లున్నవీరికిఁ జూపు ప్ర- సన్నహరికిఁ।
బోలి కదలదు మేను క- పోతకంఠ।
నీల మగు సాంగళమృదంగ- నిభము రవము॥

(నేర్పుతోఁజూచుచు) కేవలముమావంశానుగుణం బగునాకారమే కాదు.

గీ॥ సీత కనురూప మగునంగ- శీలసౌష్ఠ।
వం బదంతయు స్ఫుటముగ- బాలురందు।
నమ్మఁ దగు నేర్పునఁ గని క్రొందమ్మి సిరినిఁ।
బడయుసతిమోము మరలఁ గ- న్పడెను నాకు॥

గీ॥ తెల్లపలుబంతికాంతి సం- దీప్తము లివి।
యవియె పెదవులు కర్ణంబు- లవియె నిజము।

ఎఱ్ఱనివి నల్లనివి కన్ను- లివియు నవియుఁ।
గాని సౌందర్యగుణ మదో- కట్టిటిగ నుండె॥

(ఆలోచించి) ఎచ్చట దేవిని విడిచితిమో యయ్యది వాల్మీకి నివసించుకానన ము. వీరియాకారమా? మమ్ముఁబోలియున్నది. వయస్యా! ద్వాదశవత్సరంబగునను ప్రభావమా! యిట్టిది. "అస్త్రింబులు స్వతఃప్రకాశంబు" లనుటయుఁదును స్మరించు చుంటిని. చిత్రదర్శనంబునఁ బ్రాసంగికం బగుజృంభకాస్త్రిదానంబు ప్రబుద్ధమగు చున్నది. పూర్వులకును గురుసాంప్రదాయంబు లేక యస్త్రిములు లభించ లేదని వింటిమి. ఆహా! యీవియోగమాశ్చర్యరసంబునఁ దేలుచుహృదయంబునకు సుఖదుః ఖదాయకంబగుచున్నది "కవలపిల్లల" మనుటయుమ నస్సునకు మిక్కిలి యను భవసిద్ధంబ. ఆపుడా దేవిగర్భంబు కవలుపుట్టునట్లుగానున్నది.

మ॥ చన వేవ్చైనకోలంది నెయ్యమును హె- చ్చన్ నర్మవిస్రబ్ధయై।
నను దోఁబుట్టినసిగ్గునన్ గలఁగి స- న్నం బైనచూ పొప్పనం।
గనగర్భంబును జేతితో నిమిరి నే- గర్భద్వయగ్రంధి నాఁ।
గనుఁగొంటిన్ మఱికొన్నివాసరము లే- గన్ గాంచె నాసాధ్వియున్॥

(అని యెడిచి) ఏదో యొకయుపాయంబున వీరి నడుగుదునా?

లవు — గీ॥ భువనకల్యాణకరము మీ- మొగ మ దేమి।
వెడలుకన్నీటివానచేఁ- దడిసి తడిసి।
దట్ట మగుమంచుబినుకులఁ- దడిసినట్టి।
తెల్లతామరపూవుసం- దీప్తి నొందె?

కుశు — మ॥ ఘనసాధ్వీమణి జానకిన్ విడువ దుః-
ఖంబేల రాకుండు ? రా।
మున కయ్యో ? ప్రియురాలు పోవ వనమా-
మల్లోకముల్ చూడ నా।

ప్రణయం బట్టి దనంత మీవిరహ మా-
రామాయణంబుం బఠిం
పనివానింబలె నీవు నిట్లడిగెదే-
మాంద్యంబునన్ దమ్ముఁడా! ||

రా—(తనలో) ఈసంభాషణంబు నాతలఁపునకు సంబంధింపకతటస్థము గానున్నది. అడుగవద్దు. ముగ్ధహృదయమా! నిష్కారణంబుగ నీకీగంతు లెందులకు? అకటా! ఇట్లు పగులఁగొట్టఁబడుమనోవేదన గలిగి శిశుజనంబుచేఁ గూడఁ గనికరింపఁబడుచుంటిని. కానీ యీవిషయంబుఁగప్పిపుచ్చెదను. (ప్రకాశముగా) బాలురారా! సూర్యవంశప్రఖ్యాతికారణంబును వాల్మీకివాణీప్రవాహంబును నగు "రామాయణము రామాయణ" మనివినఁబడుచున్నది. అందానందంబునఁగొంచెము విన గోరుచుంటిని.

కుశు—మా కాగ్రంథమంతయు నావృత్తంబయినది. బాలకాండంబుకడపటిశ్లోకంబు లీరెండును స్మృతికి వచ్చుచున్నవి.

రా—చదువుఁడు.

కుశు—శ్లో|| ప్రియాతుసీతా రామస్య దారాః పితృకృతా ఇతి।
గుణైరూపగుణైశ్చాపి ప్రీతిర్భూయోఽభ్యవర్ధత॥
తథైవ రామస్సీతాయాః ప్రాణేభ్యోఽపి ప్రియోఽభవత్।
హృదయం త్వేవజానాతి ప్రీతియోగం పరస్పరం॥

రా—(తనలో) హృదయమర్మప్రహారంబతిదారుణంబు. హా! దేవీ! యిదిట్లయినది. ఆహా! నీరాగభోగాది సంసారవృత్తాంతంబులు నీవినాశంబున సంభవించునిష్ప్రబద్ధశృంగారంబున స్మరణమాత్రవిషయంబు లగుచున్నవి.

మ|| కడునెయ్యంబున నమ్ముకంబున పిప- క్వాం బౌతదానందమె।
కెక్కడ? మాయిద్దఱిప్రేమ యెక్కడ? మహో- గాధంబు లౌకోరుక్కలె,
ఎక్కడ? మాచిత్తములన్ సుఖంబునను దుః- ఖంబందు నాయైక్యమె।
ఎక్కడ? యివ్వెల్ల నశించినన్ బతిత మై- కాయంబు పోకుండెఁగా ||

అకటకటా! ప్రియురాలిసౌందర్యాదిగుణగణంబును దెల్పునేకాలము దు
స్సహంబో యాకాలమేస్మరింపఁజేయఁబడినది.

చ. కుదురుగ స్నానవాలువడి- కొంచెముకొంచెము వర్తులంబుగాఁ।
విడపను గొన్నినాళ్ళకును- బ్రేయసికిం గుచకుట్మలంబు దా।
నెదిగె నొకింత యూఁడు తమి- యింగితమొప్పఁ బ్రగల్భుఁడై మరుం।
డెద నొడలందు ముగ్ధుఁడయి- యేర్పడె నెన్నఁ డుదే స్మృతం బగున్॥

అపు—ఇది చిత్రకూటమార్గంబున మందాకినీవనవిహారంబున సీతాదేవినిఁగూర్చి రా
ఘువునిపద్యము.

* శ్లో॥ త్వదర్థమివ విన్యస్తశ్శిలాపట్టోఽయమగ్రతః।
యస్యాయమభితః పుష్పైః ప్రవృష్టఇవ కేసరః॥

రా— (సలజ్జాస్మితస్నేహకరుణముగా) శిశుజనం బతిముగ్ధంబు. అందు వనచరులు
మఱియును. హా! దేవీ! యాకాలమందలి ప్రణయక్రీడాతిప్రసంగంబును స్మ
రించుచుంటివా? హా కష్టము?

చ॥ శ్రమజలశీతలం బగుచు- జాహ్నవిమెల్లనిగాలి తేఁగియ।
డ్డముగను ముంగురుల్ పడఁద- డంబడు నట్టిలలాటశోభ, కుం।
కుమపుఁగళంక మేదిరుచిఁ- గూరెడు చెక్కులు, భూషలొందకం।
దము లగుకర్ణముల్ గలుగు- నవ్వ మొగంబు తలంపువచ్చెడిన్॥

(స్తంభితుఁడై సకరుణముగా) ఆహాహా!

మ॥ చిరకాలంబు ప్రవాసమందు మదిలోఁ- జింతించి చింతించి తా।
త్పరుఁడౌ వానికి నాప్తలోకమెనటన్- దాఁ బుట్టి యున్నట్లు సా।
దర మాశ్వాసము నీక పోదు, సుకళ- త్రధ్వంసమందో జగం।
బురుజీర్ణాలవిగా, తుషాగ్నిఁబడిన- ట్లుల్లంబు పక్వం బగున్॥

(తెరలో)

చ॥ కొమరులపోరు పించు జన- కుండు కపీంద్రుఁ డరుంధతీవసి।
ష్ఠమును బు రాముతల్లులును- సాధ్వస మొంది జరాతిజీర్ణగా।

త్రములు చలజ్జటల్ గలిగి- తత్తఱపాటున దూర మాట నా।
శ్రమ మిటఁ జాలసేపున క- శక్తత వచ్చుచునుండి రిట్లొగిన్॥

రా— ఎట్లు? భగవతి యగు నరుంధతియు వసిష్ఠుఁడు తాతజనకుఁడు తల్లులు నిక్క-డనే యుండిరా? వారి నెట్లు చూడఁగలను? ఆర్యజనకుఁడు గూడ వచ్చెనని వినిమందభాగ్యుఁడ నగు నేను వజ్రముచేఁ దాడితుఁడ నైతిని.

మ॥ సమసంబంధ మిదంచు మెచ్చెదుమునుల్ - సంతోషముం జెందు నా।
తమసంతానము పెండ్లిలోఁ గలియు పె- ద్దల్ తాతలం జూచి క్రౌ।
ర్యమునం దిట్టిఁడ నిట్టితండ్రిసఖు ని- ట్లాహా నిరీక్షించి ఖి।
న్నము గానైతినె కాక యెంతపని కై- నన్ రాముఁ డగ్గించు గా॥

(తెరలో) కష్టము కష్టము.

గీ॥ ముందు గుఱుతిడు జనకుఁడు- బోధ సేయ।
నిట్టియనుభావమాత్రన- మీక్ష్యలక్ష్మి।
గలుగు రాముని గని మూర్ఛ- కరణ లగుచు।
మూర్ఛఁ జెందిరి తల్లులు- ముగ్గు రకట! ॥

రా— గీ॥ జనకులకు రఘువులకుఁ గృ- త్స్నంపుగోత్ర।
మంగళము కారణం బగు- నంగనయెడ।
నిర్దయుండను దురితవి- నింద్యుఁడ నగు।
నట్టి నాయెడ దయ మీకు- వ్యర్థ మగును॥

వారి నెంతలోఁ గలిసెదనో? (అని లేచుచున్నాఁడు)

కుశలవు— తాతా! యిట్టిటు.

(సదయాదరముగాఁ బరిక్రమించి యందఱు వెళ్ళిరి.)

ఇతి షష్ఠాఙ్కము.

శ్రీ రస్తు.

ఉత్తరరామచరితనాటకము.

సప్తమాఙ్కము.

(పిదప లక్ష్మణుండు ప్రవేశించుచున్నాఁడు)

లక్ష్మ — ఆహా భగవంతుం డగు వాల్మీకిమహర్షి, మాతోఁ గూడ బ్రాహ్మణక్షత్రియ పౌరజానపదులను బిలిచి స్వప్రభావంబున సకలదేవాసురతిర్యఙ్నరనికాయంబును జరాచరభూతసముదాయంబును సమకూర్చెను. "లక్ష్మణా! యచ్చర లభినయించుతన నాటకంబుఁ జూడ వాల్మీకి మనలఁ బిలిచెను. నృత్యగీతాదిస్థానంబగు గంగాతీరమునఁ బొంది సభాసన్నివేశము చేయు" మని మాయన్న నా కాజ్ఞాపించె. నేనును మర్త్యామర్త్యభూతనివహంబున కుచితస్థానవిభాగంబుఁ గావించితిని. ఇతఁడే యార్యుండు.

గీ॥ అవనిరాజ్యాశ్రమావాస- మందు నమిత
కష్టపుమునివ్రతంబును- గలుగు నితఁడు।
ప్రణుతవాల్మీకిమునిగౌర- వంబువలన
నిచ్చె వచ్చుచునుండె మ- హీశుఁడిపుడు॥

ఆర్యా! జయము జయము.

(తరువాత రాముఁడు ప్రవేశించును.)

రా — వత్సా! రంగప్రాశ్నికులు సిద్ధముగా నుండిరా?

లక్ష్మ — చిత్తము చిత్తము.

రా — ఈ బాలు రిద్దఱు చంద్రకేతుసమానం బగు గౌరవమును బొందఁ దగుదురు.

లక్ష్మ—అన్నా! రాజస్నేహవిశ్వాసంబున నట్లేయగును. ఇదిగో రాజాసనంబు పఱువఁబడినది. యుపవసింపుము.

(అందఱు యథోచితముగా నుపవసించిరి)

రా— నాటకమారంభింపుఁడు.

సూత్రధారుఁడు—(ప్రవేశించి) భగవంతుండును భూతార్థవాదియు నగుప్రాచేతసుఁడు "నేము జ్ఞాననేత్రంబునఁ జూచి పవిత్రంబును గరుణాద్భుతరసయుక్తంబు నగునేవచనామృతంబును గొంచెము సమకూర్చితి మందుఁ గావ్యగౌరవంబువలన సావధానముగా నుండవలయు" నని జంగమస్థావరాత్మకం బగుజగంబున కానతిచ్చుచుండె.

రా— మహర్షులు ప్రత్యక్షీకృతధర్ములు అట్టిమహాత్ములపరిశుద్ధంబులు నమృతభరితంబులు నగుప్రజ్ఞానంబు లొకప్పుడు నసత్యంబులు కావని చెప్పఁబడుచున్నది. కావున శంకింపఁదగవు.

(తెరలో)

హా! ఆర్యపుత్రా! కుమారలక్ష్మణా! యొక్కర్తనను శరణహీనురాలను వ్యగ్రమనోరథను ప్రసవవేదనాబాధిత నగునన్ను శార్దూలంబు లపేక్షించుచున్నవి. ఇప్పుడు మందభాగ్యనగు నేను భాగీరథిలో శరీరముఁ బరిత్యజించెదను.

లక్ష్మ—(తనలో) అకటా! ఏదోమఱియొకటి.

సూ—గీ॥ విభునిచే ఘోరవనమున- విడువఁబడిన।
పట్టమహిషి ధరాత్మజ- పరమసాధ్వి।
జానకీదేవి ప్రసవక- ష్టంబుఁ బడయ।
విసిగి దేహంబు గంగలో- విడుచుచుండెఁ॥

(అని నిష్క్రమించెను.

ఇది ప్రస్తావనము.

రా— (సభయముగా) దేవీ! సౌమిత్రిం జూడుము.

లక్ష్మ—ఆర్యా! యిదినాటకము.

రా— హా దేవీ! దండకారణ్యవాసప్రియసఖీ! యిది నీకు రామునివలనఁ గలుగు దుఃఖవిపాకము.

లక్ష్మ—అన్నా! యూఱడిల్లి చూడుము. ఈగ్రంథంబు మునిప్రణీతము.

